WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, సెప్టెంబర్ 03, 2024 | సంపుటి - 20 | సంచిక 354 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.



చనిపోయిన కుటుంబాలకు సాయం 5 లక్షలకు పెంపు

- పశువులకు సాయం రూ.30-50వేలకు పెంపు
- మేకలు గొర్రెల సాయం 3 నుంచి 5వేలకు పెంచుతూ నిర్ణయం
- పంట నష్టపోయిన ఎకరాకు పదివేల ఆర్థిక సాయం

## వరదప్రాంతాల్లో పర్యటించండి

### వరదలను జాతీయ విపత్తుగా గుర్తించండి

ప్రధానికి సిఎం రేవంత్ లేఖ

వరదలపై అధికారులు, మంత్రులతో సమీక్ష

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాలకు రూ.5 కోట్లు

భవిష్యత్ అవసరాల కోసం తెలంగాణ డిజాస్టర్ మేనేజ్‌మెంట్



చనిపోయిన పాడి గేదెలు ఒక్కో దానికి ఇచ్చే ఆర్థిక సాయాన్ని రూ. 30 వేల నుంచి రూ. 50 వేలకు పెంచాలని, మరణించిన మేకలు, గొర్రెలకు ఒక్కోదానికి ఇచ్చే రూ. 3 వేల సాయం రూ.5 వేలకు పెంచాలని సీఎం ఆదేశించారు. తక్షణం బాధిత కుటుంబాలకు అందించాలని సూచించారు. వర్షాలు, వరదల కారణంగా పూర్తిగా దెబ్బతిన్న పంటలకు ఒక్కో ఎకరానికి రూ. 10 వేల చొప్పున పంట నష్ట పరిహారం అందించేందుకు తక్షణ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

**హైదరాబాద్,సెప్టెంబర్ 2(నినాదం):**

వరద సహాయక చర్యల పరిస్థితిపై నిర్వహించిన సమీక్షలో సీఎం మాట్లాడారు. వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయాలని, విద్యుత్ సరఫరా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం ఖమ్మంలోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి రోడ్డు మార్గంలో బయలుదేరారు. మార్గమధ్యలో కోదాడలో ముంపు ప్రాంతాలను ఆయన పరిశీలించనున్నారు. రాత్రి ఖమ్మంలో బస చేయనున్నారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లాలో సీఎం పర్యటించనున్నారు. ▸▸తరువాయి 2లో..

తెలంగాణలోని వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించాలని కోరుతూ ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం రేవంత్‌రెడ్డి లేఖ రాశారు. వరదలను జాతీయ విపత్తుగా పరిగణించాలని అందులో పేర్కొన్నారు. రాష్ట్రానికి తక్షణ సాయం అందజేయాలని లేఖలో కోరారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య లేకుండా కమిషనర్లు చూడాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించగా... మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీధర్ బాబు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,డీజీపీ జితేందర్, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.



## ఎందుకంత రేటు..!

- వ్యాపారులకు వరంగా ఇసుక
- అత్యధిక ధరకు దక్కించుకున్న వ్యాపారి

అక్రమంగా నిలువచేసిన ఇసుక ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చాలని భావించిన రెవెన్యూ అధికారులు దాన్ని వేలం వేశారు. స్థానికంగా ఒక్కో ట్రిప్పుకయ్యే ధరను లెక్క గట్టి అక్కడున్న ఇసుక డంపుకు 27 లక్షల రూపాయలుగా నిర్ణయించారు. దీన్ని చాలా తెలివిగా, కాల పరిమితి నిర్ణయించకుండా వేలం వేశారు. అంతకంటే తెలివిగా పక్కనే ఉన్న మానేరు ఇసుకపై కన్నేసిన ఓ అక్రమార్కుడు 53 లక్షలకు ఆ అక్రమ డంపు ఇసుకను కొన్నాడు. ప్రభుత్వం నిర్ణయించిన దానికంటే దాదాపు డబుల్ కు ఎలా కొన్నాడు.... లాభం ఎలా వస్తుందని అంతకు కొన్నాడు... ఇదే కదా మీ అనుమానం. చదవండి. 02

### రూ.27 లక్షల ఇసుకకు.. 53 లక్షలకు పాట..

- దోపిడీకి ప్రణాళికేనా..?
- నిర్ణీత సమయమూ లేదా..?

**జమ్మికుంట, సెప్టెంబర్2(నినాదం):**

జమ్మికుంట మండలం తనగుల గ్రామ శివారులో గల పరిమళ కాలనీలో అక్రమంగా నిలువచేసిన ఇసుక డంప్ ను రెవెన్యూ అధికారులు సీజ్ చేసి టెండర్ నిర్వహించారు. జమ్మికుంట తహసిల్దార్ రమేష్ బాబు ఈ టెండర్ కు దరఖాస్తులు ఆహ్వానించారు. ఒక ట్రాక్టర్ ట్రిప్పు ఇసుకకు 1800 రూపాయలు ధర నిర్ణయించి 1500 ట్రిప్పుల ఇసుకకు టెండర్ పిలిచారు. అంటే మొత్తం 1500 ట్రిప్పుల ఇసుకకు 27 లక్షల రూపాయలు అవుతుంది. ప్రభుత్వం పిలిచిన టెండర్ ప్రకారం 27 లక్షలు ఎవరు చెల్లించినా ఆ డంపును వారికి స్వాధీన పరుస్తారు. సోమవారం నిర్వహించిన వేలం పాటలో శంబునిపల్లి గ్రామానికి చెందిన ఒక వ్యాపారి అత్యధికంగా 53 లక్షలకు వేలం పాటలో ఇసుక డంపును

గవర్నర్ వ్యవస్థను

## రద్దు చేయాల్సిందే

రాజ్యసభ సభ్యుడు సింఘ్వి డిమాండ్

**న్యూఢిల్లీ, నినాదం:**
పలు రాష్ట్రాల్లో అధికార ప్రభుత్వం, గవర్నర్ మధ్య విభేదాలు కొనసాగుతున్న క్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ మను సింఘ్వి కీలక వ్యాఖ్యలు చేశారు. గవర్నర్ పదవిని పూర్తిగా రద్దు చేయాలని అన్నారు.

జలప్రళయంలో కొట్టుకు వచ్చిన జంతువు కళేబరాలు దృశ్యం



మణుగూరులో

## మరణం మృదంగం

జల ప్రళయం మిగిల్చిన విపత్తు



- మానవ, జంతువు కళేబరాలు
- దుర్గంధంలో పట్టణవాసులు
- సహాయం కోసం రోడ్డెక్కిన బాధితులు

02 - మణుగూరు



హసీనాను బంగ్లాకు

## అప్పగించాల్సిందే

- మరోమారు అక్కసు వెళ్లగక్కిన బంగ్లాదేశ్

**ఢాకా, నినాదం:**
బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను భారత్ తమ దేశానికి అప్పగిస్తుందా, లేదా అని అక్కడి తాత్కాలిక ప్రభుత్వం ప్రశ్నించింది. అంతర్జాతీయ మీడియా వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం విదేశీ వ్యవహారాల సలహాదారు ఎండీ తౌహిద్ హుస్సేన్ మీడియాతో మాట్లాడారు. హసీనాను బంగ్లాకు రప్పించడానికి యూనస్ ప్రభుత్వం ఏమైనా చేస్తుందని పేర్కొన్నారు. 02

## వరదలతో రూ.5,430 కోట్లు నష్టం

- ప్రజలు, ప్రభుత్వ ఆస్తులకు విపరీతంగా నష్టం
- వరద బాధితులకు ప్రభుత్వం అండ
- రైతులకు ఎకరానికి రూ.10వేలు చొప్పున పరిహారం
- తక్షణ విపత్తు సాయం కోసం కేంద్రాన్ని అర్థించాం
- విపక్ష బిఆర్ఎస్ బురద రాజకీయాలు చేయడం సరికాదు
- కెటిఆర్ ట్విట్టర్ విమర్శలు సరికాదు
- ఖమ్మంలో పర్యటించి పరిస్థితిని సమీక్షించిన సిఎం రేవంత్

2లో..

**ఖమ్మం,సెప్టెంబర్ 2(నినాదం):**

వరద బాధితులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఖమ్మంలో వరద ప్రాంతాల్లో పర్యటించిన అనంతరం మంత్రులతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సంక్షోభ సమయంలో మంత్రులంతా ప్రజల వద్ద ఉండాలని, పరిస్థితుల్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. పంట నష్టం వివరాలు సేకరిస్తున్నాం.. నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరానికి రూ.10వేలు చొప్పున పరిహారం ఇస్తాం. విపత్తులు వచ్చినప్పుడు సాయం చేసేందుకు రాష్ట్రంలోని 8 ప్రాంతాల్లో విపత్తు బృందాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇప్పటి వరకు వరదల వల్ల రాష్ట్రంలో 16 మంది మరణించారు. రూ.5,430 కోట్లు నష్టం జరిగిందని అన్నారు. ఇంతటి విపత్తు గతంలో ఎప్పుడూ జరగలేదని, ఖమ్మం విపరీతంగా నష్టపోయిందని అన్నారు.



విద్యాసంస్థలకు

## సెలవు



**హైదరాబాద్, నినాదం:**
భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. దీంతో ఓయూతో పాటు మహాత్మాగాంధీ వర్సిటీ, తెలంగాణ వర్సిటీ, జేఎన్టీయూలు అన్ని కాలేజీలకు సెలవు ప్రకటించాయి. సోమవారం జరగాల్సిన పరీక్షలను అధికారులు వాయిదా వేశారు. మంగళవారం నుంచి జరిగే పరీక్షలు యథాతథంగా జరుగుతాయని ఓయూ పరీక్షల విభాగం స్పష్టం చేశారు. 02



వివరాలు 3లో..

మందాడా

## మజాకా!

- అక్రమ నిర్మాణాలతో మునుగుతున్న మూసాపేట
- కార్పోరేటర్ పేరుతో అనుచర కోటరి హవా
- అధికారులకు ఇవ్వాలంటూ బిల్డర్ల వద్ద వసూళ్లు.
- మాకు నో రూల్స్ అంటున్న బావమరిది

అనుచర నాయకుల హవా | సర్కారు ఆదాయానికి గండి

**కూకట్‌పల్లి, (నినాదం):**

ఎలాంటి అక్రమ నిర్మాణమయినా ఆ కార్పోరేటర్ వెనుకుంటే చాలు. టౌన్ ప్లానింగ్,స్పెషల్ టాస్కు ఫోర్స్ తరహా ఏ అధికారబృందమయినా ఆయన పేరుచెబితే అక్కడినుండి వెనుదిరగాల్సిందేనట. అనుచరలు,బంధువులయితే ఆసారు పేరుతో సృష్టించే విధ్వంసానికి అంతేలేదు. సదరు ఆ కార్పోరేటర్ ఘనకార్యం మూలంగా కూకట్ పల్లి జోన్ పరిధి మూసాపేట్ సర్కిల్ అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారింది. అక్రమాలంటినీ ప్రోత్సహిస్తున్నాడంటూ పెద్ద ఎత్తున ఆరోపణలు మూటగట్టుకుంటున్న ఆయనే కెపిహెచ్బీ డివిజన్ కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు. నిబంధనలకతీతంగా ఇక్కడ జరుగుతున్న అనేక అక్రమ నిర్మాణాలకు మందాడే వెన్నెముకగా నిలుస్తున్నారని బాహాటపు ప్రచారముంది.

భారీ వర్షాలతో తెలంగాణ

## ప్రాజెక్టులకు జలకళ

నిండుకుండల్లా మారిన పలు జలాశయాలు

**హైదరాబాద్, నినాదం:**

బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు తెలంగాణ వ్యాప్తంగా ప్రాజెక్టులకు వరదనీరు పోటెత్తుతోంది. ఎగువ నుంచి వస్తున్న భారీ వరదనీటితో ప్రాజెక్టులు నిండుకుండను తలపిస్తున్నాయి. దీంతో ప్రాజెక్టుల వద్ద జలకళ సంతరించుకుంది. పెద్దఎత్తున వరదనీరు పోటెత్తడంతో పలు ప్రాజెక్టుల గేట్లను ఎత్తి అధికారులు నీటిని దిగువకు వదులుతున్నారు. తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం త్రివేణీ సంగమం వద్ద గోదావరి, ప్రాణహిత నదులు పరవళ్ళు తొక్కుతున్నాయి. 02

## వర్షాల ముప్పు పోలేదు

- ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిందే
- వాతావరణ శాఖాధికారుల సూచన

**హైదరాబాద్, నినాదం:**
తెలంగాణలో కూడా వర్షాలు బీభత్సం సృష్టించాయి. హైదరాబాద్ సహా అన్ని జిల్లాల్లో వానలు ఏకదాటిగా కురుస్తుండటంతో చాలా ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఖమ్మం జిల్లా మరింతగా నష్టపోయింది. దీంతో అధికారులు ఖమ్మం జిల్లాపై ప్రత్యేక దృష్టి పెట్టారు.దాదాపు 9 జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఆ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి నారాయణపేట, గద్వాల జిల్లాలకు అధికారులు రెడ్ అలర్ట్ ప్రకటించారు. ▸2లో..

## హసీనాను బంగ్లాకు అప్పగించాల్సిందే

ఆమెను బంగ్లాకు అప్పగించాలని భారత్‌ను ఎన్నిసార్లు అడిగినా జవాబు లేదని అసహనం వ్యక్తంచేశారు. హసీనాను అప్పగించాలా, వద్దా అనే విషయంపై నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత భారత్‌పైనే ఉందని వ్యాఖ్యానించారు. మా న్యాయవ్యవస్థ తలుచుకుంటే ఆమెను ఎలాగైనా తిరిగి తీసుకురావడానికి ప్రయత్నిస్తాము. మనకు భారత్‌తో వివిధ ఒప్పందాలు, చట్టపరమైన పక్రియలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. హసీనా భారత్‌లో ఎక్కడ తలదాచుకున్నారనే విషయం బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వానికి తెలుసా అని మీడియా ప్రశ్నించడంతో 'ఆ విషయం భారత్‌ను అడగండి' అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. హసీనా ప్రభుత్వం చేపట్టిన రిజర్వేషన్లకు వ్యతిరేకంగా విద్యార్థులు పెద్దఎత్తున నిరసనలు చేపట్టడంతో ఆమె దేశం వదిలి పారిపోయి, భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. అయితే బంగ్లాదేశ్ హసీనా, ఆమె బంధువుల దౌత్య పాస్‌పోర్ట్‌లను రద్దు చేసింది. భారత్‌తో బంగ్లాదేశ్ ద్వైపాక్షిక సంబంధాల విషయంలో హసీనా అప్పగింత అంశం కీలక పాత్ర పోషిస్తుందని బీఎన్‌పీ (బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ) ఇప్పటికే తేల్చిచెప్పింది.

## విద్యాసంస్థలకు సెలవు

రద్దయిన పరీక్షలను మళ్లీ ఎప్పుడు నిర్వహించేది వెల్లడిస్తామన్నారు. బీటెక్, బీ ఫార్మసీ, ఎంబీఏ పరీక్షలను జేఎన్‌టీయూ వాయిదా వేసింది. దీంతో ఈ పరీక్షలను సెప్టెంబర్ 5న నిర్వహిస్తామని వెల్లడిరచారు. అయితే మంగళవారం వర్షాలు తగ్గక పోతే, వాతావరణ పరిస్థితులను బట్టి అధికారులు నిర్ణయం తీసుకోనున్నారు.

## భారీ వర్షాలతో ప్రాజెక్టులకు జలకళ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్ మండలం కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద ఉభయ నదులు ఉగ్రరూపం దాల్చాయి. తెలంగాణతో పాటు అటు మహారాష్ట్ర, ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో రాష్ట్రంలోకి భారీగా వరద వచ్చి చేరుతుంది. గోదావరి, ప్రాణహిత నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. నదీ ప్రవాహం పుష్కరఘాట్ ల మెట్లను తాకుతూ వెళ్తోంది. త్రివేణీ సంగమం వద్ద నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతోంది. కాళేశ్వరం త్రివేణి సంగమం పుష్కర ఘాట్లను తాకుతూ 7.530 మీటర్ల మేర వరద ప్రవాహం కొనసాగుతుంది. అటు, కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష్మీ మేడిగడ్డ బ్యారేజ్ కి 3,51,970క్యూసెక్కుల వరద ప్రవాహం రాగ, అంతే స్థాయిలో 85 గేట్ల ద్వారా అధికారులు దిగువకు నీటిని వదులుతున్నారు. నల్గొండ జిల్లాలోని నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు భారీ వరద ప్రవాహం కొనసాగుతోంది. పెద్దఎత్తున వరదనీరు చేరడంతో ప్రాజెక్టు 26గేట్లు ఎత్తి అధికారులు దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు.

## వర్షాల ముప్పు పోలేదు

20 సెంటీమీటర్లకుపైగా వర్షపాత నమోదు అయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. కుమ్రం భీం, మంచిర్యాల, జగిత్యాల, జయశంకర్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హనుమకొండ, జనగామ, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, సిద్దిపేట, యాదాద్రి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజిగిరి, మెదర్ జిల్లా ఎల్లో ఆలర్ట్ హెచ్చరికలు అధికారులు జారీ చేశారు. రెడ్ అలర్ట్ జారీ అయిన జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖాధికారులు సూచిస్తున్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే కురిసిన వానలకు పలు ప్రాంతాలు నీట మునిగాయని... ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల వల్ల వరదలు మరింత పెరిగే ప్రమాదం ఉందని చెబుతున్నారు. అందుకే ప్రయాణాలు, ఇతర పనులు వాయిదా వేసుకోవాలని సూచిస్తున్నారు. తెలంగాణ వ్యాప్తంగా కురిసిన వర్షాలకు ఇప్పటి వరకు దాదాపు పదిమంది వరకు మృతి చెందారు. భారీగా కురిసిన వర్షాలకు జలాశయాలు నిండుకుండలను తలపిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో వాగులు వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. తెలంగాణలో భారీ నష్టం ఖమ్మం జిల్లాకు జరిగిందని అధికారులు అభిప్రాయ పడుతున్నారు. ఆ జిల్లాలో వరద బీభత్సానికి జనజీవనం పూర్తిగా అస్తవ్యస్థమైంది. మున్నేరు వాగు ధాటికి దిగువ ప్రాంతాలు నీట మునిగిపోయాయి. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అక్కడే ఉంటూ పరిస్థితులపై సమీక్ష చేస్తున్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. ఖమ్మం జిల్లాలో చాలా కాలనీలు ఇంకా నీటిలోనే ఉన్నాయి. పాలేరు వాగు ప్రవాహం ధాటికి కోదాడ సమీపంలోని రామాపురం వద్ద ఉన్న క్రాస్ రోడ్డ బ్రిడ్జి తెగిపోయింది. దీంతో ఏపీకి వెళ్లే వాహనాలన్నీ నిలిచిపోయాయి. ఇరు ప్రాంతాల మధ్య రాకపోకలపై తీవ్ర ప్రభావం పడిరది. భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. అటు వర్షాల ధాటికి సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి కూడా ఆగిపోయింది. అన్ని ప్రాంతాలకు వర్షాలు భారీగా కురిసే ప్రమాదం ఉందని గ్రహించిన అధికారులు తెలుగు రాష్టాల్లోని అన్ని జిల్లాల్లో పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కడవెండి వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తూ ఉంది. దీంతో వాగులో గొర్రెల కాపరులు కొట్టుకుపోయారు. వాగు ఉద్ధృతి ఒక్కసారిగా పెరగడంతో చంద్రయ్య, అంకుష్ జారిపడిపోయారు. వాళ్లిద్దరిని స్థానికులు అతి కష్టమ్మీద కాపాడారు. వాళ్లను కాపాడినప్పటికీ 80 గొర్రెలు మాత్రం వాగులో చిక్కుకున్నాయి.

## విజయవాడ`హైదరాబాద్ మధ్య రవాణా బంద్

విజయవాడ:

రెండు రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షాల కారణంగా తెలుగు రాష్టాలను భారీగా వరదలను ముంచెత్తడంతో టీజీఎస్‌ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. ఏపీ, తెలంగాణ మధ్య రవాణాకు కీలకమైన హైదరాబాద్`విజయవాడ జాతీయ రహదారిపై పలు చోట్ల భారీగా వరద ప్రవహిస్తుండటంతో ఆ మార్గంలో వెళ్లే బస్సులను రద్దు చేసింది. హైదరాబాద్`విజయవాడ మధ్య 560కి పైగా బస్సులను రద్దు చేస్తూ టీజీఎస్‌ఆర్టీసీ నిర్ణయం తీసుకుంది. ఖమ్మం జిల్లాలో 160, వరంగల్ జిల్లాలో 150, రంగారెడ్డి జిల్లాలో 70కిపైగా బస్సులను టీజీఎస్‌ఆర్టీసీ రద్దు చేసింది.కాగా, తెలుగు రాష్టాల్లో భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో 86 రైళ్లను రద్దు చేసినట్లుగా దక్షిణ మధ్య రైల్వే వెల్లడిరచింది. వీటితో పాటు 70కి పైగా రైళ్లను దారి మళ్లించినట్లు తెలిపింది. రద్దయిన రైళ్లలో సూపర్‌ఫాస్ట్, ఎక్స్‌ప్రెస్‌లు ఉన్నాయని ఎస్‌సీఆర్ వెల్లడిరచింది. పలు ప్యాసింజర్ రైళ్లను కూడా రద్దుచేసినట్లు తెలిపింది. మరికొన్నింటిని పాక్షికంగా రద్దుచేశామని అధికారులు పేర్కొన్నారు. కాజీపేట`డోర్నకల్`కాజీపేట, డోర్నకల్`విజయవాడ`డోర్నకల్, విజయవాడ`గుంటూరు`విజయవాడ రైళ్లను రద్దు చేయగా, ఢల్లీ`సెంట్రల్ చెన్నై, దానాపూర్`బెంగళూరు రైళ్లను దారి మళ్లించారు. అదేవిధంగా రాయపురం`పటేల్ నగర్, హజ్రత్ నిజాముద్దీన్`రేణిగుంట రైళ్లను మరోమార్గంలో మళ్లించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లను భారీ వర్షాలు ముంచెత్తాయి. దీంతో ఎక్కడ చూసిన వాగులు, వంకలు పోటెత్తాయి. వర్షాలు, వరదల కారణంగా దక్షిణ మధ్య రైల్వే 86 రైళ్లను రద్దు చేసింది. మరో 70కి పైగా రైళ్లను దారి మళ్లించింది. రద్దయిన రైళ్లలో సూపర్‌ఫాస్ట్, ఎక్స్‌ప్రెస్‌లు ఉన్నాయని ఎస్‌సీఆర్ వెల్లడిరచింది. పలు ప్యాసింజర్ రైళ్లను కూడా రద్దుచేసినట్లు తెలిపింది. మరికొన్నింటిని పాక్షికంగా రద్దుచేశామని అధికారులు పేర్కొన్నారు.

## మేడిగడ్డ బరాజ్‌కు భారీగా పెరుగుతున్న వరద

**జయశంకర్ భూపాలపల్లి:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం అంబట్‌పల్లి గ్రామంలో ఉన్న మేడిగడ్డ బరాజ్‌కు వరద భారీగా పెరుగుతున్నది. ఎగువన ఉన్న మహారాష్ట్రతో పాటు స్థానికంగా కురుస్తున్న వర్షాల కారణంతో ప్రాణహిత, గోదావరి నదులు పొంగుతుం డడంతో సోమవారం బరాజ్ వద్ద ఇన్‌ఫ్లో`లో 6,79,900 క్యూసెక్కులకు చేరుకోగా మొత్తం 85 గేట్లు ఎత్తి అంతే మొత్తంలో నీటిని దిగువకు వదులుతున్నారు. అలాగే బరాజ్‌కు మానేరు, ఇతర చిన్న కాల్వల ద్వారా 6,42,237 క్యూసెక్కుల వరద వస్తుండగా, మొత్తం 66 గేట్లు ఎత్తి అంతే మొత్తంలో నీటిని దిగువకు వదులుతున్నారు. కాగా, కాళేశ్వరం వద్ద గోదావరి ఉధృతి భారీగా పెరిగింది. ఉదయం మూడు లక్షల క్యూసెక్కుల వరద ఉండగా, సాయంత్రానికి అది 7 లక్షలకు చేరుకుంది. గోదావరి గంట గంటకు పెరుగుతుండడంతో అధికారులు అక్కడే ఉంటూ గస్తీ కాస్తున్నారు.

# వరదప్రాంతాల్లో పర్యటించండి

మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో వరద సాయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా పెంచుతూ కీలక ప్రకటన చేశారు. వరదల కారణంగా చనిపోయిన వారి కుటుంబాలకు ఆర్థిక సాయం 4 లక్షల నుంచి 5 లక్షలకు పెంచుతూ సీఎం నిర్ణయం తీసుకున్నారు. సోమవారం కమాండ్ కంట్రోల్ రూంలో వర్షాలపై సమావేశం నిర్వహించారు.కంటింజెన్సీ ఫండ్ కింద ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లా కలెక్టర్లకు ఒక్కొక్కరికి రూ.5 కోట్లు వెంటనే విడుదల చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. రాష్ట్రంలోనే కాకుండా, జిల్లా కేంద్రాల్లో కంట్రోల్ రూంలు 24 గంటలు పని చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, వెంటనే క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని చెప్పారు. ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, నిత్యావసర వస్తువుల పంపిణీ,, సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. భారీ వర్షాలు, వరదలతో వాటిల్లిన నష్టంపై అన్ని విభాగాల నుంచి ప్రాథమిక నివేదికలు తెప్పించి, కేంద్ర ప్రభుత్వం నుంచి తక్షణ సాయం కోరేందుకు నివేదికను సమర్పించాలని ఆదేశించారు. రాష్ట్రంలో జరిగిన ఈ ప్రకృతి వైపరీత్యాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ లేఖ రాయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ అధికార బృందాలతో పాటు స్వయంగా ప్రధాన మంత్రి ఈ విపత్తును పరిశీలించేందుకు రావాల్సిందిగా ముఖ్యమంత్రి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో ఇలాంటి విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు తెలంగాణ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. 25 పెద్ద టవర్లు కూలిపోయినప్పటికీ విద్యుత్తు సిబ్బంది



వెంటనే కరెంట్ సరఫరాను పునరుద్ధరించారని గుర్తు చేశారు. అదే విధంగా 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్తు సమస్యలు, ప్రమాదాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వారిని గుర్తించి తక్షణమే పునరావాస కేంద్రాలకు తరలించి నష్టాలను నివారించాలని చెప్పారు. వాగులు, వంకలు పొర్లుతున్న దృష్ట్యా దెబ్బతిన్న రోడ్లు, వరద ప్రవహిస్తున్న రోడ్లపై నుంచి ఎవరూ దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. రెవిన్యూ, పోలీసు, ఇతర విభాగాల అధికారులు బృందాలు ఏర్పడి అన్ని చోట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లాల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ కోసం సచివాలయంలో టోల్ ఫ్రీ నంబర్ 040 ` 23454088 ఏర్పాటు చేశారు.

# వరదలతో రూ.5,430 కోట్లు నష్టం



ప్రజల ఆస్తులతో పాటు, ప్రభుత్వ ఆస్తులను విపరీతంగా నష్టపోయామని అన్నారు. ఈ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించాలని అన్నారు. విపత్త నిధి నుంచి సాయం అందించాలని కేంద్రాన్ని కోరామని అన్నారు. ఇకపోతే విపక్షనాయులు బురద రాజకీయాలు చేయడం సరికాదన్నారు. ప్రజల దగ్గరకు వెళ్లి సహాయక చర్యలు చేపట్టాలన్నారు. వరద బాధితులు సర్వం కోల్పోయారు. వారికి ఆహారం, తాగునీరు, ఔషధాలు అందిస్తున్నాం. ఎక్కడికక్కడ పునరావాస శిబిరాలు ఏర్పాటు చేశాం.ఈ వరదలను జాతీయ విపత్తుగా పరిగణించి నిధులు కేటాయించాలని కేంద్రాన్ని కోరామని సిఎం తెలిపారు. దెబ్బతిన్న రోడ్లు త్వరగా పునరుద్ధించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇలాంటి సమయంలో రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలి. కష్టాల్లో ఉన్న ప్రజల వద్దకు వెళ్లడం కేసీఆర్ బాధ్యత. ప్రజలకు కష్టం వస్తే ప్రభుత్వం కంటే ముందు ప్రతిపక్ష నేతలే వెళ్తారు. కేటీఆర్ ట్విటర్ ద్వారానే మాట్లాడతారు. కేటీఆర్ అమెరికాలో ఉండి.. ఇక్కడ మంత్రులు పట్టించుకోలేదని కేటీఆర్ ఎలా చెబుతారు? ప్రజలకు కష్టం వచ్చినా కేసీఆర్ స్పందించరు.. పలకరించరు. భారాస నేతల వైఖరి వల్ల ప్రజలు ఇంకా ఇబ్బంది పడుతున్నారు. వెంకయ్యనాయుడు ముందుకొచ్చి నైతిక మద్దతు ఇచ్చారు. విపత్తుల వేళ భారాస నేతలు ప్రజలకు చిల్లిగవ్వ ఇవ్వరు. వరద సమయంలో బురద రాజకీయాలు చేయడం సరికాదని మండిపడ్డారు.తెలంగాణలో మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. కుండపోతగా వానలు పడుతుండటంతో ఖమ్మం జిల్లాలోని మున్నేరు ఉధృతంగా ప్రవహిస్తోంది. వర్షం ధాటికి పలు కాలనీలు జలమయం అయ్యాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం ఖమ్మం జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించి బాధితులను పరామర్శించారు. వరద ప్రభావిత ప్రాంతాలను రేవంత్ పరిశీలించారు. పాలేరు రిజర్వాయర్‌ను పరిశీలించారు.ఈ సందర్భంగా మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. సాగర్ ఎడమ కాల్వకు గండి పడిన ప్రాంతాన్ని పరిశీలించారు. కరుణగిరి హౌసింగ్ బోర్డ్ కాలనీలో..వరద బాధితులను పరామర్శించారు. రాజీవ్ గృహకల్పలో వరద బాధితులకు రేవంత్ పరామర్శించారు. ప్రకాష్‌నగర్ బ్రిడ్జిని పరిశీలించి బాధితులకు ధైర్యం చెప్పారు. ప్రకాష్‌నగర్ బ్రిడ్జి దగ్గర చిక్కుకున్న 9 మంది..బాధిత కుటుంబాలతో మాట్లాడారు. అనంతరం ఖమ్మం కలెక్టరేట్‌లో ఉన్నతాధికారులతో వరదలపై సమీక్షించారు. వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. వరద ప్రజల బతుకుల్లో విషాదం నింపిందని చెప్పారు. ప్రజా కష్టాలు తీర్చేందుకు మంత్రులు, అధికారులు..నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. మంత్రి పొంగులేటి నిరంతర సమీక్ష చేస్తున్నారని చెప్పారు. వరదను నియంత్రించేందుకు ఖమ్మంలో రీటైనింగ్..వాల్ నిర్మాణాన్ని ప్రారంభించినట్లు వివరించారు. రీటైనింగ్ వాల్ కోసం రూ.650 కోట్లు కేటాయించామని అన్నారు. రీటైనింగ్ వాల్ పూర్తికాకుండానే ఖమ్మంలో వరదలు వచ్చాయని అన్నారు. 70 ఏళ్లలో 40 సెం.మీ. వర్షాన్ని ఖమ్మం ప్రజలు చూడలేదని చెప్పారు. బాధితులకు నిత్యావసరాలు ఇవ్వాలని కలెక్టర్‌ను ఆదేశించామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడిరచారు. వరదలకు రూ.వేల కోట్ల ఆస్తి నష్టం జరిగింది. సీఎం కేంద్రం సాయం కోరదామన్నారు.

ప్రతిపక్షాలు చేతనైతే మంచి సూచనలు, సలహాలు ఇవ్వాలి. విపత్కర పరిస్థితుల్లో రాజకీయాలు చేయొద్దని హితవు పలికారు. .తక్షణ సహాయం కింద బాధిత కుటుంబాలకురూ. రూ. 10 వేలు ఇస్తున్నామని తెలిపారు. రాజకీయం చేయాలని తాను మాట్లాడటంలేదని చెప్పారు. వరదలను కూడా ప్రతిపక్ష పార్టీలు రాదంతం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. రోడ్లు డ్యామేజ్ అయ్యాయి, పెద్ద ఎత్తున కరెంట్ స్తంభాలు నేలకొరిగాయని చెప్పారు. కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రజలు కుదట పడేవరకూ సహాయక చర్యల అందజేయాల్సి ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.

# ఎందుకంత రేటు...!





మొదటిపేజీ తరువాయి

దక్కించుకోవడం జరిగింది. ఇంతవరకు బాగానే ఉన్నా అసలు అక్రమం ఇక్కడే మొదలవుతుంది. జమ్మికుంట పట్టణ ప్రజలకు ఇసుక అవసరమైతే సాండ్ టాక్స్ చెల్లిస్తే 2100 రూపాయలకు ఇసుకను జమ్మికుంటలో అందిస్తున్నారు. టెండర్ ద్వారా దక్కించుకున్న వారు ఒక ట్రిప్పు ఇసుకను తనుగుల నుండి 18 కిలో మీటర్ల దూరంలోని జమ్మికుంటకు తీసుకురావాలంటే సుమారు 2100 ఖర్చు అవుతుంది. మరి ఈ టెండర్ దక్కించుకున్న వ్యాపారికి సుమారు 3500 రూపాయలు పైచిలుకు ఒక ట్రాక్టర్ ఇసుక ట్రిప్పుకు పడుతుంది. మరి అతను ఇసుకను ఏ ధరకు జమ్మికుంటలో అమ్ముతాడు. అంటే అసలు కథ ఇక్కడే మొదలవుతుంది. వ్యాపారి ట్రాక్టర్ ద్వారా జమ్మికుంటలో ఇసుకను అమ్మితే నష్టం వాటిల్లుతుంది కానీ, అదే ఇసుకను లారీలు, ట్రిప్పర్ల ద్వారా హైదరాబాద్, వరంగల్ లాంటి దూరప్రాంతలకు అమ్మితే అధిక మొత్తంలో లాభం వస్తుంది. అంతేకాకుండా టెండర్ పొందిన వ్యాపారులకు అధికారులు నిర్ణీత సమయం లోగా ఇసుకను తీసి వేయాలనే సమయం ఇవ్వక పోవడంతో అది వాళ్లకు వరంగా మారింది. ఉదాహరణకు 1500 ట్రిప్పుల నుండి ఒకరోజు 200 ట్రిప్పుల ఇసుకను వారు బయటకు అమ్మినా.., మానేరు పక్కనే ఉండడంతో మళ్లీ 200 ట్రిప్పుల ఇసుకను తీసుకొని వచ్చి ఆ డంప్ లో కలుపుతారు. అంటే మళ్ళీ అక్కడ 1500 ట్రిప్పుల ఇసుక అలాగే ఉంటుంది ఇలా రోజుకు ఎన్ని ట్రిప్పులు తీసినా అన్ని ట్రిప్పులు అందులో కలుపుతూనే ఉంటారు. గతంలో కూడా ఇలాగే చేసి కోట్లాది రూపాయలు టెండర్ పొందినవారు అక్రమంగా సంపాదించుకున్నారు. దానిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం 27 లక్షలకు టెండర్ పిలువగా కావాలని 53 లక్షలకు వేలంపాటలో దక్కించుకోవడం ఏమిటని ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా కండ్లు తెరిచి టెండర్ పాడిన వ్యాపారికి నిర్ణీత సమయం ఇచ్చి వేలం పాటలో పొందిన ఇసుక డంపు క్లియర్ అయ్యేవరకు అక్కడ రెవెన్యూ సిబ్బందిని కాపలా ఉంచాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు. ఇకపోతే మానేరు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తూ అధికారికంగా దానిని సుదూర ప్రాంతాలకు అమ్ముకొని కోట్ల రూపాయలు గడిస్తున్నారు. దీని పై కూడా అధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

## గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాల్సిందే

అలా కానీ పక్షంలో ఎటువంటి రాజకీయలకు సంబంధం లేని ఉన్నతస్థాయి వ్యక్తులను మాత్రమే ఏకాభిప్రాయంతో నియమించాలని డిమాండ్ చేశారు. తాజాగా ఆయన ఓ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడారు.ఈ ప్రభుత్వం అతిపెద్ద వైఫల్యం ఏమిటంటే.. ప్రతీ సంస్థను కించపర్చటం, దాని విలువ తగ్గించటం. కొన్ని రాష్టాల్లో గవర్నర్లు రెండో చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా వ్యవహరించిన సందర్భాలు చాలా ఉన్నాయి. అందుకే గవర్నర్ పదవిని పూర్తిగా రద్దు చేయాలి. లేదంటే రాజకీయలకు సంబంధంలేని వ్యక్తిని మాత్రమే నియమించాలి. ఒకవేళ రాష్ట్ర ముఖ్యమంత్రికి, గవర్నర్‌కు మధ్య విభేదాలు తలెత్తితే వెంటనే గవర్నర్‌ను తెలగించాలి. ఎందుకంటే ఎన్నికల ప్రకియలో ప్రజలు ముఖ్యమంత్రిని ఎన్నుకుంటారు కానీ గవర్నర్ కాదు. తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కర్ణాటక రాష్టాల్లో ప్రభుత్వానికి, గవర్నర్ మధ్య వివాదాలు చెలరేగుతున్న నేపథ్యంలో అభిషేక్ మను సింఘ్వీ చేసిన వ్యాఖ్యలు చర్చనీయంశంగా మారాయి. మరోవైపు.. సింఘ్వీ ఇటీవల తెలంగాణ రాజ్యసభ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## నేడుకూడా విద్యాసంస్థలకు సెలవు

నిజామాబాద్:

నిజామాబాద్ జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థలకు వరుసగా ఈ నెల 3వ తేదీన సెలవును ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని విద్యా సంస్థలు సెలవు పాటించాలని ఆయన సూచించారు.

# మణుగూరులో మరణం మృదంగం



**మణుగూరు, సెప్టెంబర్2(నినాదం):**
]

ప్రజాజీవనంపై ప్రకృతి కన్నెర్ర చేసింది మణుగూరులో కాలరాత్రిగా మిగిల్చింది. ఆ కాలరాత్రిలో జనం కన్నుమూసి కన్ను తెరిచి లోపే వికృతి విలయతాండం చేసింది. కనీ విని విరిగినటువంటి జల ప్రళయాన్ని సృష్టించింది. ప్రళయ గర్జన నుంచి మేల్కొని చూసేసరికి ఊరువాడ మొత్తం విపత్తును మిగిల్చింది. ప్రకృతి తన దారి తను చూసుకుని వెళ్ళిపోయింది. దీంతో మణుగూరు పట్టణంలో ఎక్కడ చూసినా మనుషుల కళేబరాలు జంతువుల కళేబరాలతో విళేతాండం చేస్తూ ప్రజల్ని భయప్రాంతానికి గురిచేసింది. ఈ విపత్తుతో మణుగూరు పట్టణంలో దుర్గంధం వెదజల్లుతుంది త్రాగునీరు కలుషితమైంది దీనికి తోడు జ్వరాలు మలేరియా డయేరియా లాంటి ప్రాణాంతక వ్యాధులు సోకి జనం తల్లడిల్లి పోతున్నారు. జల ప్రళయ గర్జనకు సర్వస్వం కోల్పోయిన వారు అన్నింటినీ వదులుకొని పునరావస కేంద్రాల్లో బ్రతుకు జీవుడా అని కాలం గడుపుతున్నారు. ఆ పునరావస్ కేంద్రాల్లో అరకొరక సహాయం అందుకుంటూ చాలీ చాలని భోజనం తో కంటిమీద కునుకు లేకుండా కాలం గడుపుతున్నారు. మణుగూరు పట్టణంలో ఎటు చూసినా విపత్తు సృష్టించిన ప్రళయ వినాశనమే కనిపిస్తుంది. పునర్వాస్ కేంద్రాల్లో ఉన్న వాళ్ళసర్వం కోల్పోయి మనోవేదతో ఉన్నవాళ్లకి రాజకీయ నాయకులు ప్రభుత్వ అధికారులు భరోసా ఇస్తున్నారు తప్ప వారి ఆర్తనాధాలను పట్టించుకున్న వారే లేరని విమర్శలు వినపడుతున్నాయి. అన్నార్తుల ఆప్తుల కోసం ఎదురుచూపులు ఒకపక్క అయితే రాజకీయ నాయకుల పరామర్శలతో పునరావాస కేంద్రాలన్నీ బురదమయంగా మారిపోయాయి. ఈ జల ప్రళయ గర్జనతో ఊరువాడ బజార్లు నామ రూపాలు లేకుండా పోయినాయి. మణుగూరులో ఇప్పుడిప్పుడే వరద ప్రవాహం తగ్గుముఖం పడటంతో ఎక్కడ చూసినా దుర్గంధం వెదజల్లుతూ కలుషిత వాతావరణాన్ని అందిస్తుంది. పగబట్టిన ప్రకృతి మానవ జీవితాలపై కాటేసింది మానవ మడుగనే తీవ్ర సమస్యగా మారిపోయింది. పట్టణంలో మంచినీటి సరఫరా నిలిచిపోయింది విద్యుత్ స్తంభాలు పడిపోయి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది విపత్తు ప్రాంతాల్లో మొత్తం గాఢాంధకారం చేరుకుంది. విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ని పునరుద్ధించేందుకు ఇప్పుడిప్పుడే ప్రయత్నాలు ప్రారంభించారు. వారికి కూడా ప్రకృతి సహకరించకపోవడంతో పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతుంది. ఈ జల ప్రళయం నుంచి కాపాడిన అధికారులు సహాయం కోసం ఎదురు చూసే వారిముఖం చూసి ఎందుకు ముఖం చాటేసి వారి దారి వారు చూసుకుంటున్నారు అనే విమర్శలు వినపడుతున్నాయి. పట్టణంలో సాయిబాబా గుడి ఏరియా సాయి నగర్ వాసుల బ్రతుకులపై కోడిపుంజువాగు ప్రతాపం చూపిస్తూ పొంగిపొర్లింది దీంతో జనం భయంతో వణికిపోయారు.ఆ రాత్రి కాలరాత్రిగా మారిపోయింది. వాగు ప్రవాహానికి సాయి నగర్ రోడ్డు మొత్తం నీటి ప్రవాహంలో కోసుకొని పోయి ఇండ్లను తాగుతూ వరద నీరు ప్రవాహం కొనసాగుతుంది. ఎప్పుడు ఏ సమయంలో ఇండ్లు కూలిపోతాయని భయంతో కంటిమీద కునుకు లేకుండా కాలం గడపాల్సి వస్తుంది. ఈ సమస్య సంవత్సరాల తరబడి ఉన్న పాలకులు పట్టించుకునే వారు లేకపోవడంతో ఈ జల ప్రళయం విలైతాండం మరింత ప్రమాదానికి ఆద్యం పోసింది. అలాగే మేదర్ బస్తి సుందరయ్య నగర్ వినాయక నగర్ తదితర ప్రాంతాల్లో అనేక చిన్న చిన్న ఇల్లు వరద ప్రవాహానికి కొట్టుకొని పోయాయి. లింక్ రోడ్లు మొత్తం ఎక్కడికి అక్కడే గళ్ళుపడి నామరూపాలు లేకుండా పోయింది. ఇంత విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్న వరద బాధితులను రాజకీయ నాయకులు వచ్చి పరామర్శిస్తే చూద్దాం అని అంటూ కాలయాపన చేస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని లేదంటే మేము తీవ్రంగా నష్టపోతామని నిరసిస్తూ ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ విపత్తుకర పరిస్థితిలో చూద్దాం అనే మాటలు పక్కనపెట్టి యుద్ధ ప్రాతిపదికపై మా ఇల్లులను పునరుద్ధించాలని లేదంటే మేము ఆత్మహత్య లే శరణ్యమని రోడ్డుపై వరద బాధితులు బైఠాయించారు. వారిని పోలీసులు సంధాయించడంతో నిరసనను విరమించి పునరాశి కేంద్రాల్లో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు పునరావాస కేంద్రాలు కనీసం త్రాగునీరు గాని పాలు లాంటివి సరఫరా చేయడం లేదని కేవలము అన్నం మాత్రమే సరఫరా చేస్తున్నట్లు వరద బాధితులు ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు రాజకీయ నాయకులు స్పందించి మాకు తగు న్యాయం చేయాలని వరద బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మందాడా మజాకా!



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 2 (నినాదం న్యూస్):** ఎలాంటి అక్రమ నిర్మాణమయినా ఆ కార్పోరేటర్ వెనుకుంటే చాలు. టౌన్ ప్లానింగ్, స్పెషల్ టాస్కు ఫోర్స్ తరహా ఏ అధికార బృందమయినా ఆయన పేరుచెబితే అక్కడి నుండి వెనుదిరగాల్సిందేనట. అనుచరులు, బంధువులయితే ఆసారు పేరుతో సృష్టించే విధ్వంసానికి అంతేలేదు. సదరు ఆ కార్పోరేటర్ ఘనకార్యం మూలంగా కూకట్ పల్లి జోన్ పరిధి మూసాపేట్ సర్కిల్ అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారింది. అక్రమాలంటినీ ప్రోత్సహిస్తున్నాడంటూ పెద్ద ఎత్తున ఆరోపణలు మూటగట్టుకుంటున్న ఆయనే కెపిహెచ్బీ డివిజన్ కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు. నిబంధనలకతీతంగా ఇక్కడ జరుగుతున్న అనేక అక్రమ నిర్మాణాలకు మందాడే వెన్నెముకగా నిలుస్తున్నారని బాహటపు ప్రచారముంది.

**అనుచర నాయకుల హవా....** సదరు కార్పోరేటర్ చుట్టూ ఉన్న నాయకుల కోటరి యదేచ్ఛగా ఇక్కడ అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నారు. కొందరైతే అధికారులను తామే మేనేజ్ చేస్తామంటూ బిల్డర్ల వద్ద వసూళ్లకు పాల్పడుతున్నారు. ఇదో ఎత్తయితే ఇటీవలి కాలంలో ఆయన సమీప బంధువు ఒకరు అనేక అక్రమ నిర్మాణాలు చేపడుతు న్నాడు. అధికారులు, ఇతరులెవరు ప్రశ్నించినా తాము మందాడి శ్రీనివాసరావు మనుషులమని బాహాటంగానే చెప్పుకుంటున్నారు. ఒకరైతే కార్పొరేటరే తమ బావ అంటూ హల్ చల్ చేస్తున్నాడు. కేపిహెచ్బీ ఐదవ ఫేజ్ 57 ప్లాట్ నెంబర్ లో అనుమతులకు విరుద్ధంగా సెల్లార్ వేస్తున్నాడు. అది చాలదంటూ దానిపై ఏడు అంతస్తుల భవనం సైతం నిర్మిస్తున్నారు. అధికారులు సైతం అతని వైఖరిని సమర్ధిస్తూ అటు వైపు వెళ్లడం లేదని చెప్తున్నారు.

**సర్కారు ఆదాయానికి గండి....** కాగా ఈ తరహా నిర్మాణాల వల్ల ప్రభుత్వ ఆదాయానికి తీవ్రంగా గండి పడుతుందని, ప్రభుత్వానికి జరుగుతున్న నష్టాన్ని నివారించడానికి అధికారులు పనిచేయాల్సిన అవసరం లేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. కాగా అనుమతులకు మించి నిర్మించిన పలు నిర్మాణాలను ఇటీవల అధికారులు సీజ్ చేశారు. దాని తర్వాత ఈ భవనంపై తీవ్రమైన చర్చ జరుగుతుంది. అన్ని వైపుల నుండి కార్పొరేటర్ మందాడి పేరు వినబడుతుంది. మరి అధికారులు ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్నారా, లేక మందాడి వద్ద పనిచేస్తున్నారా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. దీనిపైన ఇప్పటికే అధికారులకు చాలామంది ఫిర్యాదులు చేశారు. అయినా వారు స్పందించకపోవడం వెనుక కార్పొరేటర్ ఒత్తిడి ఉందనేది బహిరంగ చర్చ. నిర్మాణదారుడు నిజంగానే మందాడికి బావమరిదా కాదా అనే విషయమై పరిశీలించగా, అది నిజమని తేలింది. మరి ప్రజా ప్రతినిధుల బంధువులు ఎన్ని అక్రమాలు చేసినా ఎవరు పట్టించుకోరా అనే భావం ప్రజల్లో వ్యక్తం అవుతుంది. మరో వైపు అధికారుల పర్యవేక్షణా పూర్తిగా లోపించింది. టౌన్ ప్లానింగ్ విభాగం కేవలం అనుమతులు ఇచ్చే వరకేనని, తదుపరి పర్యవేక్షణ తమ చేతిలో లేదని, చర్యలు తీసుకునే అవకాశం కూడా తమకు లేదని సంబంధిత అధికారులు చెబుతున్నారు. తమను నాలాల పరిరక్షణ, రోడ్ల విస్తరణ పనులకు వాడుకుంటున్నారని అంటున్నారు. సదరు నిర్మాణం అక్రమమా కాదా అనేది న్యాక్ ఇంజనీర్లు తెలుస్తారని చెప్తున్నారు. వారు నోడల్ అధికారికి సమాచారం ఇస్తే అతని ఆదేశాల మేరకు స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీమ్స్ కూల్చివేతలు చేపడతాయని చెబుతున్నారు. దీని లెక్కన కూకట్ పల్లి జోన్ పరిధిలో రెండు మాత్రమే స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీమ్ లు కలవు. జోనల్ పరిధిలోని ఐదు సర్కిళ్ల లో వందలాది అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. మరి వీటన్నింటిపై ఎస్టీఎఫ్ చర్యలు ఎప్పుడు పూర్తి అవుతాయి అనే సందేహాలూ వెల్లువెత్తుతున్నాయి. ఈ విధంగా కార్పొరేటర్లు, వివిధ పార్టీల నాయకులు అండదండలతో అనేక అక్రమాలు చోటుచేసుకుంటున్నాయి. వెరసి ప్రభుత్వ నిబంధనలు ఇక్కడ తుంగలో తొక్కబడుతున్నాయి. అక్రమాలు మాత్రం మూడు పువ్వులు ఆరు కాయలుగా విలసిల్లుతున్నాయి. పై పరిణాల నేపధ్యంలో స్థానికులు కార్పొరేటర్ మందాడా మజాకా అని పెదవి విరుస్తున్నారు. మరి వీటికి అడ్డుకట్ట వేసే నాధుడు లేరా? అలాంటప్పుడు ఈ ప్రభుత్వం ఎందుకు? ప్రభుత్వ యంత్రాంగం ఎందుకు అనే ప్రశ్నకు సమాధానం దొరకడం లేదు. ప్రభుత్వం అక్రమ నిర్మాణాల కు అడ్డుకట్ట వేయడం కోసం అనేక చట్టాలు తెచ్చినా, అనేక నూతన పద్ధతులను ప్రవేశపెట్టిన వాటిని అమలు చేయడంలో అధికారులు సరైన విధంగా పనిచేయడం లేదు. మరోపక్కన ప్రజా ప్రతినిధులు వారిని పనిచేయనీయడం లేదు. ఈ కారణం చేత అక్రమార్కులకు అధికారులకు మధ్యన లక్షలాది రూపాయలు చేతులు మారుతున్నట్లు తెలుస్తుంది. ఈ విధంగా అధికారులు కోట్లకు పడగెత్తుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. కూకట్ పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలో టౌన్ ప్లానింగ్ అధికారుల ఆస్తులపైన ఏసీబీ దాడులు నిర్వహించి చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఉన్నతాధికారులు కల్పించుకుని పటిష్టమైన చర్యలకు ఉపక్రమించి, అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.

**ఆ అక్రమ నిర్మాణంతో నాకు ఎలాంటి సంబంధం లేదు : మందాడి**

కెపిహెచ్బీ ఐదవ ఫేజ్ ప్లాట్ నెంబర్ 57లో జరుగుతున్న అక్రమ నిర్మాణానికి నాకు ఏమి సంబంధం లేదని కెపిహెచ్బీ డివిజన్ కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు అన్నారు. ఈ అక్రమ నిర్మాణ వ్యవహారం పై వివరణ కోరగా ఆయన పై విధంగా స్పందించారు. అతను తనకు బావమరిదే అవుతారని తెలిపారు. అంత మాత్రాన అతను చేసే అన్ని పనులు నాకు తెలవాలని ఏమీ లేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉంటే చర్యలు తీసుకోవడానికి నాకేమీ అభ్యంతరం లేదని తెలిపారు.

# సంక్షేమ ప్రదాత...అభివృద్ధి విధాత వై.యస్.ఆర్ : పందిరి నాగిరెడ్డి



**మునగాల, సెప్టెంబర్ 2 (నినాదం న్యూస్):** వై.ఎస్.ఆర్ ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నది ఐదేళ్ల మూడు నెలలే... కానీ మంచి చేయాలని మనసుంటే ప్రజలకు ఎంత మేలు చేయవచ్చో ఆ కొద్ది కాలంలోనే వైఎస్ నిరూపించారని, భౌతికంగా దూరమైన ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయారని.... కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి ముకుందాపురం లో సోమవారం అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతిని గ్రామంలో అత్యంత వైభవంగా కాంగ్రెస్ కార్యకర్తలు నడుమ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి గజమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ...వైఎస్సార్ ఓ ప్రభంజనం,రాజశేఖర్ రెడ్డి నవ్వులో స్వచ్ఛత, పిలుపులో ఆత్మీయతలు వుంటా యని మాట తప్పని, మడమ తిప్పని గుణంతో వైఎస్ఆర్ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకు న్నారని,అయితే ఆ జ్ఞాపకాలు నేటికీ ప్రజల హదయాల్లో చెరిగిపోలేదన్నారు. వరుస ఓటమిలతో 2003 నాటికి కాంగ్రెస్ జీవచ్ఛవం లాగా మారిన తరుణంలో రాజశేఖర్ రెడ్డి 2003 ఏప్రిల్ 9న ప్రజా ప్రస్థానం యాత్ర ప్రారంభించి, మండుటెండలో 1475 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించి పాదయాత్రలో కాంగ్రెస్ కు జీవం పోసి 2004లో ఇటు ఉమ్మడి రాష్ట్రంలో అటు కేంద్రంలో అధికారంలోకి రావడానికి కీలక భూమిక పోషించారని... ఉచిత విద్యుత్తు, ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, 108,104, సర్వీసులు, ఇందిరమ్మ ఇండ్లతోపాటు, మరెన్నో సంక్షేమ పథకాలను ప్రారంభించి ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం ఏర్పర్చుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో.... ఈ కార్యక్రమంలో ముకుందాపురం మాజీ ఎంపిటీసీ బోళ్ల వెంకట రెడ్డి, పనస నాగేశ్వరరావు, ఉపేందర్, సైదులు, శ్రీనివాసరెడ్డి,శ్రీపాల్ రెడ్డి,బాబు,బ్రహ్మం,హరిబాబు తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్పీ థెరపీపై టెడ్ టాక్‌లో ప్రసంగించిన ప్రఖ్యాత నొప్పి వైద్య నిపుణులు డాక్టర్ సుధీర్ దారా



**హైదరాబాద్, (నినాదం న్యూస్) :** ప్లాస్మా థెరపీ రంగంలో మార్గదర్శకులు, ఎపియోన్ గ్రూప్ ఆఫ్ క్లినిక్స్ వ్యవస్థాపక డైరెక్టర్, ప్లాస్మా థెరపీ పితామహుడిగా పేరొందిన డాక్టర్ సుధీర్ దారా ఆగస్టు 31, 2024న హైదరాబాద్‌లో జరిగిన టెడ్ టాక్‌లో ప్రసంగించారు. ప్లేట్‌లెట్-రిచ్ ప్లాస్మా (పీఆర్‌పీ) థెరపీ, అనగా ప్లాస్మా థెరపీలో ఆయన చేసిన వినూత్న ప్రయోగాలను, చికిత్స విధానాలను ఆయన ఈ ప్రతిష్టాత్మక వేదిక నుండి ప్రజలతో పంచుకున్నారు. "నొప్పి చికిత్సలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి ఒక తిరుగుబాటుదారుడికి మార్గదర్శి - పిఆర్పి థెరపీ" అనే శీర్షికతో డాక్టర్ దారా టెడ్ టాక్ లో ప్రసంగించారు. వివిధ వైద్య పరిస్థితులకు అనుగుణంగా నొప్పి చికిత్స చేయడానికి పీఆర్‌పీ శక్తిని ఉపయోగించడంలో ఆయన చేసిన విస్తృతమైన పరిశోధనలు మరియు క్లినికల్ అనుభవాన్ని ఆయన ఈ సందర్భంగా వివరించారు. ప్రపంచవ్యాప్తంగా రోగులకు ఆశలను అందించిన ఈ శస్త్రచికిత్స లేని పీఆర్పీ చికిత్సలకు ఆయన చేసిన కృషి కొత్త దారులను తెరిచిందని డాక్టర్ దారా తెలిపారు. "పీఆర్పీ థెరపీ మన ఆరోగ్య సంరక్షణను, జీవన విధానాన్ని మార్చగల సామర్థ్యాన్ని కలిగి ఉందని ఆయన చెప్పారు. టెడ్ సంఘంతో తన నైపుణ్యం మరియు అభిరుచిని పంచుకోవడం చాలా సంతోషంగా ఉందని డాక్టర్ దారా అన్నారు. కాగా, డాక్టర్ సుధీర్ దారా పునరుత్పాదక వైద్యంలో ప్రముఖ నిపుణుడు. ఆయన శస్త్ర చికిత్స కు ప్రత్యామ్నాయంగా పీఆర్పీ థెరపీపై దృష్టి సారించారు. ఆయన చేసిన కృషి విస్తృతంగా గుర్తింపు పొందింది. ఆయన ఇప్పటివరకు 50 వేల మందికి పైగా రోగులకు చికిత్స చేశారు.

# శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ ఉధృతిపై తనిఖీ

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 02 (నినాదం న్యూస్):** ప్రస్తుత భారీ వర్షాల నేపధ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికార యంత్రాంగం అందుబాటులో ఉంటూ అహర్నిశలు శ్రమిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని హాజీపూర్ మండలంలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోనికి చేరుతున్న వరదనీటి పరిస్థితిని డి.సి.పి. భాస్కర్, మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు , ఎ.సి.పి. ప్రకాష్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపధ్యంలో నెలకొన్న వరద పరిస్థితులకు ప్రజలు భయాందోళన చెందవలసిన అవసరం లేదని, అధికార యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అత్యవసర సేవలు అందిస్తుందని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం.08736- 250501 ఏర్పాటు చేయడం జరిగిందని, అత్యవసర సేవల నిమిత్తం ప్రజలు సంప్రదించవచ్చని తెలిపారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు సామర్థ్యం 20 టి.ఎం.సి. కాగా ఇప్పటి వరకు 15 టి.ఎం.సి. నీరు ఉందని, సోమవారం నాటికి 2 లక్ష 90 వేల క్యూసెక్కుల వరదనీరు ఇన్ ఫ్లో ఉండగా 2 లక్షల 64 వేల క్యూసెక్కుల అవుట్లో ఉందని తెలిపారు.మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ ఎగువన ఉన్న కడెం శ్రీరాంసాగర్ నుండి నీటిని విడుదల చేయడంతో వరద ఉధృతి పెరిగిందని, ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగం ప్రజల రక్షణ దిశగా విశేష కృషి చేస్తుందని తెలిపారు. వరద పరిస్థితుల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆసుపత్రి నుండి రోగులందరినీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరుగుతుందని, ప్రజలు భయాందోళన చెందవద్దని తెలిపారు. జిల్లా కలెక్టర్ నేతృత్వంలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సహాయక చర్యలు చేపట్టడంతో పాటు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా అప్రమత్తత చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా అధికారులు చేపడుతున్న రక్షణా చర్యలకు ప్రజాప్రతినిధులు పూర్తిగా సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాజీపూర్ మండల తహశిల్దార్ శ్రీనివాస్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్, సహాయ ఇంజనీర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శభాష్ ఈ చిన్నారులు...



**బెల్లంపల్లి సెప్టెంబర్ 2 (నినాదం న్యూస్):** మంచి ర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని బుగ్గ రాజరాజేశ్వర దేవస్థానానికి వెళ్లే రహదారిపై గత 2రోజులుగా కురిసిన బారి వర్షాలకు పెద్దగుంత పడి ప్రమాదకరంగా మారింది. ఈ విషయాన్ని గమనించిన కన్నాల గ్రామానికి చెందిన కొంతమంది చిన్నారులు రోడ్డుపై గుంత ఏర్పడిన రోడ్డు వద్దకు వెళ్లి రోడ్డు మీద వెళ్లే వాహనదారు లందరిని అప్రమత్తం చేస్తు కనిపించారు. ఈ రోడ్డుపై పెద్దగుంత ఏర్పడింది, పక్కనుండి వెళ్ళాలని చిన్నారులైన మణి, ఆదిత్య, శ్రీకర్, అజయ్, సుశాంత్, ఆదిత్య లు వచ్చి పోయే భక్తులను అప్రమత్తం చేస్తు దాదాపు గంటసేపు వర్షంలో అక్కడే నిలబడి సేవలందించారు. ఇంత చిన్నవయసులోనే వారు సామాజిక బాధ్యతతో వ్యవహరించి ప్రమాదం జరగకుండా ప్రయాణికులకు జాగ్రత్తలు తెలియపరిచిన ఆ చిన్నారులను చూసి ప్రతి ఒక్కరు శభాష్ అంటు వారిని ప్రత్యేకంగా అభినందించారు. రోడ్లపై ప్రమాదాలు జరుగుతుంటే వీడియోలు తీస్తు, సెల్ఫీలు తీసుకుంటు ఫోజులు కొట్టే నేటి ఆధునిక కాలంలో కన్నాల గ్రామంలో చిన్నారులు చూపించిన సామాజిక స్పృహ ప్రతి ఒక్కరిని సామాజిక దృక్పథం వైపు నడిపిస్తుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు.

**శ్రీ హవిషా హాస్పిటాలిటీ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్**
(పూర్వపు శ్రీ మాత్రే పవర్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ & శ్రీ శక్తి ఎల్‌పిజి లిమిటెడ్)
CIN: L40102TG1993PLC015988
రిజిస్టర్డ్ ఆఫీస్ : వీనస్ ప్లాజా, బేగంపేట్, హైదరాబాద్-500016, ఇండియా
టెలి ఫోన్ : 040-27902929, 27905656
వెబ్‌సైట్ : www.srihavisha.in, ఇ-మెయిల్: cs@srihavisha.in

**31వ వార్షిక సాధారణ సమావేశం మరియు ఇ-ఓటింగ్ సమాచారము మరియు నోటీసు**

ఈ నోటీసు ద్వారా సభ్యులకు తెలియజేయడమేమనగా సదరు AGM లో తెలియజేసిన నోటీసులో తెలిపినట్లు వ్యాపార లావాదేవీలను పూర్తి చేయుటకు కంపెనీ యొక్క 31వ వార్షిక సాధారణ సమావేశము (AGM) నాటి 25 సెప్టెంబర్, 2024 బుధవారం రోజున సా. 5.30 గం.లకు వీడియో కాన్ఫరెన్స్ (VC)/ ఇతర ఆడియో విజువల్ సాధనాల (OAVM) ద్వారా నిర్వహించబడును. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ("MCA") ద్వారా జారీ చేసిన సాధారణ సర్క్యులర్‌ల నెం.లు . 20/2020, 02/2021, 19/2021 మరియు 21/2021 తేది: 05 మే 2020, తేది: 13 జనవరి 2021, తేది : 08 డిసెంబర్ 2021, మరియు 14 డిసెంబర్ 2021తో చదువబడుతూ సాధారణ సర్క్యులర్ నెం. 02/2022 తేది: 05 మే, 2022 మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (SEBI) (ఇకముందు "సర్క్యూలర్లు"గా రెఫర్ చేయబడును). ద్వారా జారీ చేసిన సర్క్యూలర్ నెం. SEBI/HO/CFD/CMD2/CIR/P/2021/11 తేది : 15 జనవరి, 2021 మరియు SEBI/HO/CFD/CMD1/CIR/P/2020/79 తేది : 12 మే 2020తో చదువబడుతూ సర్క్యూలర్ నెం. SEBI/HO/CFD/CMD2/CIR/P1/2022/62 తేది : 13 మే 2022, ప్రకారం కామన్ వేదిక వద్ద సభ్యుల భౌతిక హాజరు లేకుండా వీడియో కాన్ఫరెన్సింగ్ (VC) /ఇతర ఆడియో విజువల్ సాధనాల (OAVM) ద్వారా వార్షిక సాధారణ సమావేశం (AGM) నిర్వహించుటకు కంపెనీలకు అనుమతించినారు. కంపెనీల చట్టం, 2013 (చట్టము)లోని సంబంధిత నిబంధనలను అనుసరించి మరియు SEBI (లిస్టింగ్ అబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 (SEBI లిస్టింగ్ రెగ్యులేషన్స్)ను అనుమతిస్తూ, MCA సర్క్యూలర్లు మరియు SEBI సర్క్యూలర్ల ప్రకారం కంపెనీ వారు 31వ AGM ను VC /OAVM ద్వారా నిర్వహించబడును. చట్టములోని సెక్షన్ 103 క్రింద కోరం ప్రయోజానార్థం VC /OAVM ద్వారా AGM కు హాజరైన వాటాదారులను లెక్కించబడును.
రిమోట్ ఇ-ఓటింగ్ సూచనలతో కలుపుకొని ఆర్థిక సంవత్సరం 2023-2024 కొరకు వార్షిక రిపోర్టులతో పాటు AGM నోటీసును కంపెనీ/ డిపాజిటరీ పార్టిసిపెంట్(లు) వద్ద నమోదైన ఇ-మెయిల్ చిరునామా(లు) కలిగిన వారు మరియు ఆగస్టు 30, 2024 నాటికి ప్రయోజిత యజమానుల జాబితాలో లేదా సభ్యుల రిజిస్టర్‌లో తెలియజేసిన పేర్లతో గల సభ్యులకు 02 సెప్టెంబర్, 2024 సోమవారం నాటికి పంపడమైనది. వార్షిక రిపోర్ట్‌తో పాటు AGM నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.srihavisha.in & స్టాక్ ఎక్స్చేంజ్ల వెబ్‌సైట్ అనగా BSE లిమిటెడ్ వెబ్‌సైట్ అనగా www.bseindia.com & నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ అనగా www.nseindia.com మరియు NSDL యొక్క వెబ్‌సైట్ : (రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయము ఏర్పాటు కొరకు ఏజెన్సీ) అనగా www.evoting.nsdl.com వద్ద కూడా లభించును.
సమావేశము ప్రయోజానార్థం కంపెనీ యొక్క షేర్ ట్రాన్స్‌ఫర్ పుస్తకములను 19 సెప్టెంబర్, 2024 గురువారం నుండి 25 సెప్టెంబర్, 2024 బుధవారం (రెండు రోజులు కలుపుకొని) మూసివేయబడునని సభ్యులు గమనించగలరు.
కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 108 మరియు కంపెనీలు (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014లోని రూల్ 20 మరియు SEBI (లిస్టింగ్ అబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్స్ 44 క్రింద కంపెనీ వారు నోటీసు తెలిపినట్లు తీర్మానములపై ఎలక్ట్రానిక్ విధానములో సభ్యులను వారు ఓటు వేయుటకు సదుపాయమును ఏర్పాటు చేసినారు. ఇందుకు సంబంధించి కంపెనీ వారు నేషనల్ సెక్యూరిటీ డిపాజిటరీ లిమిటెడ్ (NSDL) వారిని ఇ-ఓటింగ్ సదుపాయము కొరకు ఏజెన్సీగా నియమించినారు. కావున కటాఫ్ తేది నాటికి అనగా 18 సెప్టెంబర్, 2024 బుధవారం నాటికి భౌతిక రూపము లేదా డిమ్యాట్ రూపంలో షేర్లు కలిగిన సభ్యులందరూ NSDL యొక్క ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానము ద్వారా వారి ఓటు హక్కును వినియోగించుకొనవచ్చును.
కావున సభ్యులకు తెలియజేయడమేమనగా
I. AGM వద్ద ఓటింగ్ లేదా రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా AGM నోటీసునులో తెలిపినట్లు వ్యాపార లావాదేవీలను పూర్తి చేయవచ్చును.
II. రిమోట్ ఇ-ఓటింగ్ తేది : 22 సెప్టెంబర్, 2024 ఆదివారము ఉ.9.00 గం.లకు ప్రారంభమగును.
III. రిమోట్ ఇ-ఓటింగ్ తేది: 24 సెప్టెంబర్, 2024 మంగళవారము సా.5.00 గం.లకు ముగియును.
IV. రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటును వేయుటకు లేదా AGM వద్ద ఇ-ఓటింగ్ అర్హతను నిర్ణయించుటకు కటాఫ్ తేది 18 సెప్టెంబర్, 2024 బుధవారం.
V. కంపెనీ యొక్క వాటాను కలిగిన ఎవరైనా వ్యక్తి మరియు నోటీసు పంపిన తరువాత కంపెనీలో సభ్యులైనవారు, కటాఫ్ తేది: 18 సెప్టెంబర్, 2024 బుధవారము నాటికి షేర్లు కలిగిన వారు www.evoting.nsdl.com కు ఒక వినతిని పంపి లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ పొందవచ్చును.
VI. ఎ) రిమోట్ ఇ-ఓటింగ్ మాడ్యుల్‌ను NSDL ద్వారా 24 సెప్టెంబర్, 2024న సా.5.00 గం.ల తరువాత (IST) నిలిపివేయబడును సభ్యులు తీర్మానముపై ఒకసారి ఓటు వేసిన తరువాత అట్టి సభ్యులు అనంతరం వాటిని మార్చుకొనుటకు అనుమతించరు. బి) సమావేశం వద్ద ఇ-ఓటింగ్ సదుపాయము అందుబాటులో ఉండును మరియు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేయని ఎవరైన సభ్యులు సమావేశమునకు హాజరు కావచ్చును. మరియు సమావేశం వద్ద వారి ఓటు వినియోగించుకొనవచ్చును. సి) సమావేశమునకు ముందే రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేసిన సభ్యులు సమావేశమునకు హాజరు కావచ్చును. కానీ తిరిగి ఓటు వేయుటకు అనుమతించరు డి) 18 సెప్టెంబర్, 2024 బుధవారం (కటాఫ్ తేది) నాటికి భౌతిక రూపంలో లేదా డిమెటీరియలైజ్ రూపంలో పేర్లు కలిగిన సభ్యులు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేయుటకు అర్హులు.
VII. భౌతిక రూపంలో, డిమ్యాట్ రూపంలో షేర్లు కలిగిన సభ్యుల కొరకు రిమోట్ ద్వారా ఓటు వేయు విధానము కొరకు మరియు వారి మెయిల్ ఐడిలతో నమోదు కాని సభ్యులకు కంపెనీ యొక్క AGM నోటీసులో తెలపడమైనది. వాటి వివరములు కంపెనీ యొక్క వెబ్‌సైట్‌లో లభ్యమగును.
VIII. భౌతిక రూపంలో షేర్లు కలిగిన వాటాదారులు మరియు కంపెనీ వద్ద వారి ఇ-మెయిల్ చిరుమాలతో రిజిస్టర్/ అప్‌డేట్ కాని వారు కంపెనీ యొక్క రిజిస్టర్ మరియు ట్రాన్స్‌ఫర్ ఏజెంట్లు అనగా XL సాఫ్టెక్ టెక్ సిస్టమ్స్ లిమిటెడ్ యొక్క మెయిల్ ఐడి xlfield@gmail.com కు ఇ-మెయిల్ ద్వారా ఒక వినతిని పంపి కంపెనీ యొక్క వార్షిక రిపోర్ట్ మరియు నోటీసును అందుకొనవచ్చును.
IX. డిపాజిటరీ పార్టిసిపెంట్(లు) వద్ద ఇ-మెయిల్ చిరునామాతో అప్‌డేట్ కాని వారు మరియు డి మెటీరియలైజ్ రూపంలో షేర్లు కలిగిన వాటాదారులందరూ వారి ఇ-మెయిల్ చిరునామాతో రిజిస్టర్/ అప్‌డేట్ కావల్సిందిగా కోరడమైనది.
X. ఒక వేళ ఇ-ఓటింగ్‌కు సంబంధించి ఏవైనా ఫిర్యాదులున్నచో, సభ్యులు/ ప్రయోజిత యజమానులు www.evoting.nsdl.com పై లభించు తరుచుగా అడుగు ప్రశ్నలకు రిఫర్ చేయవచ్చును. సభ్యులు శ్రీ సోను కుమార్, కంపెనీ సెక్రటరీ మరియు సంబంధిత అధికారి www.srihavisha.in కు సంప్రదించవచ్చును.
XI. అప్పటికప్పుడు కంపెనీ వారు ప్రకటిస్తున్న భవిష్యత్‌లో అందుకొను డివిడెండ్(లు)లలో ఏవైనా జరుగు జాప్యములను నివారించుటకు సభ్యులు వారి డిపాజిటరీల (డిమెటీరియలైజ్డ్ షేర్లు) కొరకు మరియు కంపెనీ యొక్క రిజిస్ట్రార్ అండ్ షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ (భౌతికంగా ఉన్న షేర్లు) వద్ద బ్యాంక్ వివరములను అప్‌డేట్ చేయవల్సిందిగా కోరడమైనది.

బోర్డు డైరెక్టర్ల ఆదేశానుసారం
శ్రీ హవిషా హాస్పిటాలిటీ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ తరపున
సం/-
ప్రదేశం : హైదరాబాద్ — సోను కుమార్
తేది : 02.09.2024 — కంపెనీ సెక్రటరీ మరియు సంబంధిత అధికారి

**SMFG INDIA CREDIT COMPANY LIMITED**
**(Formerly Fullerton India Credit Company Limited)**
SMFG IndiaCredit
కార్పొరేట్ కార్యాలయం: 10వ అంతస్తు, ఆఫీస్ నెం. 101, 102 & 103, 2 నార్త్ అవెన్యూ, మేకర్ మాక్సిటీ, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఇ), ముంబయి- 400051.

**స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 మరియు 9 నిబంధనలతో చదవబడుతూ స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల ఇ-వేలం అమ్మకపు ప్రకటన**
ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణప్రజానీకమునకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/ కుదువ పెట్టిన దిగు తెలిపిన స్థిరాస్తులను SMFG ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్)/సెక్యూర్డ్ క్రెడిటార్ వారి అధీకృత అధికారి ద్వారా స్వాధీనము చేసుకొని దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నుండి SMFG ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్)/"సెక్యూర్డ్ క్రెడిటార్" వారికి రావలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు విడిపించుకొనే తేదీ వరకు వాటిపై తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులను రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తేదీన మరియు సమయమున "అక్కడ ఏదైతే ఉన్నదో అది" "ఎలా ఉన్నదో అలా" "అక్కడ ఏమున్నదో అది మొత్తం" ప్రాతిపదికన అమ్మబడును. రిజర్వు ధర, బయానా (ఇఎండి) మరియు బయానా డిపాజిట్ చేయుటకు ఆఖరి తేది కూడా దిగువ తెలుపబడినవి.

| రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు, రుణ ఖాతా | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | స్థిరాస్తి వివరణ | రిజర్వు ధర, ధరావత్తు & ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది | ఇ-వేలం తేది & సమయం |
|---|---|---|---|---|
| 1. సాయి ఎర్త్ మూవర్స్, 2. అలుగువెల్లి శ్రీనివాస రెడ్డి 3. అలుగువెల్లి సుష్మ రుణ ఖాతా నెంలు. 173301310613170 & 173301310748806 | తేది: 16.08.2021 & మొత్తం తేది: 05.08.2021 నాటికి రూ. 2,85,10,671/- (రూపాయలు రెండు కోట్ల ఎనభై ఐదు లక్షల పది వేల ఆరు వందల డెబ్బై ఒక్కటి మాత్రమే) | మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఉప్పల్ మం॥, ఉప్పల్ సర్కిల్, జిహెచ్‌ఎంసి క్రింద ఉప్పల్, ప్రశాంత్‌నగర్ కాలనీ వద్ద సర్వే నెం. 789/2 & 3లోని 625 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 40/39 & 38లో సగం భాగంలో నిర్మించబడిన నివాస గృహము నెం. 2-18-27 (1000 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, ఆర్‌సిసి) గల గృహం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 38/1, దక్షిణం: ప్లాట్ నెం. 41, తూర్పు: ప్లాట్ నెం. 5 & 6, పడమర: 25' వెడల్పు ఇంటర్నల్ రోడ్డు. | రిజర్వు ధర: రూ. 5,24,94,000/- (రూపాయలు ఐదు కోట్ల ఇరవై నాలుగు లక్షల తొంభై నాలుగు వేలు మాత్రమే) ధరావత్తు: రూ. 52,49,400/- (రూపాయలు యాభై రెండు లక్షల నలభై తొమ్మిది వేల నాలుగు వందలు మాత్రమే) ధరావత్తు దాఖలు కొరకు ఆఖరి తేది: 17.09.2024 | తేది: 18.09.2024 న ఉ. 11.00 గం॥ల నుండి మ. 02.00 గం॥ల వరకు (ప్రతి 5 ని॥లకు ఒకసారి అపరిమిత పొడిగింపులతో) |

మరిన్ని వివరాల కోసం సంప్రదించండి: 1) శ్రీ రఘు బి ఎస్, +91-9886273806, 2) శ్రీ వినాయక్ కె, +91-9900817064, 3) శ్రీ ఎం.ఎ. ఎస్. నాగేంద్ర, +91-8374702629, 4) ఎ. సురేష్, +91-9848525928కు సంప్రదించవలెను లేదా SMFG ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్)/సెక్యూర్డ్ క్రెడిటార్ వారి వెబ్‌సైట్ అనగా www.smfgindiacredit.comలో ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయవలెను.
తేది: 03.09.2024, — సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: హైదరాబాద్ — SMFG ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్)

बैंक ऑफ़ इंडिया Bank of India BOI
**నిజామాబాద్ బ్రాంచ్**
బాలాజీ భవన్, వినాయక్ నగర్, నిజామాబాద్.
ఫోన్: 084622 20498/2220131
మెయిల్ ఐడి: Nizamabad.Telangana@bankofindia.co.in

**అనుబంధము-4 (రూల్ 8(1)ని చూడుము)**
**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు))**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **బ్యాంక్ ఆఫ్ ఇండియా (సంస్థ పేరు)** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు **తేది: 31.05.2024** ప్రకారము రుణగ్రహీత **శ్రీమతి గారేపల్లి వాణి** వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 21,19,679.88 (రూపాయలు ఇరవై ఒక్క లక్షల పంతొమ్మిది వేల ఆరు వందల డెబ్బై తొమ్మిది మరియు పైసలు ఎనభై ఎనిమిది మాత్రమే) + 29.05.2024** నుండి 8.80% రేటు చొప్పున వడ్డీ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరబడియున్నారు.
సదరు రుణగ్రహీతలు రుణ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతని సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **తేది: 28 ఆగస్టు, 2024**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **బ్యాంక్ ఆఫ్ ఇండియా, నిజామాబాద్ బ్రాంచ్ (సంస్థ పేరు)** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 21,19,679.88 + 29.05.2024** నుండి 8.80% రేటు చొప్పున వడ్డీ రేటు క్రింద వర్తించును.
మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**స్థిరాస్తి వివరణ:**
రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మరియు రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి క్రింద నిజామాబాద్ శివారు సర్వే నెం. 840 & 841లోని వార్డు నెం. 3, కొత్త రివిజన్ ప్రకారం వార్డు నెం. 3, బ్లాక్ నెం. 3లోని గాయత్రినగర్ వద్ద 152.78 చ॥గ॥లు లేదా 127.74 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 22లో ఆర్‌సిసి రూఫ్‌తో నిర్మించబడిన మున్సిపల్ ఇంటి నెం. (3-3-282) గల గృహం యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** 25'-0" వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 20, **తూర్పు:** ప్లాట్ నెం. 23, **పడమర:** ప్లాట్ నెం. 21.

తేది: 28.08.2024, — సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: నిజామాబాద్ — (బ్యాంక్ ఆఫ్ ఇండియా)

बैंक ऑफ़ इंडिया Bank of India BOI
**నిజామాబాద్ బ్రాంచ్**
బాలాజీ భవన్, వినాయక్ నగర్, నిజామాబాద్.
ఫోన్: 084622 20498/2220131
మెయిల్ ఐడి: Nizamabad.Telangana@bankofindia.co.in

**అనుబంధము-4 (రూల్ 8(1)ని చూడుము)**
**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు))**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **బ్యాంక్ ఆఫ్ ఇండియా (సంస్థ పేరు)** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు **తేది: 31.05.2024** ప్రకారము రుణగ్రహీత **శ్రీ మోత్కూరి నరేష్ మరియు శ్రీమతి మోత్కూరి భార్గవి** వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 16,85,889.71 (రూపాయలు పదహారు లక్షల ఎనభై ఐదు వేల ఎనిమిది వందల ఎనభై తొమ్మిది మరియు పైసలు డెబ్బై ఒక్కటి మాత్రమే) + 29.05.2024** నుండి 8.80% రేటు చొప్పున తదుపరి వడ్డీ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరబడియున్నారు.
సదరు రుణగ్రహీతలు రుణ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **తేది: 31 ఆగస్టు, 2024**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **బ్యాంక్ ఆఫ్ ఇండియా, నిజామాబాద్ బ్రాంచ్ (సంస్థ పేరు)** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 16,85,889.71 + 29.05.2024** నుండి 8.80% రేటు చొప్పున వడ్డీ క్రింద వర్తించును.
మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.
రుణ ఖాతాలో చెల్లింపు/రికవరీని పరిగణనలోకి తీసుకున్న తర్వాత **రూ. 16,77,377.13 (రూపాయలు పదహారు లక్షల డెబ్బై ఏడు వేల మూడు వందల డెబ్బై మరియు పైసలు పదమూడు మాత్రమే) + 29.05.2024** నుండి నెలవారి వాయిదాలపై 8.80% వడ్డీ రేటు చొప్పున ఈ నోటీసు తేదీ నాటికి బకాయి కలదు.

**స్థిరాస్తి వివరణ:**
జెడ్.పి. కామారెడ్డి & రిజిస్ట్రేషన్ జిల్లా కామారెడ్డి, ఎం.పి. కామారెడ్డి & రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, కామారెడ్డి, లింగాపూర్ జి.పి పరిధిలో కామారెడ్డి మం॥ & జిల్లా, లింగాపూర్ గ్రా॥ వద్ద సర్వే నెం. 127/బి & 128/1లోని జి.పి.ఎల్.పి. నెం. 5/2004లో ఉత్తరం నుండి దక్షిణం వరకు 22.6 అడుగులు మరియు తూర్పు నుండి పడమర వరకు 50.8 అడుగులు మరియు మొత్తం ఏరియా 1139.00 చ॥అ॥లు దానికి సమానమైన (126.6 చ॥గ॥లు), లేదా (105.8) చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 19 తూర్పు భాగములో 855.0 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో నిర్మించబడిన ఆర్‌సిసి రూఫ్ మున్సిపల్ ఇంటి నెం. 10-74/7 గల యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్లాట్ నెం. 18, **దక్షిణం:** ఖాళీ ప్లాట్ నెం. 20, **తూర్పు:** 25.0 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం. 19 పడమటి భాగము.

తేది: 28.08.2024, — సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: నిజామాబాద్ — (బ్యాంక్ ఆఫ్ ఇండియా)

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
**అస్సెట్ రికవరీ బ్రాంచ్**
నెం. 249/3ఆర్‌టి, 1వ అంతస్తు, ఎస్.ఆర్. నగర్ మెయిన్ రోడ్, హైదరాబాద్-500038.

**అమ్మకం గురించి తెలియజేస్తూ, రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)**
**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూల్ 6(2)/ 8(6)**

దిగువ వారికి: రుణగ్రహీత(లు): 1. మెస్సర్స్ శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్ (ప్రతినిధిగా ప్రొప్రైటర్ శ్రీమతి బక్కా జయప్రద), 17-1-383/74, ఫ్లాట్ నెం.202, 1వ అంతస్తు, దీనదయాళ్ అపార్ట్‌మెంట్స్, రోడ్ నెం.2, వినయ్ నగర్ కాలనీ, సైదాబాద్, హైదరాబాద్-59. ప్రొప్రైట్రిక్స్-సహిత-తనఖాదారు: శ్రీమతి బక్కా జయప్రద భర్త శ్రీ బక్కా రఘునాథ్ (చిరునామా 1), 17-1-383/74, ఫ్లాట్ నెం.202, 1వ అంతస్తు, దీనదయాళ్ అపార్ట్‌మెంట్స్, రోడ్ నెం.2, వినయ్ నగర్ కాలనీ, సైదాబాద్, హైదరాబాద్- 59 (మరియు) శ్రీమతి బక్కా జయప్రద భర్త శ్రీ బక్కా రఘునాథ్, (చిరునామా 2), ఇం.నెం. 9-7-411, 2వ అంతస్తు, రోడ్ నెం.3, యాదగిరి నగర్, సైదాబాద్, హైదరాబాద్- 59. హామీదారు(లు): శ్రీ బక్కా రఘునాథ్ తండ్రి బి.రామ కోటి, (చిరునామా 1), ఇం.నెం. 17-1-383/74, ఫ్లాట్ నెం.202, 1వ అంతస్తు, దీనదయాళ్ అపార్ట్‌మెంట్స్, రోడ్ నెం.2, వినయ్ నగర్ కాలనీ, సైదాబాద్, హైదరాబాద్- 59, తెలంగాణ (మరియు) శ్రీ బక్కా రఘునాథ్ తండ్రి బి.రామ కోటి, (చిరునామా 2), ఇం.నెం. 9-7-411, 2వ అంతస్తు, రోడ్ నెం.3, యాదగిరి నగర్, సైదాబాద్, హైదరాబాద్- 59.
సర్/మేడమ్
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద బ్యాంక్‌కు రావలసిన బకాయి మొత్తం రాబట్టుకొనుటకు శ్రీమతి బక్కా జయప్రద భర్త శ్రీ బక్కా రఘునాథ్‌కు చెందిన ఆస్తి అమ్మకము.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) క్రింద **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచ్, హైదరాబాద్ (ఖాతా మలక్‌పేట్ బ్రాంచ్, హైదరాబాద్ నుండి బదిలీ చేయబడినది)** సెక్యూర్డ్ క్రెడిటార్ వారు అధీకృత అధికారి ద్వారా **తేది: 15.11.2023**తో గల డిమాండ్ నోటీసు జారీచేసి, నిర్ణీత కాలవ్యవధిలో బకాయిలను చెల్లించమని మిమ్మల్ని కోరడమైనది. మీరు నిర్ణీత కాలవ్యవధిలోగా సదరు నోటీసును పాటించడంలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడుతూ చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తులను అధీకృత అధికారి **తేది: 31.01.2024**న స్వాధీనంచేసుకున్నారు.
సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా బ్యాంక్‌కు చెందిన బకాయిలు చెల్లించుటలో మీరు విఫలమైనారు. కావున ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజుల తర్వాత బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా క్రింద తెలిపిన ఆస్తిని అమ్ముటకు తప్పనిసరి అయినది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు మరియు ఆస్తి యొక్క రిజర్వు ధరలతోపాటు ఇ-వేలం తేది మరియు సమయములను, ఇ-వేలం నిర్వహించుట గురించి మీకు విడిగా తెలియజేయబడును.
మీ ఖాతాలోని రావల్సిన బకాయి మొత్తం తేది: 31.07.2024 నాటికి **రూ.64,93,865.26 (రూపాయలు అరవై నాలుగు లక్షల తొంభై మూడు వేల ఎనిమిది వందల అరవై ఐదు మరియు పైసలు ఇరవై ఆరు మాత్రమే)** (నడుస్తున్న లెడ్జర్ మొత్తం, వడ్డీ, వ్యయాలు, చార్జీలు మరియు బ్యాంక్‌చే వెచ్చించిన ఖర్చులతో కలుపుకొని).
ఒకవేళ అమ్మకం నోటీసు ప్రచురణ తేదీ కంటే ముందుగా బ్యాంక్‌కు చెందిన బకాయి మొత్తము, తదుపరి వడ్డీ, ధరలు, చార్జీలు మరియు బ్యాంక్ ద్వారా ఖర్చు చేయబడిన వ్యయములతో మీరు చెల్లించినచో, ఆస్తి అమ్మకం కొరకు ఎటువంటి తదుపరి చర్యలను చేపట్టరు మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్ణీత గడువులోగా మీ ఆస్తిని విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరు.

**షెడ్యూల్ ఆస్తి:**
జిహెచ్‌ఎంసి క్రింద శ్రీమతి బక్కా జయప్రద భర్త శ్రీ బక్కా రఘునాథ్‌కి చెందిన హైదరాబాద్, సైదాబాద్ వద్ద ఉన్న సర్వే నెం.లు 209, 217 మరియు 218లలోని ప్లాట్ నెం.74లోని మొత్తం 1048 చ.గ.ల భూమిలో 42.30 చ.గ.లు లేదా 35.3 చ.మీ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో పాటు కామన్ ఏరియాలు మరియు కార్ పార్కింగ్‌తో కలుపుకొని 1031 చ.అ.ల ప్లింత్ ఏరియాతో "దీనదయాళ్ అపార్ట్‌మెంట్స్"గా పిలువబడే భవనములోని ఇంటి నెం. 17-1-383/74/ఎఫ్‌ఎఫ్/2, మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.202 టైప్ "ఎ" యావదాస్తి. ఎస్‌ఆర్‌ఓ అజంపుర వద్ద నమోదైన సేల్ డీడ్ నెంబర్ **2671/2016, తేది: 26.05.2016** ప్రకారం సరిహద్దులు: ఉత్తరం: 40' వెడల్పు రోడ్డు, దక్షిణం: సర్వే నెం.211లోని పొరుగువారి భూమి, తూర్పు: ప్లాట్ నెం.73, పడమర: ప్లాట్ నెం.75. **ఫ్లాట్ నెం.202 కొరకు సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: కారిడార్, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: ఫ్లాట్ నెం.201.
GOOGLE CO-ORDINATES : 17.351028, 78.512056

తేది: 19.08.2024 — అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
**అస్సెట్ రికవరీ బ్రాంచ్**
నెం. 249/3ఆర్‌టి, 1వ అంతస్తు, మెయిన్ రోడ్, ఎస్.ఆర్.నగర్, హైదరాబాద్-500038.

**డిమాండ్ నోటీసు సెక్షన్ 13(2) క్రింద**

దిగువ వారికి: రుణగ్రహీత: 1 (ఎ) లేట్ శ్రీ మూల గోపి గౌడ్ (దరఖాస్తుదారు), ఇం.నెం. 6-57, రాయదుర్గ గోల్కొండ, ఖాల్సా గ్రామం, శేరిలింగంపల్లి మండలం, హైదరాబాద్- 500008. 1(బి) శ్రీమతి మూల కృష్ణ వేణి (సహ-దరఖాస్తుదారు) భర్త లేట్ మూల గోపి గౌడ్, ఇం.నెం. 6-57, రాయదుర్గ గోల్కొండ, ఖాల్సా గ్రామం, శేరిలింగంపల్లి మండలం, హైదరాబాద్- 500008. 2. లేట్ శ్రీ మూల గోపి గౌడ్ యొక్క చట్టబద్ధ వారసులు, ఇం.నెం. 6-57, రాయిదుర్గ గోల్కొండ, ఖాల్సా గ్రామం, శేరిలింగంపల్లి మండలం, హైదరాబాద్- 500008.
సర్/మేడమ్,
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(3)తో చదవబడుతూ సెక్షన్ 13(2) క్రింద నోటీసు.
చిరునామాదారు 1(ఎ) మరియు 1(బి) అయిన మీరు మా మెహిదీపట్నం-మారుతీ నగర్, హైదరాబాద్ బ్రాంచ్ నుండి మీరు పొందిన క్రింద తెలిపిన రుణ సదుపాయాలకు సంబంధించి బకాయిలు/ వాయిదా/ వడ్డీ తిరిగి చెల్లించుటలో విఫలమైనారు/ ఖాతాలు నిర్వహించుటలో సంతృప్తిగా లేనందున మరియు ఇన్‌కం రికగ్నీషన్ అండ్ ప్రుడెన్షియల్ అకౌంటింగ్ విధానాలను అనుసరించి, ఆర్‌బిఐ సూచనలను అనుసరించి **తేది: 29.10.2023**న మీ ఖాతా/లు నిరర్ధక **ఆస్తిగా** వర్గీకరించడమైనది. కావున **తేది: 31.07.2024** నాటికి మీ ఖాతా/లలో బకాయి మొత్తం **రూ.83,39,035.92 (రూపాయలు ఎనభై మూడు లక్షల ముప్పై తొమ్మిది వేల ముప్పై ఐదు మరియు పైసలు తొంభై రెండు మాత్రమే)**లను మీరు చెల్లించవలసి వున్నది. పైన తెలిపిన ఖాతా/లకు సంబంధించి మీలో నెం. 1(ఎ) & 1(బి) నుండి బ్యాంక్‌కు చెల్లించవల్సిన బకాయిల వివరములు క్రింది విధముగా ఉన్నవి.

| సదుపాయ రకము | ఖాతా నెంబర్ | ఎన్‌పిఎ తేది అనగా 31.07.2024 నాటికి రావలసిన బకాయి మొత్తం | 31.07.2024 వరకు లెక్కించని వడ్డీ | బ్యాంక్ ద్వారా ఖర్చు చేసిన చార్జీలు/ధరలు | 31.07.2024 నాటికి బకాయి మొత్తం |
|---|---|---|---|---|---|
| TLU18 | 554006680000057 | 79,52,640.70 | 2,04,793.22 | 1,81,602.00 | 83,39,035.92 |
| బకాయిల మొత్తం | | | | | 83,39,035.92 |

బ్యాంక్‌కు చెందిన బకాయి మొత్తం లేదా తిరిగి చెల్లించవలసిన బకాయిలను పొందుటకు **లేట్ శ్రీ మూల గోపి గౌడ్** వారు **తేది: 29.09.2016**న డాక్యుమెంట్స్‌ను అమలుపరిచినారు మరియు దిగువ తెలిపిన స్థిరాస్తిని తనఖా పెట్టుట ద్వారా సెక్యూరిటీ ఇంటరెస్ట్ కల్పించినారు.
**లేట్ శ్రీ మూల గోపి గౌడ్‌కి** చెందిన రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, రాయదుర్గ్ ఖాల్సా గ్రామం వద్ద ఉన్న 510 చ.గ.లు లేదా 426.36 చ.మీ.ల విస్తీర్ణము గల సర్వే నెం.12లోని ఇంటి నెం.6-56 మరియు 6-57 యావదాస్తి. ఎస్‌ఆర్‌ఓ శేరిలింగంపల్లి, గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ తేది: 17.07.2008 ప్రకారం **సరిహద్దులు: ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** ప్రభుత్వ స్కూల్, **తూర్పు:** సర్వే నెం.లు 10 & 11 (తోట), **పడమర:** సుధాకర్ గౌడ్ యొక్క ఇంటి నెం.6-58.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద సదరు రుణ మొత్తం తేది: 31.07.2024 నాటికి **రూ.83,39,035.92 (రూపాయలు ఎనభై మూడు లక్షల ముప్పై తొమ్మిది వేల ముప్పై ఐదు మరియు పైసలు తొంభై రెండు మాత్రమే)**లను ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా మీచే అమలు పరిచిన రుణ పత్రములలోని నియమ నిబంధనలను అనుసరించి ఒప్పంద రేటు వంతున తదుపరి వడ్డీ మరియు చార్జీలతో చెల్లించవల్సిందిగా మరియు మీ రుణ బాధ్యతలను తీర్చివేయవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది. విఫలమైనచో సదరు చట్టంలోని ఏవైనా లేదా అన్ని హక్కులను వినియోగించుకొనుట ద్వారా పైన తెలిపిన సెక్యూరిటీలను అమలు పరచుటకు మేము ముందుకు సాగెదము. ఈ నోటీసు స్వీకరణ తర్వాత సదరు చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం బ్యాంక్ వారి అనుమతి లేకుండా పైన తెలిపిన సెక్యూరిటీలపై ఎటువంటి లావాదేవీలు లేదా అమ్మకములు నిర్వహించుటకు మిమ్మల్ని నిషేధించుట/ నిరోధించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి SARFAESI లోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది.
మా గత SARFAESI చర్యలన్నింటిని ఉపసంహరించుకోవడమైనదని గమనించగలరు.
తేది: 20.08.2024, ప్రదేశము: హైదరాబాద్ — అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సంపాదకీయం

# ప్రకృతి విలయంపై కళ్లు తెరవాలి!

ఐదారేళ్ల కోసారి ప్రకృతి విలయం సృష్టిస్తోంది. చార్‌ధామ్ తరవాత వయనాడ్..ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో విలయం చూస్తుంటే...మనలో కించిత్ మార్పు కూడా కానరావడం లేదు. ప్రకృతి విధ్వంసంపై ఎవరూ మాట్లాడడం లేదు. ప్రజలు కూడా ఎందుకు ఇలా జరుగుతుందో అన్న బాధలేదు. ప్రకృతిని మరమంతా విధ్వంసం చేస్తున్నాం. చెరవులను వదలకుండా వెంటచర్లు వేశారు. నదీతీర ప్రాంతాలను ధ్వంసం చేశారు. అలాగే చెట్టూ చేమలను ధ్వంసం చేశాం. కొండలు గుట్టలు ధ్వంసం చేశాం. ఇవన్నీ మనం చేశామా అని చాలామంది ఆశ్చర్య పోవచ్చు. కానీ పచ్చి నిజమని ప్రకృతి మనలను పదేపదే హెచ్చరిస్తోంది. తన ప్రతాపం చూపుతోంది. ఆయినా మానం మారడం లేదు. తెలంగాణలో హైడ్రాతో ఇటీవల సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెరువులను ఆక్రమించిన వారి భరతం పడుతోంది. దీనిపైనా అక్కసు వెళ్లగక్కుతున్నారు. చెరువులను అక్రమించిన పేదలు మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర రెడ్డి, అక్బరుద్దీన్, కెటిఆర్ లాంటి వారి జోలికి వెళ్లవద్దని కోరుతున్నారు. ధనవంతులైన ప్రజలు మాత్రం చట్ట ప్రకారం ఇళ్లు కొనుగోళ్లు చేస్తూ ప్రభుత్వానికి పైసా కూడా తక్కువ కాకుండా పన్నుల కడుతున్నారు. ఈ క్రమంలో మనమంతా చెరువుల పునరుద్ధరణకు పూనుకోవాలి. ప్రకృతి విలయానికి కారణమవుతున్న ఇసుక దోపిడీని అరికట్టాలి. కొండలు గుట్టలు ధ్వంసం చేయడం ఆపాలి. చెట్లను, అడవులను నరకుండా చూడాలి. ఇదంతా కూడా ప్రజలే చేయాలి. వారే స్వయంగా రంగంలోకి దిగాలి. తమ వనరులను పేదలైన నాయకులు దోచుకోకుండా చూసుకోవాలి. లేకుంటే ప్రస్తుతం వయనాడ్, ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో జరుగుతన్న ప్రకృతి విలయం మరింత తీవ్రంగా ఉంటుంది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాలు వణికిపోతున్నాయి. కనివినీ ఎరుగని రీతిలో గత రెండు రోజులుగా వర్షాలు భయాందోళనకు గురి చేస్తున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాలు వర్షాలకు అతలాకుతలం అవవుతున్నాయి. జనజీవనం స్తంభించింది. కాలనీలకు కాలనీలే వరద నీటిలో చిక్కుకుపోతున్నాయి. తెలంగాణలోని ఖమ్మం జిల్లా, నిజామాబాద్ తదితర జిల్లాల్లో పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. నదులు, ఏరులు, వాగులన్నీ పొంగి పొర్లుతున్నాయి. దీంతో ఏ క్షణం ఏం జరుగుతుందో తెలియక జనం బిక్కు బిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావడం లేదు. కొన్ని ప్రాంతాల వాసులు పూర్తిగా పునరావాస కేంద్రాలకు చేరారు. సమయానికి ఆహారం, నీరు, నిద్ర అన్నీ కరువై అలమటిస్తున్నారు. ఊళ్లన్నీ చెరువులుగా మారాయి. చెరువులు తెగిపోయాయి. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో జలవిలయం ప్రకంపనలు సృష్టిస్తోంది. వరద నీటి ఉధృతితో పలు పట్టణాల్లోని కాలనీల్లోని పలు ఇళ్లు నీట మునిగాయి. ప్రజలు ఆకలి కేకలతో అల్లాడుతున్నారు. పలు ప్రాంతాలకు రాకపోకలు స్తంభించాయి. రైళ్లు రద్దు కావడంతోపాటు ఆర్టీసీ బస్సులను కూడా నిలిపివేశారు. ఇరు తెలుగు రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు పలుచోట్ల వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. విజయవాడ జలదిగ్బంధంలో ఉండిపోయింది. ఖమ్మం జిల్లా బాగా దెబ్బతింది. ఇప్పటికే ప్రాజెక్టులన్నీ నిండిపోయాయి. ఖమ్మం జిల్లాలో వాగులో పడి ఓ తండ్రీ కూతురు కొట్టుకు పోయారు. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. కేసముద్రం` ఇంటికన్నె మార్గంలోని రైల్వే ట్రాక్ పూర్తిగా ధ్వంసమైంది. కేసముద్రం రైల్వేస్టేషన్‌లో పలు రైళ్లను నిలిపివేశారు. ప్రయాణికులకు పోలీసులు అల్పాహారం, నీరు అందించారు. ఈ రైల్వే ట్రాక్ పూర్తిస్థాయిలో దెబ్బతింది. రైల్వే ట్రాక్ కింద ఉండే కంకర మొత్తం వరదకు కొట్టుకుపోయింది. దీంతో విజయవాడ`కాజీపేట మార్గంలో పలు రైళ్లు రాకపోకలు నిలిచిపోయాయి. అధికారులు 24 రైళ్లను నిలిపివేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే హెల్ప్ లైన్‌ను ఏర్పాటు చేసింది. రైల్వే అధికారులు కేసముద్రం` ఇంటికన్నె మార్గంలోని రైల్వే ట్రాక్‌ను పునరుద్ధరిస్తున్నారు. రైల్వేకు సంబంధించిన ట్రాక్‌లు కొట్టుకుపోవడంతో రైళ్ల రాకపోకలు తీవ్ర అంతరాయం కలిగింది. కాజీపేట, రాయనపాడులో ట్రాక్‌లు తెగిపోవడం రైళ్లు నిలిపివేశారు. 80 రైళ్లు రద్దు, మరో 48 రైళ్లను దారి మళ్లించారు. హైదరాబాద్ `విజయవాడ రూట్‌లోనే అత్యధిక రైళ్లు రద్దయ్యాయి. పలు ప్రాంతాలకు వెళ్లే రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. కుండపోత వర్షాలతో ఏపీ అతలాకుతలం అయింది. మరో 24 గంటల పాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. నాలుగు జిల్లాలకు రెడ్ అలర్ట్, మూడు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. గుంటూరు, ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది. బాపట్ల, కృష్ణా, ఏలూరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. తీరం వెంబడి 45 నుంచి 55 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. మరోవైపు, విజయవాడలోని సింగ్ నగర్ లో పరిస్థితి దారుణంగా ఉంది. వరద దాటే ప్రయత్నం చేసిన ఓ మహిళ నీటిని దాటుతూ గుండెపోటుతో మృతి చెందింది. మొత్తం జలమయం కావడంతో సింగ్ నగర్ లో జనజీవనం స్తంభించింది. సింహాద్రి, మచిలీపట్నం, గౌతమి, సంఘమిత్ర ఎక్స్‌ప్రెస్, గంగా`కావేరి, చార్మినార్, యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ నిలిచిపోయాయి. ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే హెల్ప్‌లైన్లు ఏర్పాటు చేసింది. వాయుగుండం తీరం దాటినప్పటికీ వర్షాలు వీడలేదు. తెలంగాణను శనివారం కూడా భారీ వర్షాలు అతలాకుతలం చేశాయి. ఏపీలో వర్షాలు కొద్దిగా తగ్గుముఖం పట్టినప్పటికీ గత రెండ్రోజులుగా కురిసిన వర్షాలతో వాగులు, వంకలు పరవళ్లు తొక్కుతున్నాయి. ఎన్టీఆర్ జిల్లా ఐతవరం వద్ద రోడ్డుపైకి వరద నీరు రావడంతో ప్రయాణాలకు తీవ్ర అంతరాయం ఏర్పడిరది. దాంతో, విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్లే ఆర్టీసీ బస్సులను అధికారులు నిలిపివేశారు. వరంగల్ వద్ద రైల్వే ట్రాక్ కొట్టుకుపోవడంతో ఇప్పటికే రైళ్లు నిలిచిపోయాయి. అటు రైళ్లలో వెళ్లే మార్గం లేక, ఇటు బస్సులు కూడా నడవక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రైవేటు బస్సులు, ఇతర వాహనాలు కూడా నిలిచిపోగా ఆర్టీసీ బస్సులు కూడా నిలిచిపోవడంతో ప్రయాణికులు విజయవాడ బస్టాండ్ లో ఇబ్బందులు పడుతున్నారు. ఈ నష్టం అంచనా ఎంతన్నది ఇప్పుడే చెప్పలేం. కొన్నిరోజులు పోతే నష్టం అంచనా వేయగలం. ఇలాంటి ప్రకృతి విపత్తుల మన వల్లనే అని మనం తెలుసుకోవాలి. జాగ్రత్తగా ఉండాలి. ప్రకృతి విధ్వంసాన్ని ఆపడానికి ఎవరికివారు ప్రయత్నం చేస్తే మంచిది.



# తెలంగాణ ఆత్మగౌరవానికి ఊపిరి పోసిన జమలాపురం కేశవరావు

పాలు చేపట్టి హైదరాబాద్ రాజ్య ప్రజల్లో చైతన్యాన్ని, ధైర్యాన్ని నింపిన మహోన్నతుడు కేశవరావు. అందుకే ఆయన్ను అందరూ తెలంగాణ 'సర్దార్'గా పిలుచుకుంటారు. తెలంగాణ కేసరిగా, 'దక్కన్ సర్దార్'గా బిరుదులందుకున్న జమలాపురం కేశవరావు తనదైన శైలిలో ఉద్యమాలు నడిపి కాంగ్రెస్‌కు, తెలుగు వారి ముఖ్యంగా తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ఊపిరి పోశారు. దక్కన్ సర్దార్‌గా, ఉక్కు మనిషిగా ప్రజలు పిలుచుకునే కేశవరావు

> **సర్దార్ కేశవరావు భాషారాష్ట్ర సిద్ధాంతానికి పూర్తిగా వ్యతిరేకి. తెలంగాణ అస్తిత్వాన్ని స్థిరీకరించాలని కోరుకున్నారు. కన్నడ, మరాఠీ భాషా ప్రాంతాలతో కలిసి పోయిన హైదరాబాద్ రాష్ట్రం అలాగే ఉండాలని వాంచించారు. అలాగే జమిందారి, జాగిర్దారీ వ్యవస్థలతో అతలాకుతలమైన తెలంగాణను విశాలాంధ్రలో కలిపినట్లయితే ఏమాత్రం మేలు జరగదని నొక్కి చెప్పారు. విద్యాపరంగా, సామాజిక, ఆర్థిక రంగాల్లో తెలంగాణను అభివృద్ధి చేయకుండా విశాలాంధ్ర ఏర్పాటు వల్ల స్థానికులపై స్థానికేతరుల అజమాయిషీ ఆరంభ మవుతుందని ముందుగానే ఊహించిన అనుభవశాలి ఆయన.**

## సెప్టెంబర్ 3...తెలంగాణ సర్దార్ జయంతి

నిజాం నిరంకుశ పాలనలో బానిసలుగా బతుకుతున్న వారి స్వేచ్ఛకోసం, తమ జీవితాన్ని త్యజించిన వారిలో 'సర్దార్ జమలాపురం కేశవరావు' ముందు వరుసలో నిలుస్తారు.. కట్టెదుట జరుగుతున్న అన్యాయాలకు చూస్తూ, సహిస్తూ ఉండలేక ప్రజల్లో ధైర్య సాహసాలను నూరి పోయడమే ఏకైక లక్ష్యంగా జీవితాంతం ముందుకు సాగారు. హైదరాబాద్ రాజ్యంలో కాంగ్రెస్ పార్టీకి జీవంపోసి, ప్రజా శ్రేయస్సు కోసం సర్వస్వం త్యాగం చేసిన నిబద్ధత కలిగిన నేత, త్యాగశీలి సర్దార్ జమలాపురం కేశవరావు. సత్యాగ్రహిగా, క్విట్ ఇండియా ఉద్యమ కార్యకర్తగా, ఆంధ్ర మహాసభ నిర్వాహకుడిగా, గ్రంథాలయోద్యమ నిర్మాతగా, ఆదివాసీ, దళిత జనోద్ధారకుడిగా, పత్రిక స్థాపకుడిగా ఇలా కొన్ని ఎన్నో కార్యకలా నిజాం సంస్థానంలో తూర్పు భాగాన ఉన్న ఖమ్మం (నాటి వరంగల్ జిల్లా)లోని ఎర్రుపాలెంలో 1908, సెప్టెంబర్ 3 న జమలాపురం వెంకట రామారావు, వెంకట నరసమ్మలకు తొలి సంతానంగా జన్మించారు. సంపన్న జమీందారీ వంశంలో పుట్టినా, నాటి దేశ రాజకీయాలు అతనిని తీవ్రంగా కలవర పరచాయి. ఎర్రుపాలెం లో ప్రాథమిక విద్య అనంతరం, హైదరా బాదులోని నిజాం కళాశాలలో ఉన్నత విద్యను అభ్యసించారు. వందేమాతరం గీతాలాపనను నిషేధించి నందుకు నిరసనగా, కళాశాల విద్యార్థులను కూడగట్టి, నిరసనోద్యమంలో కాలూనారు. గీతాన్ని ఆలాపించ నివ్వకపోతే తరగతులకు హాజరు కాబోమని హెచ్చరించారు. దీంతో చివరకు నిజాం పాలకవర్గం నిషేధాన్ని ఎత్తివేయక తప్పలేదు. ఈఘటన తర్వాత కేశవరావు ఆలోచనా పరిధి మరింత విస్తృతం అయింది. నిజాం పాలనలో కొనసాగుతున్న వెట్టి చాకిరితో అష్టకష్టాలకు గురవుతున్న ప్రజలను చూసిన కేశవరావు చలించి పోయారు. ప్రజలను విముక్తం చేయడానికి తెలంగాణ జిల్లాల్లో...ముఖ్యంగా వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో కేశవరావు కాలినడకన విస్తృతంగా పర్యటించారు. ఆ క్రమంలోనే భారత స్వాతంత్ర్యోద్యమం పట్ల, గాంధీ సిద్ధాంతాల పట్ల కేశవరావు ఆకర్షితుడయ్యారు. 1923లో రాజమండ్రిలో మొదటి సారి మహాత్మా గాంధీ ఉపన్యాసాన్ని విన్న కేశవరావు, 1930లో విజయవాడలో జరిగిన సభలో గాంధీ పరిచయంతో మరింత ఉత్తేజితుడైనారు. ఆంధ్రపితామహుడు మాడపాటి హనుమంతరావు ప్రారంభించిన గ్రంథాలయ ఉద్యమంను తెలంగాణలోని ప్రతి పల్లెలోనూ ప్రచారం గావించారు. వయోజన విద్యకై రాత్రి పాఠశాలలు నడపడంలో కేశవరావు కృషి చేశారు. అణగారిన వర్గాల్లో చైతన్యాన్ని నింపడానికి ప్రత్యేక శ్రద్ధను కనపరిచేవారు.1938లో దీపావళి సందర్భంగా ఆవిర్భవించిన 'హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్' స్థాపనలో కేశవరావు కీలకపాత్ర వహించి, దానికి మొదటి అధ్యక్షుడయ్యారు. 1938 సెప్టెంబర్ 24 మధ్యాహ్నం మధిరలో గోవింద రావు నానక్, జనార్ధనరావు దేశాయ్, రావి నారాయణరెడ్డిలతో కలిసి సత్యాగ్రహ దీక్షకు కేశవరావు సిద్ధమయ్యాడు. ఎట్టి పరిస్థితుల్లో సర్దార్‌ను దీక్ష చేయనివ్వొద్దని నిజాం ప్రభుత్వం అనుమతి నివ్వలేదు. మధిరలో అడుగడుగునా పోలీసులను మోహరించింది. అయినా భారీ సంఖ్యలో ప్రజలు దీక్ష వేదిక దగ్గరకు చేరుకున్నారు. అప్పుడే ఎవరూ ఉహించని విధంగా రైతు వేషంలో దీక్ష వేదిక దగ్గరకు వచ్చాడు కేశవరావు. వెంటనే మహాత్మా గాంధీకి జై, హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ జై అని దిక్కులు పెక్కటిల్లేలా నినాదించారు. అరెస్టు చేసి నిషేధాన్ని ఉల్లఘించి సత్యాగ్రహ దీక్ష చేశారంటూ కేశవరావుకు 18 నెలలు జైలు శిక్ష విధించారు. వరంగల్ జైలులో ఎనిమిది నెలల శిక్షను అనుభవించిన తర్వాత కేశవరావుతో సహా రాజకీయ ఖైదీలందరినీ నిజామాబాద్ జైలుకు తరలించారు. జైలు నుంచి విడుదలయ్యాక కూడా అదే పోరాట పంథాను కేశవరావు కొనసాగించారు. అంటరానితనం నిర్మూలించేందుకు, ఆదివాసీల అభివృద్ధికి కూడా ఉద్యమం చేశారు. 1942లో కాంగ్రెస్ పిలుపు మేరకు 'క్విట్ ఇండియా' ఉద్యమాన్ని తెలంగాణలో ఊరూరా ప్రచారం చేసే బాధ్యత వహించారు. 1946లో మెదక్ జిల్లా కందిలో కేశవరావు అధ్యక్షతన జరిగిన 13వ ఆంధ్ర మహాసభ సందర్భంగా నిర్వహించిన బ్రహ్మాండమైన ఊరేగింపు అందరినీ ఆకట్టుకుంది. 1947 ఆగస్టు 7న మధిరలో స్టేట్ కాంగ్రెస్ చేపట్టిన సత్యాగ్రహం మరువలేనిది. దానికి బాధ్యుడైన కేశవరావుకు ప్రభుత్వం రెండు సంవత్సరాలు కారాగార శిక్ష విధించింది. యావత్ భారత దేశం స్వేచ్ఛా వాయువులు పీల్చు కోవడానికి ఉవ్విళ్లూరుతున్న సందర్భంలో కేశవరావు వంటి నాయకులు నిర్బంధానికి గురికావడం ఒక విషాదం. నిజాం సంస్థానం భారత దేశములో విలీనమైన తరువాత, 1952లో కేశవరావు రాజ్యసభకు ఎన్నికయ్యారు.

## హైదరాబాద్‌పై పోలీసు చర్య

అనంతరం రాష్ట్రంలో జరుగుతున్న అకృత్యాలను తీవ్రంగా నిరసించిన మొట్టమొదటి కాంగ్రెస్ వ్యక్తి కేశవరావు. అప్పటి మిలిటరీ అధికారి నంజప్పను నిలదీసిన నిజమైన ప్రజానాయకుడు సర్దార్. కాంగ్రెస్ పార్టీలో ఉండి జాగీర్దార్లను, జమిందార్లను విమర్శించమంటే ఆనాడు నిజంగా ఒక సాహసమే. నంజప్ప నేతృత్వంలో మిలిటరీ వారు కమ్యూనిస్టుల ఏరివేత పేరిట జరిగిన హింసా కాండను, ముస్లిముల ఊచకోతను కేశవరావు ఖండించారు. ప్రజల పక్షాన నిలిచారు. ''మనం ఏ ప్రభుత్వాన్ని అయినా సరే అది రాష్ట్ర, జాతీయ ప్రభుత్వం, కాంగ్రెసు ప్రభుత్వం అయినా, కాంగ్రెసు కాని ప్రభుత్వం అయినా అమాయక ప్రజలపై అత్యాచారాలు జరపడాన్ని సహించబోము. నంజప్ప మన ప్రభుత్వంలో ఒక అధికారి మాత్రమే. యింకా స్పష్టంగా చెప్పాలంటే ఆయన మన ప్రజలకు సేవకుడు. ఆయన యధేచ్ఛగా ప్రవర్తించడానికి, మేము అనుమతించడానికి సిద్ధముగా లేము. ఆయన చేస్తున్న అకృత్యాలు నిజాం తొత్తులైన జాగీర్దార్లను, నాజీ హిట్లరును తలదన్నిన నిజాంను మరిపిస్తున్నది. నంజప్ప తెలంగాణ రక్షకుడిగా కాక, భక్షకుడిగా వచ్చినట్లు అనిపిస్తున్నది.'' అని డోర్నకల్లులో జరిగిన సభలో కేశవరావు ఎలుగెత్తి చాటారు.

## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా

ఉంటూ సభలు, సమావేశాలు జరిగినపుడు ఒక సామాన్య కార్యకర్త మాదిరిగా పందిళ్ళు వేయడానికి, కర్రలు కూడా నాటి నిరాడంబరతకు, పార్టీ పట్ల అంకితభావంకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచి, అంతలా పార్టీకి సేవ చేసిన ఆయనకు కాంగ్రెస్ అంతర్గత రాజకీయాల మూలంగా రావాల్సినంత పేరు, దొరకాల్సిన గౌరవం రాలేదు. చేపట్టిన ప్రతి ఉద్యమం లోనూ విజయాల్ని సాధించిన ఆయన స్వాతంత్ర్యానంతర కాలంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఆయనకు ద్రోహం చేశారు. ఆయన ఎదుగుదలను అడ్డుకున్నారు. ఎన్నికల్లో ఓటమి చెందేలా పరిస్థితులు కల్పించారు.

జైలు జీవితం, ఉద్యమ సమయంలో భోజనం లేకపోవడం, పార్టీలోని నాయకులు చేసిన మోసం, కలగలిసి తీవ్ర మానసిక ఒత్తిడికి గురి అయిన కేశవరావు1953, మార్చి 29న తన 46వ ఏట మరణించారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

# భారీ నుంచి అతి భారీ వర్షాలు

## విదర్భకు ఐఎండీ రెడ్ అలర్ట్ జారీ

**న్యూఢిల్లీ:**



కనివినీ ఎరుగని రీతిలో గత రెండు రోజులుగా వర్షాలు భయాందోళనకు గురి చేస్తున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాలు వర్షాలకు అతలాకుతలం అవవుతున్నాయి. జనజీవనం స్తంభించింది. కాలనీలకు కాలనీలే వరద నీటిలో చిక్కుకుపోతున్నాయి. తెలంగాణలోని ఖమ్మం జిల్లా, నిజామాబాద్ తదితర జిల్లాల్లో పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. నదులు, ఏరులు, వాగులన్నీ పొంగి పొర్లుతున్నాయి. దీంతో ఏ క్షణం ఏం జరుగుతుందో తెలియక జనం బిక్కు బిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావడం లేదు. కొన్ని ప్రాంతాల వాసులు పూర్తిగా పునరావాస కేంద్రాలకు చేరారు. సమయానికి ఆహారం, నీరు, నిద్ర అన్నీ కరువై అలమటిస్తున్నారు. ఈ తరుణంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని ఐఎండీ హెచ్చరించింది. బంగాళాఖాతంలో అల్పపీడనంతో దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. రేపు కూడా మహారాష్ట్రలోని విదర్భలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ హెచ్చరించింది. ఈ క్రమంలోనే విదర్భకు ఐఎండీ రెడ్ అలర్ట్ జారీ చేసింది. వెస్ట్ మధ్యప్రదేశ్, మరాఠవాడ, తెలంగాణ, గుజరాత్ అస్సాం మేఘాలయలో భారీ వర్షాలు కురవనున్నాయని తెలిపింది. వెస్ట్ మధ్యప్రదేశ్, మరాఠవాడ, తెలంగాణ , గుజరాత్, అస్సాం, మేఘాలయకు ఐఎండీ ఆరంజ్ అలర్ట్ జారీ చేసింది.

# 317జీవో బాధిత ఉద్యోగులను సొంత జిల్లాకు పంపాలి

అర్ధరాత్రి ఆఘ మేఘాల మీద గత ప్రభుత్వం 317 జీవో అమలు చేస్తూ ఉద్యోగులను సొంత జిల్లాకు కాకుండ పక్క జిల్లాకు పంపడం జరిగింది. ఇది పూర్తిగా అసంబద్ధం. స్థానికతను కోల్పోవడం వల్ల పేరెంట్స్ పిల్లలను వదిలి పెట్టి రోజూ వందల కిలోమీటర్ల దూరం ప్రయాణం చేస్తూ విధులను నిర్వర్తించడం కష్టం అవుతుంది. ఇది పూర్తిగా ఉద్యోగుందరికీ వ్యతిరేకంగా తీసుకొచ్చిన చీకటి జీవో. దీని ద్వారా లాభ నష్టాలపై అలోచన లేకుండా పక్క జిల్లాలోకి బలవంతంగా నెట్టి వేయబడి సొంత జిల్లాకు దూరంగ ఉండాల్సిన పరిస్థితి ఉద్యోగులది. ఈ జీవో రద్దు చేయాలి అని నిరసనలు తెలియజేసిన ఫలితం శూన్యం. ఉద్యోగులకూ ఆనాడు ప్రతి పక్ష పార్టీలు సంఘీభావం తెలిపి మద్దతుగా నిలిచాయి.

ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం ఉద్యోగులకు అనుకూలంగా ఉంది. గత ప్రభుత్వాలు చేసిన తప్పిదాలను దృష్టిలో పెట్టుకొని సమస్యలనూ పరిష్కరిస్తూ ఉన్నది. గౌరవ ముఖ్యమంత్రి గారూ విద్యా శాఖను ప్రక్షాలన చేస్తున్నారు. బదిలీలు పదోన్నతులు పారదర్శకంగా జరిపారు.

అదే విధంగా 317జీవో బాధిత ఉద్యోగులను సొంత జిల్లాకు తొందరగా పంపాలని ప్రధానమైన డిమాండ్ చేస్తున్నారు.

ఈ సమస్య పైన మంత్రివర్గ ఉపసంఘం సమీక్షలు చేస్తూ దాదాపుగా సమస్య పరిష్కారం కోసం కసరత్తు చేస్తుంది. కానీ ఇంకా పెండింగ్ లో పెట్టకుండా ప్రభుత్వానికి ఉపసంఘం తుది నిర్ణయం తెలియజేస్తే బాగుంటుంది. ఈ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్న ఉపాధ్యాయ ఉద్యోగ వర్గాలు భారీ ఊరట కలుగుతుంది. కాబట్టి అతి తొందరగా ఈ సమస్య కు ముగింపు పలికి 317 బాధిత ఉద్యోగులను ఉద్యోగులను వెనక్కి పంపాలి. వారికి ఉప శమనం కలిగించాలి

**యాడవరం చంద్ర కాంత్ గౌడ్**
**సిద్దిపేట, 9441762105**



(ఆధ్యాత్మిక చింతన)

# ప్రతిరోజు 3.5 లక్షల లడ్డూల విక్రయం

**శ్రీవారి భక్తులకు ఎక్కడా ఇబ్బంది కలదం లేదు: ఇవో**

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ప్రతి భక్తుడికి తగినన్ని లడ్డూలు అందిస్తామని టీటీడీ ఈవో జె. శ్యామలరావు చెప్పారు. టీటీడీ ప్రతిరోజు 3.5 లక్షల లడ్డూలను భక్తులకు విక్రయిస్తున్నదని, ఇందులో 2.5 లక్షల లడ్డూలు మాత్రమే భక్తులకు చేరుతున్నాయని, మిగిలిన లక్ష లడ్డూలు దర్శనం టోకెన్లు లేనివారు కొనుగోలు చేస్తున్నారని తెలియజేశారు. తిరుమల శ్రీవారి దర్శనానికి విచ్చేసే భక్తులకు ఒక ఉచిత లడ్డూతో పాటు, తగినన్ని రూ.50/` లడ్డూ ప్రసాదాలు అందించడమే టీటీడీ లక్ష్యం అన్నారు. స్వామివారిని దర్శించుకోకుండా లడ్డూల కొరకు నేరుగా లడ్డూ కౌంటర్లకు వెళ్ళే భక్తులకు ఆధార్ కార్డు ద్వారా రోజువారి రెండు లడ్డూలు ఇవ్వనున్నట్లు తెలిపారు.కొందరు దళారులు లడ్డూలను భారీ మొత్తంలో కొనుగోలు చేసి, బయట ప్రాంతాలలో అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు టీటీడీ విచారణలో తెలిసిందన్నారు. అదేవిధంగా బయట పట్టణ ప్రాంతాల్లో పెళ్లిళ్లు, ఇతర కార్యక్రమాల్లో శ్రీవారి లడ్డూ ప్రసాదాలు పంచుతున్నట్లు మా దృష్టికి వచ్చిందన్నారు. టీటీడీ అనుబంధ ఆలయాలు, సమాచార కేంద్రాలలో కూడా శ్రీవారి లడ్డూ ప్రసాదాలను టీటీడీ విక్రయిస్తోందన్నారు. తిరుమలతో పాటు ఇతర ప్రాంతాలలో ఉన్న శ్రీవారి భక్తులకు కూడా లడ్డూ ప్రసాదాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామ న్నారు. తద్వారా భక్తులు దళారుల బారిన పడకుండా ఉండడానికి వీలవుతుందన్నారు.



## ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

**-కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2 నినాదం న్యూస్:**
ప్రజావాణి కార్యక్రమం ద్వారా వచ్చిన ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కారించాలని, ప్రజావాణి కి 71 దరఖాస్తులు వచ్చాయని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. సోమవారం కలెక్టరెట్ సమావేశం హాలు నందు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు ద్వారా స్వీకరించిన ప్రజా సమస్యలను త్వరగా పరిష్కారం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన 71 మంది ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 71 అర్జీలు రాగా భూ సమస్యలు 59, పింఛన్లు 02, ఇతరములు 10 వచ్చాయని కలెక్టర్ తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు ఆర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ఆర్డిఓ వాసుచంద్ర, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## కె.ఎస్ రత్నంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వడ్ల నందు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2 నినాదం న్యూస్:**
శంకర్పల్లి డిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి హాజరై, బిజెపి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నంకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్, సీనియర్ నాయకులు కేపీ రాజు, వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు. ఉన్నారు.



## ఉత్తమ పంచాయతీ కార్యదర్శికి ఘన సన్మానం



**కొడంగల్, నినాదం న్యూస్ :**
ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా ఇటీవల ఆగస్టు 15న కలెక్టర్ కార్యాలయంలో పురస్కారం అందుకున్న కొడంగల్ పట్టణవాసి కె.కొండన్నను సోమవారం కొడంగల్ పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం మిఠాయిలు తినిపించుకున్నారు. ఈసందర్భంగా కొండన్నను అందరూ అభినందించారు.మరిన్ని అవార్డులు అందుకోవాలని, ఉన్నత స్థానం పొందాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ జి.రమేష్ బాబు, ఉపాధ్యాయులు పి.వెంకటప్ప,అంబేద్కర్ సంఘం నాయకులు జగన్మోహన్,పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, ఉదయ్ కుమార్, ప్యాలమద్దీ మాజీ సర్పంచ్ పైముద్దీన్, భీమన్న, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

**- పిఎసిఎస్ చైర్మన్ కటకం శివకుమార్ గుప్తా**



**కొడంగల్ (నినాదం న్యూస్):**
శ్రావణ మాసం చివరి రోజు సోమవారం అమావాస్య పురస్కరించుకొని కొడంగల్ బస్టాండ్ ఆవరణలో మధ్యాహ్నం ఒంటిగంటకు వికారాబాద్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు,పిఎసిఎస్ చైర్మన్ కటకం శివకుమార్ గుప్తా ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి అమావాస్య రోజున ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కొడంగల్ బస్టాండ్ ఆవరణలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో కోడంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా తో పాటు కోడంగల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష కార్యదర్శులు మరియు సభ్యులు కొత్త ఎల్లయ్య గుప్తా , పూరి శేఖర్ గుప్త , మైలారం నారాయణ గుప్తా , అన్నారం మురళీకృష్ణ గుప్తా కోకోళ్ల చంద్రశేఖర్ గుప్తా మరియు సాయిరాం భజన మండలి భక్తులు శ్రీనివాస్, రవికుమార్ తదితర సాయిరాం భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కొంపల్లి వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన ఎంపీ ఈటెల రాజేందర్

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 2 (నినాదం న్యూస్) :**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కొంపల్లిలో వరదల వల్ల మునిగిన ప్రాంతాలలో వరద నీటి వల్ల ఇబ్బంది పడుతున్న పలు కాలనీలను మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ సమస్యలు, సిసి రోడ్ల సమస్యలు, పైప్ లైన్ల సమస్యలపై ఆరా తీశారు. అనంతరం పార్లమెంట్ సభ్యులు స్థానిక అధికారులతో మాట్లాడి వరదల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను శాశ్వత ప్రాతిపదికన పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈటల రాజేంద్రతో పాటు కౌన్సిలర్ రాజిరెడ్డి, పలువురు బీజేపీ నాయకులు, కాలనీ, అపార్ట్మెంట్ల సంక్షేమ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# కన్మాన్కుంట కనుమరుగు.. బిమెట్ కాని గూడ వెళ్లే రహదారి మాయం

- సంవత్సరాలుగా అధికారులకు వినతి పత్రాలు అందించిన ప్రయోజనం శూన్యం
- పిఎసిఎస్ డైరెక్టర్ పర్స శ్రీనివాస్ యాదవ్





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 2 (నినాదం న్యూస్) :**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ ఉషా ముళ్లపూడి ఆసుపత్రి ఎదురుగా ఉన్న కన్మాన్ కుంట అక్రమ నిర్మాణాల కారణంగా కనుమరుగైందని మెట్ కానీ గూడకు వెళ్లే రహదారి సైతం మాయమైందని పిఎసిఎస్ డైరెక్టర్ పర్సనల్ శ్రీనివాస్ యాదవ్ ప్రకటనలో తెలిపారు. దశాబ్దాల కాలంగా ఈ ప్రాంతంలోని వర్షపు నీటితో నిండి పశు వుల దాహార్తి తీర్చుటకు, బట్టలు ఉతుకుటకు ఎంతగానో దోహదపడే ఈ కుంట నేడు ఆక్రమణలకు గురై కనీస రహదారి లేకుండా మాయమైపోవడాన్ని గత రెండు సంవత్సరాలుగా మున్సిపల్ అధికారులు రెవెన్యూ అధికారులకు ఎన్నో పర్యాయాలు ఫిర్యాదులు చేసి వినతిపత్రాల అందించిన ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మెట్టు కాని గూడ, ఆదర్శనగర్, హెచ్ఏ ల్ కాలనీల ద్వారా వరద నీరు కర్మాన్ కుంటలో చేరి ఈ ప్రాంత వాసులకు భూగర్భ జలాలు పెరుగుటకు ఎంతగానో దోహదపడేది అన్నారు. ప్రస్తుతం కన్మాన్ కుంట ద్వారా వచ్చినా నీరు బయటికి పోవడానికి ప్రభుత్వము ఏర్పాటు చేసిన తూమును సైతం మూసివేయడం వలన కర్మాన్ కుంటలో నిండిన నీరు బయటికి పోకుండా మెట్ కాని గూడ ప్రాంతానికి వెళ్లే రహదారి పూర్తిగా మూసి వేయడం జరుగుతుంది. పాలకులు అధికారులు ఇప్పటికైనా కర్మానుకుంట ఆక్రమణలను నివారించి కుంటలో చేరిన మురుగునీరు వర్షపు నీటిని బయటకు పంపించుటకు, మెట్ కాని గూడ ప్రాంతానికి వెళ్లే వారికి కావలసిన రహదారిని శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయాలని అందుకు సత్వర చర్యలు తీసుకోవాలని పరస శ్రీనివాస్ యాదవ్ అధికారులను కోరుతున్నారు. లేనిపక్షంలో హైడ్రా కమీషనర్ కు కర్మానుకుంట ఆక్రమణపై సమగ్రమైన సమాచారాన్ని అందించి కుంటను కాపాడుటకు చర్యలు తీసుకోవాలని కోరుతామని ఈ సందర్భంగా ప్రకటనలో వివరించారు.

# ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

- సంక్షేమ పథకాల పితామహుడు వైస్సార్
- నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి
- వైయస్సార్ స్మరణలో కాంగ్రెస్ నాయకులు
- ప్రజాక్షేత్రంలో పాదయాత్రకు ఆద్యుడు
- నిజమైన ప్రజా నాయకులకు ఒరవడి



**కోల్చారం సెప్టెంబర్ 2( నినాదం న్యూస్):**
సంక్షేమ పథకాల పితామహుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. సోమవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కేంద్రమైన కొల్చారం లో ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అవుల రాజిరెడ్డి, జిల్లా పార్టీ నాయకులు ఆంజనేయులు గౌడ్, టి పి సి సి రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, మహిళా పార్టీ జిల్లా నాయకులు సుహాసిని రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని చిన్న ఘనపూర్, రాంపూర్ గ్రామాలలో గల వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, కొబ్బరికాయలు కొట్టి నివాళులర్పించారు. అనంతరం రాంపూర్ లో ఏర్పాటుచేసిన ప్రజా వేదికపై పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. ఆవుల రాజు రెడ్డి, ఆంజనేయులు గౌడ్, రవీందర్ రెడ్డి, సుహాసిని రెడ్డి మాట్లాడుతూ ఉచిత కరెంటు, కరెంటు బకాయిల మాఫీ, పంట రుణమాఫీ, ఫీజు రియంబర్స్మెంట్, 108, 104 అంబులెన్స్ సేవలు, పేదలకు ఆరోగ్య శ్రీ పథకం, ఉచిత భూ పంపిణీ కార్యక్రమం వంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ప్రత్యక్షంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలు, పేదలు, రైతులకు లబ్ధి చేకూర్చారన్నారు. రాజకీయ కోణంలో కాకుండా ప్రజల అవసరాలు తెలుసుకునేందుకు ప్రజాక్షేత్రంలో మొట్టమొదటిసారి పాదయాత్ర చేసిన మహనీయుడు అన్నారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా వైయస్సార్ ను ప్రజలు గుండెల్లో పెట్టుకొని పూజిస్తున్నారన్నారు ఈ ఘనత ఒక వైఎస్ఆర్ కే చెల్లుతుంది అన్నారు. నేటి ప్రజా నాయకులు వైయస్సార్ ను ఆదర్శంగా తీసుకొని పనిచేయాలన్నారు. ఆవుల రాజు రెడ్డి మాట్లాడుతూ తనకు వైయస్సార్ జీవితమే స్ఫూర్తి అన్నారు. ఆయన అడుగుజాడల్లోనే నడుచుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి, ట్రెజరర్ మధుసూదన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సావిత్రి రెడ్డి, నాయకులు , వెంకట్ గౌడ్, రాంరెడ్డి, యేల్లు గారి శ్రీనివాస్ రెడ్డి, గడ్డమీది నర్సింలు, ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఘాటును సుందరీకించి విస్తరింప చేయాలి

**-డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డికి వినతి**



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 2 (నినాదం న్యూస్):**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 గాజులరామారం డివిజన్ దేవేందర్ నగర్ లోని బతుకమ్మ బండ లో ఉన్న బతుకమ్మ ఘాటును సుందరి కరణ చేసి పనులను విస్తరింప చేయాలని గాజులరామారం డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డికి కాలనీ అధ్యక్షులు చెట్ల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి శివప్ప లు సోమవారం ఆయన కార్యాలయంలో కలసి వినతి పత్రం అందజేశారు. అనంతరం గుర్తు తెలియని వ్యక్తులు రాత్రికి రాత్రి బతుకమ్మ ఘాటులో మట్టిని నింపుతూన్నారని. అందులో సీ ,సీ రోడ్లు,ప్లాట్ ఫామ్, రెస్ట్ రూములు ఏర్పాటు చేయాలని కోరారు.

# కాలనీలలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్
- భారీ వర్షాలు, చర్యలపై మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 2 (నినాదం న్యూస్):**
కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్లైన కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్ల ఉప కమిషనర్లు నర్సింహా, మల్లా రెడ్డిలు, వివిధ విభాగాల అధికారులతో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు ఇబ్బందులు పడకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్లలోని కాలనీలలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా అధికారులు సమన్వయంతో పనిచేసి వర్షపు నీటి ప్రభావాన్ని తగ్గించాలన్నారు. ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా దోమల నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. నీరు నిల్వ ఉండకుండా ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు ఈదురు గాలులకు కూలిన చెట్లను ఎప్పటికప్పుడు తొలగిస్తూ శిదిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉన్న వారిని ఖాళీ చేయించాలన్నారు. వర్షాలతో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా విద్యుత్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో ఇంజనీరింగ్ ఈఈలు కిష్టప్ప, లక్ష్మీ గణేష్, డిఈలు రూపాదేవి, పాపమ్మ, ఏఈ మల్లారెడ్డి, రవీందర్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రూ.25 వేల ఆర్థిక సహాయం అందించిన విఆర్ అంజయ్య



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2 నినాదం న్యూస్:**
వికారాబాద్ జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు విఆర్ అంజయ్య శ్రీ సాయి కృష్ణ స్టోన్ వడ్డెర కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ తరపున పేద బీసీ విద్యార్థులకు ప్రభుత్వ బీసీ కళాశాల బాలికల వసతిగృహంకు 25 వేల రూపాయల నగదు చెక్కు ద్వారా ఇవ్వడం జరిగింది, ఈ రూపాయలతో టీవీ తీసుకోవాలని నిర్ణయించడం జరుగుతుందని తెలిపారు, ఈ యొక్క చెక్కును జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి కే ఉపేందర్ కు అందించడం జరిగింది, పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని సహకారాలు అందించిన దాతలు వడ్డెర సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు విఆర్ అంజయ్యను జిల్లా కలెక్టర్ అభినందించారు, బీసీ సంక్షేమ శాఖ తరపున వసతి గృహ బాలికల సమక్షంలో వీఆర్ అంజయ్యకు ధన్యవాదాలు తెలుపుతూ సన్మానించారు.

# రిపోర్టర్ పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 2 (నినాదం న్యూస్) :**
తన వృత్తిలో భాగంగా ఫీల్డ్ విజిట్ కు వెళ్లి చెరువు ఫోటోలు తీసుకుంటున్న దిశ దినపత్రిక శేరిలింగంపల్లి ఇంచార్జీ భూమేష్ పై హాఫీజ్ పేట్ ఈర్ల చెరువులోని సీతారామాంజనేయ ఫ్లోర్ మిల్ యజమాని సునీల్, అశోక్ అతని అనుచరులు, ఫ్లోర్ మిల్ సిబ్బంది దాదాపు 15 మంది దాడికి తెగబడ్డారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో చెరువులోకి ఎంత మేర నీరు చేరింది తెలుసుకునేందుకు గాను క్షేత్రస్థాయిలో వెళ్లి ఈర్ల చెరువు ఫోటోలు తీసుకుంటున్న దిశ జర్నలిస్ట్ భూమేష్ పై సీతారామాంజనేయ ఫ్లోర్ మిల్ యజమాని సునీల్, అతని డ్రైవర్ అశోక్ తో పాటు ఇతర సిబ్బంది భూమేష్ ను అడ్డుకుని ఫోటోలు ఎందుకు తీస్తున్నారు అంటూ దాడికి తెగబడ్డారు. ఈర్ల చెరువు ఫోటోస్ తీసుకుంటున్న అతన్ని అడ్డుకుని దాడి చేశారు. దీంతో భూమేష్ చేతికి గాయాలు అయ్యాయి. ఈ క్రమంలో ఫోన్ లాకున్న ఫ్లోర్ మిల్ యజమాని సునీల్, అశోక్ లు అందులో ఉన్న ఫోటోస్, వీడియోస్ డిలీట్ చేశారు. ఏ మీడియా ఆయితే ఏంటని, హైడ్రా ఏం చేస్తుంది అంటూ ర్యాష్ గా మాట్లాడుతూ దాడికి తెగబడ్డారు. ఈ ఘటనకు సంబంధించి శేరిలింగంపల్లి టీయూడబ్ల్యూజే అధ్యక్షులు కొండ విజయ్ కుమార్, ఉపాధ్యక్ష్యుడు ప్రణయ్, కోశాధికారి వరుణ్, నరేష్, సీపీఎం నాయకులు కొంగరి కృష్ణ, సీపీఐ నాయకులు పర్వతాలు, రామకృష్ణ, చందూ యాదవ్, బీఆర్ ఎస్ నాయకుడు ప్రశాంత్, జర్నలిస్టులు ప్రవీణ్, షఫీ, విజయ్, శశీ, గోవర్ధన్ రెడ్డి, నర్సింహ్మా, రాజేష్, జయరాం, తదితరులు పోలీసు స్టేషన్ కు వచ్చి బాధితుడు భూమేష్ తో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## శేరిలింగంపల్లి నాయనమ్మ కుంట చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ



**మాదాపూర్, ( నినాదం న్యూస్):**
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ కోరారు..తుపాను కారణంగా అవసరమైతే తప్ప ప్రజలు బయటకి రావొద్దని సూచించారు. రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మియాపూర్ డివిజన్ పరిధిలోని లక్ష్మీనగర్ కాలనీలో నాయనమ్మ చెరువు ఔట్లెట్ స్థితిగతులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ఆయన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నాయనమ్మ కుంట చెరువు నుండి అలుగు పారుతున్నందున చెరువు దిగువన కాలనీలు, లొతట్టు ప్రాంతాలు ముంపుకు గురి కాకుండా ఇరిగేషన్ అధికారులు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, స్వీయ జాగ్రత్తలు పాటించాలని అయన సూచించారు. ఎలక్ట్రికల్, రోడ్డు, డ్రైనేజీ, మంచినీటి వంటి సమస్యలు ఎదురైన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలన్నారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలపై అధికారులు దృష్టి పెట్టాలని, మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్స్, డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయినేనీ చంద్రకాంత్ రావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి

- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 2 (నినాదం న్యూస్) :**
ఉస్మాన్ నగర్ లోని లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ శశాంక సంబంధిత అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ శశాంక ఉస్మాన్ నగర్ లోని లోతట్టు ప్రాంతాలన్నీ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ఉస్మాన్ నగర్ లో లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజలను తక్షణమే అక్కడి నుండి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, మంచి నీటి వనరులైన ట్యాంకులు కలుషితం కాకుండా తగు చర్యలు తీసుకోవడంతో పాటు, వారికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా మెడికల్ క్యాంపును నిర్వహించి అంటూ వ్యాధులు ప్రబల కుండా బ్లీచింగ్ పౌడర్, క్లోరినేషన్ లను చేపట్టాలని తెలిపారు. వైద్య బృందాలు అప్రమత్తమై, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో తగు మందులను సిద్ధంగా ఉంచాలని వైద్యధికారికి ఆదేశించారు. అనంతరం బాలాపూర్ గణేషుని యొక్క ఊరేగింపు జరిగే మార్గాన్ని, అందుకోసం చేపడుతున్న ఏర్పాట్లను పర్యవేక్షించి అక్కడ జరిగే సిసి రోడ్డు పనులను పరిశీలించారు. పనులను 2 నుండి 3 రోజుల్లోగా పూర్తి చేసి వీధి దీపాలను ఏర్పాటు చేయుటకు, శానిటేషన్ నిర్వహించాలని సూచించడం జరిగింది. కలెక్టర్ వెంట మహేశ్వరం ఎసిపి లక్ష్మీకాంత్ రెడ్డి, జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఇరిగేషన్ ఎఈ మున్సిపల్ సిబ్బంది సంబంధిత అధికారులు ఉన్నారు.

## గిరిజన ఆణిముత్యాన్ని కోల్పోయాం



**కారేపల్లి, సెప్టెంబర్ 02 (నినాదం న్యూస్):**
తండ్రి కూతురుల మరణంతో గంగారం తండా శోకసంద్రమైంది. గిరిజన బంజారా ఆణిముత్యం,మారుమూల గ్రామం గంగారం తండా గల్లీ నుంచి ఢిల్లీ స్థాయిలో ఎదిగిన డాక్టర్ అశ్విని శాస్త్రవేత్తను కోల్పోయామని గంగారం తండా వాసులు కన్నీటి పర్వతమయ్యారు. కారేపల్లి మండల పరిధిలోని గంగారం తండ గ్రామానికి చెందిన తండ్రి కూతురైన నునావత్ మోతిలాల్, నునావత్ అశ్విని వరద ప్రవాహంలో కొట్టుకుపోయి మృతి చెందడంతో వారి భౌతికదేహానికి సోమవారం వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే రాందాస్ నాయక్, లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్, వివిధ పార్టీల నాయకులు, అధికారులు ఘన నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. తండ్రి కూతుర్ల శవయాత్రలో వివిధ పార్టీల నాయకులు, అధికారులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ నిజాయితీ



**కారేపల్లి, సెప్టెంబర్ 02 (నినాదం న్యూస్):**
కారేపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ జావిద్ తన నిజాయితీని చాటుకున్నాడు. టేకులపల్లి నివాసుడైన రాజు తన మొబైల్ ఫోన్ ను ఆటో అడ్డా దగ్గర మర్చిపోవడంతో ఆటో డ్రైవర్ జావిద్ మొబైల్ ఫోన్ ను బాధిత వ్యక్తికి అప్పజెప్పాడు. దాంతో కారేపల్లి బస్టాండ్ సెంటర్లో పలు షాపుల యజమానులు, తోటి ఆటో డ్రైవర్లు, ప్రయాణికులు నిజాయితీని చాటుకున్న ఆటో డ్రైవర్ జావిద్ కు అభినందనలు తెలియజేశారు..
ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను అడ్డగింత

## పోలీసుల నడుమ తోపులాట



**కారేపల్లి సెప్టెంబర్ 02 (నినాదం న్యూస్):**
మండల పరిధిలోని గంగారం తండాకు చెందిన నునావత్ మోతిలాల్, అశ్విని మృతదేహాలను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సోమవారం సందర్శించడానికి వచ్చారు. ఆ సమయంలో బాధిత కుటుంబ సభ్యుడు నునావత్ కిరణ్, మరి కొంతమంది గ్రామస్తులు ఎమ్మెల్యేను అడ్డుకున్నారు. రాష్ట్రానికి పేరు ప్రాఖ్యాతలు తెచ్చిన సైన్ టిస్ట్ అశ్విని, తండ్రి మోతిలాల్ మరణించిన ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేక పరామర్శించడానికి రాలేదన్నారు. జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్న పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేను గ్రామస్తులు ప్రశ్నించే సమయంలో పోలీసులు అడ్డుకోవడంతో కొద్దిసేపు తోపులాట జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వాళ్లు బాధలో ఉన్నారని వాళ్లు అనేవాళ్ళు, మనం పడే వాళ్ళమని అన్నారు..

## బైక్ దొంగ అరెస్ట్



**హైదరాబాద్, సెప్టెంబర్ 02 (నినాదం న్యూస్):**
మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వరస చోరీలకు పాల్పడుతున్న వ్యక్తులని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. మియాపూర్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మియాపూర్ హాఫీజ్ పేటలో నివాసం ఉంటున్న షేక్ హబు తలిబ్ వరస దొంగతనలకు పాల్పడుతూ పోలీసులకు కంటి మీద కునుకు లేకుండా చేశాడు. ఐదుగురు వ్యక్తులతో ముఠాగా ఏర్పడి పార్కింగ్ చేసిన బైకులను చోరీలకు పాల్పడుతున్నాడు. వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తున్నాడు. మియాపూర్ మెట్రో స్టేషన్ వద్ద పార్కింగ్ చేసిన బైకులు చోరీ చేసి విక్రయించి వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తూన్నట్లు తెలిపారు. పార్కింగ్ చేసే బైకులకు తాళం వేసుకోవడం జిపిఎస్ ట్రాకర్ పెట్టుకుంటే చోరీ చేసిన బైకులు త్వరగా పట్టుకునేందుకు అవకాశం ఉంటుందని సూచించారు. 15 లక్షలు విలువచేసే 16 ద్విచక్ర వాహనాలు 12 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వివిధ కేసుల్లో నిందితుడిగా ఉన్న అబ్దుల్ తలీప్ తో పాటు మరో ఐదు మందిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు ఇన్స్పెక్టర్ చెప్పారు.

## అరుణోదయకాలనీలో దొంగల బీభత్సం
### -సీసీ కెమెరాలు పగులగొట్టి బంగారం, నగదు చోరీ

**జవహర్ నగర్, సెప్టెంబర్ 2:నినాదం న్యూస్:**



అరుణోదయకాలనీలో దొంగలు బీభత్సం సృష్టించారు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీ స్టేషన్ పరిధి అరుణోదయ కాలనీలో చోటుచేసుకుంది. డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం... అరుణోదయకాలనీలో ఆంజనేయులు కుటుంబసభ్యులతో కలిసి నివాసముంటున్నాడు. ఇటీవల కుమారుడికి వివాహం చేశాడు. ఆంజనేయులుకు సైనిక్ పూరి లో మరో ఇల్లు ఉండటంతో ఆదివారం కుటుంబసభ్యులతో కలిసి అక్కడికి వెళ్ళారు. సోమవారం ఉదయం ఇంటికి వచ్చి చూడగా ఇంటి తలుపులు పగులగొట్టి కనిపించాయి. ఇంట్లోకి వెళ్ళి చూడగా బీరువలోని నాలుగు తులాల బంగారం, రూ. 50వేల నగదును దొంగలు ఎత్తుకెళ్ళినట్లు గుర్తించారు. సీసీ పుటేజీ, హార్డ్ డిస్క్ ను దొంగలు పగులగొట్టి వెంట తీసుకెళ్ళారు. వెంటనే కుటుంబసభ్యులు జవహర్ నగర్ పోలీసులకు సమాచారంఅందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వేలిముద్రలు సేకరించి పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

- భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం న్యూస్):**
ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. సోమవారం ఐడిఓసీ కార్యాలయంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై రెవెన్యూ, పోలీస్, పంచాయతి రాజ్, అగ్నిమాపక, విద్యుత్, మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీ చర్యలు తీసుకావాలని అన్నారు. అన్ని గణేష్ మండపాలను తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు. వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ముందస్తుగా గణేష్ మండలి నిర్వాహకులు పూర్తి వివరాలు అందించాలని, ఇది ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, మండల స్థాయిలో గణేష్ ఉత్సవాల నిర్వహణపై పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు మొదటి రోజు నుండి నిమజ్జనం వరకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రశాంత వాతావరణంలో అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా నిర్వహించాలని చెప్పారు. మండపాలకు విద్యుత్ ఏర్పాటుకు తప్పని సరిగా విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలని చెప్పారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలపై విద్యుత్ అధికారులు మండపాల్లో ఆడిట్ నిర్వహించాలని చెప్పారు. విద్యుత్ తీగలకు తగల కుండా ఎత్తు తక్కువ ఉండే విగ్రహాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. మండపాల్లో మైక్ ఏర్పాటుకు పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలని చెప్పారు. మన జిల్లా నుండే కాకుండా ఇతర జిల్లాల



నుండి నిమజ్జనానికి విగ్రహాలు వచ్చే అవకాశం ఉన్నందున యంత్రాంగం సూచించిన ప్రాంతాల్లో మాత్రమే అత్యంత భద్రత మధ్య నిమజ్జన కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకోవాలని, గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని చెప్పారు. నిమజ్జనం రూట్లో అవసరమైన రోడ్డు మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వినాయక నిమజ్జనానికి వినియోగించే వాహనాలను ముందస్తుగా రవాణాశాఖ అధికారి నుండి ధ్రువీకరణ తీసుకోవాలని చెప్పారు. ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన మేర బందోబస్తు ఏర్పాటు చేయాలని, గణేష్ నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టు దిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాట్లుచేయాలని కలెక్టర్ సూచించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తిపాటలు మాత్రమే వినిపించాలని, మతాలు, వర్గాల మనోభావాలను గౌరవించాలని చెప్పారు. అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని, గణేష్ ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా ఎలాంటి రెచ్చగొట్టే అంశాల జోలికి వెళ్లవద్దని, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా క్రేన్లు వినియోగించాలని, గణేష్ నిమజ్జనం జరిగే ప్రదేశాలలో గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సహకారంతో కలిసికట్టుగా పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని చెప్పారు. భక్తులకు అందించే స్వామి వారి ప్రసాదాలకు ప్లాస్టిక్ వస్తువులు వినియోగించొద్దని పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని చెప్పారు. వ్యర్థాలు వేసేందుకు డస్ట్ బిన్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించాలని, రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసే విగ్రహాలు పర్యావణానికి హాని కలిగిస్తాయన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో ఉచిత మట్టి గణపతులు పంపిణీ చేయనున్నామని, ప్రజలు మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ సంక్వర్ అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డిపిఓ చంద్రమౌళి, డీఎంహెచ్ఓ భాస్కర్ నాయక్, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, కొత్తగూడెం, భద్రాచలం ఆర్డీవోలు మధు, దామోదర్ రావు, భద్రాచలం ఆలయ ఈఓ, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# జనం గుండె చప్పుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి

- కారేపల్లిలో ఘనంగా రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు
- వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలేసిన కాంగ్రెస్ నాయకులు

**కారేపల్లి, ఏప్రిల్ 02 (నినాదం న్యూస్):**
ప్రజా సంక్షేమం కోసం అనుక్షణం పరితపించిన నాయకుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని, పేదవాడి ముఖంపై చిరునవ్వు వెలిగించడానికి నిరంతరం శ్రమించిన కార్మికుడు, జనం గుండెల్లో గూడు కట్టుకొని నిత్యం ప్రజా పూజలు అందుకుంటున్న మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ కొనియాడారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా సోమవారం కారేపల్లి మండల కేంద్రంలోని సినిమా హాల్ సెంటర్లో వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. జలయజ్ఞంతో రాష్ట్రాన్ని అన్నపూర్ణగా మార్చిన కర్షక భగీరథుడని సర్కార్ పాలనలోనే కాదు, స్నేహంలోనూ, సాయంలోనూ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డిది ఓ అరుదైన వ్యక్తిత్వం అని కొనియాడారు. మనుషుల గుండెల్లో చిరకాలం చెరిగిపోని సంతకం ఆయన పేరని, జనహృదయ విజేత వైఎస్ 2009లో అకాల మరణం రాష్ట్రాన్నే కాదు దేశాన్ని కుదిపివేసిందని గుర్తు చేసుకున్నారు. ఆరోగ్యశ్రీ, 108, ఉచిత కరెంటు, ఉచిత బియ్యం లాంటి



ఎన్నో సేవా పథకాలను ప్రజల ముందుకు తెచ్చి అపర భగీరథుడుగా ప్రజల గుండెల్లో సుస్థిరస్థానాన్ని సంపాదించుకున్నారని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలోనే కాంగ్రెస్ పార్టీ నడుస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, సొసైటీ డైరెక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరలాల్ నాయక్,రోశయ్య, నాయకులు సురేందర్ మనియార్,ఇమ్మడి తిరుపతిరావు, పెద్దబోయిన ఉమాశంకర్, బానోత్ దేవులా నాయక్, వాంకుడోత్ గోపాల్ నాయక్, మేదరి వీర ప్రతాప్, మల్లెల నాగేశ్వరరావు, ఓం ప్రకాష్ బూబ్, ఈసాల వెంకటేశ్వర్లు, గూగులోత్ భీముడు నాయక్, చందవత్ వినోద్ నాయక్, షేర్, హనీఫ్, షఫీ,వీరు నాయక్, నాగులు, నరేష్, తొగర శ్రీను,చాంద్ పాషా, రామారావు తదితరులు పాల్గొన్నారు..

### కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు అండగా
# కాంగ్రెస్ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 2 (నినాదం న్యూస్):**
ప్రజలకు అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి ఆదుకుంటుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి తెలిపారు. సోమవారం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 127 డివిజన్ రంగ రెడ్డి నగర్ ఇందిరానగర్ కి చెందిన నాగరాజు గత కొన్నిరోజులుగా తలకు గాయం అయి నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్థోమత లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని హనుమంత రెడ్డి తెలుసుకున్నారు. వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి ద్వారా బాధితుడికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ.2.5 లక్షల సీఎం సహాయనిధి ఎల్వోసీ ని మంజూరి చేయించి మంజూరి పత్రాలను నాగరాజు కుటుంబ సభ్యులకు కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో 127 డివిజన్ అధ్యక్షులు శివ కుమార్, 130 డివిజన్ సోమన్నా గారి శ్రీధర్ రెడ్డి, హరికిరణ్, భాస్కర్ రెడ్డి, కరణ్, మధుసూదన్ రెడ్డి, వెంకటేష్, సోమయ్య, జ్ఞానేశ్వర్ ముదిరాజ్



తదితరులు పాల్గొన్నారు.

## కొలను హనుమంత రెడ్డి సమక్షంలో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 2 (నినాదం న్యూస్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం స్వర్గీయ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వై ఎస్ ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతు వైఎస్సార్ సేవలను కొనియాడారు. ఆరోగ్య శ్రీ, ఫీజు రీఎంబర్స్మెంట్, రైతులకు ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలతో ప్రజల హృదయాలను గెలిచిన మహానేత వైస్సార్ అని కొనియాడారు. వైస్సార్ ఆశయాల సాధనకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి,18 వార్డ్ కార్పొరేటర్ కొలన్ వీరేందర్



రెడ్డి, సిహెచ్. జీతయ్య ముదిరాజ్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, నవీన్, రాజి రెడ్డి, విక్రమ్, గణేష్, గఫ్ఫార్, అజయ్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 2 (నినాదం న్యూస్):**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్సార్ పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రైతు పక్షపాతి, అని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి తెలిపారు. వై.యస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆరోగ్యశ్రీ పథకాన్ని అందుబాటులోకి తెచ్చి పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా ఇచ్చారని, నిరుపేద విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించుటకు అవసరమైన ఫీజు రియంబర్స్మెంట్ వంటి పథకాలను ప్రవేశపెట్టి ప్రోత్సహించారని పేర్కొన్నారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజా సంక్షేమానికి చేపట్టిన పథకాలను స్మరించుకుంటూ సొంటి రెడ్డి



పున్నారెడ్డి విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటరామిరెడ్డి, సైదా రెడ్డి, పాండు, ఉమేష్, సిద్ధారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం

**చేవెళ్ళ,సెప్టెంబర్ 02 (నినాదం న్యూస్):**
చేవెళ్ళ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న మల్లన్న ఆలయ నిర్మాణంకై చేవెళ్ళ వాస్తవ్యులు, గుడిపల్లి మధుసూదన్ రెడ్డి సోమవారం తన కుటుంబ సభ్యులతో కలిసి 25,116 రూపాయలను విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తన పుట్టినరోజు సందర్భంగా ఆలయ నిర్మాణంకై తమకు తోచినంతగా తోడ్పాటునివ్వటం సంతోషంగా ఉందన్నారు. అందరూ సన్మార్గంలో నడవాలని తెలిపారు. దేవాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు తమ సహాయ సహకార అందించాలని, దాతలు ముందుకు రావాలని ఈ సందర్భంగా కోరారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారి అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవా కార్యకర్త అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి, గుడిపల్లి వంశీధర్ రెడ్డి, యశోవర్ధన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ఇంద్రపాటి అరుణ్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కూలిపోయిన ఇండ్లను సందర్శించిన ఎంపి డికె అరుణ



**కొడంగల్ (నినాదం న్యూస్):**
కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని కొత్తపల్లి మండలం లోని ఎక్కమేడు గ్రామంలో మొన్న కురిసిన భారీ వర్షానికి ఇల్లు కూలి తల్లి కూతుళ్ళు దుర్మరణమైన విషయం తెలుసుకున్న ఎంపీ డికె అరుణ సోమవారం ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితి పై ఆరా తీశారు. స్థానిక అధికారులు గ్రామాల్లో తిరిగి పాత ఇండ్లు, కూలిపోయే ప్రమాదమున్న ఇండ్లు,తదితర వివరాలు సేకరించి,ప్రభుత్వానికి నివేదిక అందించాలనీ కోరారు.బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పేదలకు ఇండ్లు కట్టించాలనీ,ఐదు లక్షల రూపాయలు గృహనిర్మాణానికి అందించాలనీ డిమాండ్ చేశారు. మృతిచెందిన కుటుంబ సభ్యులకు ఒకరి మృతికి నాలుగు లక్షల రూపాయల చొప్పున కేంద్ర ప్రభుత్వం ద్వారా డిజస్టర్ మేనేజ్మెంట్ అందించే ఎక్స్ గ్రేషియా అందించేందుకు అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు. ఈవిషయాలు స్థానిక తహసీల్దార్, నారాయణ పేట్ జిల్లా కలెక్టర్ లకు ఫోన్ లో మాట్లాడుతూ సత్వరమే న్యాయం జరిగేలా చూడాలని అన్నారు.ఈకార్యక్రమంలో ఆమె వెంబడి భాజపా నాయకులు నాగురావు నామాజీ, ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు

## భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి మేడ్చల్ అసెంబ్లీ కో కన్వీనర్గా రంగుల శంకర్ నేత




**జవహర్ నగర్ సెప్టెంబర్ 2 :నినాదం న్యూస్:**
భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి మేడ్చల్ కో కన్వీనర్ గా రంగుల శంకర్ నేతను నియమిస్తూ నియామక పత్రని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ రావినూతల శశిధర్, అలె భాస్కర్ , మేడ్చల్ జిల్లా ఇన్చార్జ్ నాయిని బుచ్చిరెడ్డి , సెంట్రల్ కమిటీ మెంబర్ సంజయ్ గనాటే, మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ గుండ్ల రామతీర్థ, సమక్షంలో జవహర్ నగర్ కు చెందిన రంగుల శంకర్ నేతకు నియామక పత్రం అందించారు, ఈ సందర్భంగా రంగుల శంకర్ నేత మాట్లాడుతూ, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితిమేడ్చల్ అసెంబ్లీ కో కన్వీనర్ గా నియమించినందుకు నాయకులందరికి ధన్యవాదాలు తెలియజేశారు, ఈరోజు నుండి వినాయకుల నిమజ్జనం వరకు అన్ని మండపాల్లో తగిన సౌకర్యాల్లో ఏర్పాటుకై నా వంతు కృషి చేస్తానని తెలియజేస్తున్నాని రంగుల శంకర్ నేత పేర్కొన్నారు,

## 4 కోట్ల నిధులు మంజూరైన అసంపూర్తిగా పనులు

- లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి పనులు.!
- శాశ్వత పరిష్కార మోక్షం ఎప్పుడో ?



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 2 (నినాదం న్యూస్):**
ప్రతినిధి లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వర్షపు నీరు నిలిచిపోవడం తో అక్కడికి వెల్లి సమస్యను ఎమ్మెల్యే గాంధీ జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారుల తో కలిసి పరిశీలించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ వారు మాట్లాడుతూ.. లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం దిశగా నాలుగు కోట్ల రూపాయల నిధులతో బాక్స్ కల్వర్ట్ వరదనీటి కాలువ నిర్మాణ పనులను చేపట్టడం జరిగినదని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరలోనే చేపడుతామని రైల్వే అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడటం జరిగినదని, త్వరలోనే పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఈఈ ప్రసాద్, డిఈ రమేశ్, ఏఈ భాస్కర్, మాజీ కౌన్సిలర్ విరేశం గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జనార్దన్ రెడ్డి, యాదగిరి గౌడ్, చంద్రకాంత్ రావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, రవి యాదవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు...





- నీట మునిగిన పంటకు ప్రభుత్వం పరిహారం చెల్లిస్తుంది
- సాగర్ కాలువకు గండి పడ్డ ప్రదేశాన్ని పరిశీలించిన మంత్రి ఉత్తమ్

**కోదాడ, సెప్టెంబర్ 2(నినాదం న్యూస్):** రైతులు ఆందోళన చెందద్దని తప్పనిసరిగా నీట ముని గిన పంటకు ప్రభుత్వం త్వరితగతిన నష్టపరి హారం చెల్లిస్తుందని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం నడవడం మండల కేంద్రంలో గండి పడ్డ ప్రదేశాన్ని రాష్ట్ర భారీ నీటిపారుదలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డితో కలిసి పరిశీ లించారు. ఈ సందర్భంగా గండి పడటానికి గల కారణాలను, పంట నష్ట వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనం తరం ఆయన మాట్లాడుతూ గత రెండు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన అతి భారీ వర్షాలల్లో కోదాడ, హుజూర్ నగర్ ప్రాంతాల్లోనే కురవడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా నాగార్జున సాగర్ ఎడమ కాలువలో నీటి ప్రవాహం పెరగడం, పాలేరు రిజర్వాయర్ నుంచి బ్యాక్ వాటర్ రావటం మూలంగానే కాలువలో నీటి ఉధృతి పెరిగి కట్ట పై నుంచి నీరు ప్రవహించడం వల్ల కట్ట మెత్తపడి కోతకు గురై గండి పడిందని పేర్కొన్నారు. ప్రస్తుతం నీటి ప్రవాహం కొనసాగుతున్న నేపథ్యంలో రెండు రోజుల్లో నీటి సరఫరా నిలిపిన వెంటనే పునరుద్ధరణ పనులను చేపడతాం.అధికారుల అంచనా మేరకు కట్టను వారం రోజుల్లో పునరుద్ధరించి నీటి సరఫరా యధావిధిగా కొనసాగిస్తామని చెప్పారు. రైతులెవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, నష్టపోయిన ప్రతి ఎకరాకు ప్రభుత్వం నుంచి నష్ట పరిహారం ఇప్పించటం జరుగుతుందని రైతులకు హామీ ఇచ్చారు. అదే విధంగా నీటి మునిగి నష్టపోయిన పంట పొలాల వివరాలను అధికారుల ద్వారా సేకరించి ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి పంట నష్ట పరిహారాన్ని సాధ్యమైనంత త్వరగా అందజేస్తామని వివరించారు. ప్రాథమికంగా 300 ఎకరాల మేరకు పంట నష్టం జరిగిందని అధికారుల అంచనా వేశారని, మరల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పూర్తి స్థాయి నష్టాన్ని లెక్కిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, ఇరిగేషన్ సీఈ రమేష్ బాబు, డీఈఈ రామకృష్ణ, రఘు, కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ, డీ ఎస్పీ, స్థానిక తహసీల్దార్ వసిమల్ల సరిత, ఎంపీడీఓ సయ్యద్ ఇమామ్, ఎంపీఓ విజయ కుమారి, మునగాల సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్సైలు అజయ్ కుమార్, యాదవేందర్ రెడ్డి, టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూత్కూరి వెంకటరెడ్డి, నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వరదలో బురద రాజకీయాలు వద్దు...

- కెసిఆర్, కేటీఆర్ పై తనదైన శైలిలో విమర్శించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...
- సూర్యాపేట జిల్లా మోతే మండలంలో పర్యటన
- వరద తీవ్రత పై అధికారులు అడిగి తెలుసుకున్న సీఎం ..
- మృతి చెందిన వరద బాధితులకు 5 లక్షలు పశువులు చనిపోతే 50 వేల సహాయం...
- సూర్యాపేట కలెక్టర్ కు తక్షణ సాయంగా ఐదు కోట్లు..
- పాఠశాల సెలవులపైన జిల్లా కలెక్టర్ల కు నిర్ణయాధికారం..



**కోదాడ,సెప్టెంబర్ 2(నినాదం న్యూస్):** ప్రస్తుతం వరదలతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఇబ్బందికర పరిస్థితిలో ఉన్నారని, ఇటువంటి సమయంలో బురద రాజకీయాలు మానుకోవాలని కెసిఆర్, కేటీఆర్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనదైన శైలిలో విమర్శలు చేశారు. సోమవారం సూర్యాపేట జిల్లా మోతే మండల కేంద్రంలో సీఎం సుడిగాలి పర్యటన చేశారు. అనంతరం అధికారులతో వరద తీవ్రతపై సమీక్ష సమావేశం నిర్వహించారు. వరద తీవ్రత వల్ల కోదాడ ,హుజూర్ నగర్ లోజరిగిన నష్టాన్ని అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. ప్రజలు రైతులు ఆందోళన చెందవద్దని ఇది ప్రజల ప్రభుత్వమని తప్పనిసరిగా నష్టపోయిన ప్రతి ఒక్కరికి సహాయం అందిస్తామని తెలిపారు. సాగర్ ఎడమ కాలువ తెగడం వల్ల జరిగిన పంట నష్టం పై ముఖ్యమంత్రి ఆరా తీశారు. వర్షాల కారణంగా చనిపోయిన బాధ్యతలకు 5 లక్షల పరిహారం ,పశువులు చనిపోతే 50వేల సహాయాన్ని ప్రకటించారు. ఇండ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామని తెలిపారు సూర్యాపేట కలెక్టర్కు తక్షణ సహాయంగా 5కోట్లను మంజూరు చేశారు. ఖమ్మం, నలగొండ పరిస్థితి పైన ప్రధాని మోదీ అమిత్ షా రాహుల్ గాంధీకి వివరించి సహాయం కోరినట్లుగా తెలిపారు. వరద బాధితులకు సహాయం చేయడానికి ముందుకు వచ్చిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ప్రతిపక్ష పార్టీ బిఆర్ఎస్ ను విమర్శించారు. రాష్ట్ర ప్రజలు వరద తీవ్రతతో అల్లాడిపోతుంటే ప్రతిపక్ష నాయకులకి సోయలేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. బెయిల్ కోసం 20 మంది ఎమ్మెల్యేలతో ఢిల్లీ వెళ్ళే సమయం ఉంది కానీ వరద బాధితులను పరామర్శించే సమయం లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. అనంతరం మోతే పర్యటన ముగించుకొని ఖమ్మం వరద బాధితులను పరామర్శించడానికి వెళ్లారు. ఈ సమీక్ష సమావేశంలో భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామెల్ , జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## తొగట సంగం రాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర్ చిన్నాబత్తిని బాలరాజు ఎన్నిక



**చౌటుప్పల్ సెప్టెంబర్ 2(నినాదం న్యూస్ )**యూనివర్సల్ తోగట సంగం రాష్ట్ర అధ్యక్ష ఎన్నికలలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా రాయగిరి లో జరిగిన ఎన్నికల బరిలో డాక్టర్ చిన్న బత్తిని బాలరాజు తన సమీప అభ్యర్థి పసల శౌరి మీద 286 ఓట్ల మెజార్టీతో గెలుపొందినారు.ఎన్నికల కమిటీ సభ్యులు అధికారికంగా గెలుపు నియామక పత్రమును అందించినారు. గెలుపొందిన డాక్టర్ చిన్నబత్తిని బాలరాజు రాష్ట్ర అధ్యక్ష పదవిలో మూడు సంవత్సరాలు పదవిని నిర్వహిస్తారు.ఈ సందర్భంగా తొగట సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ రాబోయే మూడు సంవత్సరాలు తొగడ సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తన సభ్యులతో కలిసి నెరవేరుస్తానని తెలిపారు. ఇచ్చిన హామీలతోపాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

## వరద బాధితులకు మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ పరామర్శ





- బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి.
- గ్రామపరిస్థితిని సమీక్షించాలని చరవాణిలో కలెక్టర్‌ను కోరిన మల్లయ్య యాదవ్, లింగయ్య యాదవ్..

**కోదాడ, సెప్టెంబర్ 2(నినాదం న్యూస్):** పాలేరు వాగు ఉగ్రరూపానికి అనంతగిరి మండలం గొండ్రియాల గ్రామం వరద తాకిడికి గురైంది. గ్రామంలోని పలు కాలనీలతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు నీటమునిగాయి. గ్రామ పరిస్థితిని సోమవారం కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ,మాజీ ఎంపీ బడుగుల లింగ యాదవ్ పరిశీలించారు. వరద బాధితులను పరామర్శించి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా కలెక్టరతో చరవాణిలో మాట్లాడి గ్రామ పరిస్థితిని సందర్శించి ప్రభుత్వం నుండి సహాయం అందేలా చేయాలని కోరారు. ప్రభుత్వం నుండి సహాయం అందే వరకు పోరాటం చేస్తామని వరద బాధితులకు భరోసా ఇచ్చారు.ఆయన వెంట మండల అధ్యక్షులు నల్లా భూపాల్ రెడ్డి ,మండల యూత్ అధ్యక్షులు గంగురి సంతోష్ ,మాజీ ఎంపీటీసీ మన్నె కృష్ణవేణి హరీష్, నెల కుర్తి ఉషారాణి హనుమంతరావు ,ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్య బోస్ ,పి. వీరయ్య ,షేక్ అస్సాం, మన్నె వెంకటయ్య, నెలకుర్తి ఉపేందర్, నేలకుర్తి నవీన్, కలకొండ లచ్చయ్య ,నాగేష్ ,ఏలూరు నాగయ్య, పెద్దనాటి మురళి ఉన్నారు.

## ఘనంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



కోదాడ, సెప్టెంబర్ 2(నినాదం న్యూస్):కోదాడ పట్టణంలో మెగా ఫ్యాన్స్ జనసేన కార్యకర్తల ఆధ్వర్యంలో పవర్ స్టార్ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మెగా ఫ్యాన్స్ రాష్ట్ర నాయకులు ఏ ఎస్ ఆర్ వృక్షం చైర్మన్ ఆవుల సైదేశ్వరరావు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ సినీరంగంలో రాజకీయరంగంలో చరిత్ర సృష్టించిన అభిమన్యుడని కొని ఆడారు ఈ సందర్భంగా పట్టణంలో రక్తదానం మొక్కలు నాటడం అన్నదాన కార్యక్రమాలు ఆంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు పవన్ స్టార్ కు శు భాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో శీలం నాగరాజు. జె ఆర్ కె నాయుడు. ధగడ్ గోపి.కస్తూరి సురేష్. కొల్లు నవీన్. హాసనమియా. సైదులుయాదవ్. రాజు. వెంకన్న,అవతార్ మధు తదితరులు పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రాలలో ఆశ్రయం పొందండి

**బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే.. క్షేత్రస్థాయిలో లోతట్టు ప్రాంతాల సందర్శన**



**వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02 (నినాదం న్యూస్)** ముంపు ప్రాంత బాధితులు పునరావాస కేంద్రాలలో ఆశ్రయం పొందాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే ప్రజలను కోరారు.భారీ వర్షాల నేపథ్యంలో నగరం లో ముంపునకు గురి అయిన లోతట్టు ప్రాంతాలలో కమిషనర్ సోమవారం క్షేత్ర స్థాయిలో పర్యటించి సమర్ధవంతంగా ఏర్పాటు చేయుటకు అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కమిషనర్ వీ డి ఓస్ కాలనీ, బాపూజీ నగర్,ఇందిరమ్మ కాలనీ,ఎన్ ఎన్ నగర్, బి ఎన్ నగర్, ఉర్సు ప్రభుత్వ పాఠశాల, డీకే నగర్, తెలంగాణ కాలనీ, మైసయ్య నగర్ ప్రాంతాలను సందర్శించారు. అనంతరం కమీషనర్ మాట్లాడుతూ మరో రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ అంచనాల నేపథ్యం లో లోతట్టు ప్రాంత ప్రజలు బల్దియా ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందాలని అధికారులు వారికి మంచి నీటి సౌకర్యం భోజనం తో పాటు బ్లాంకెట్ లు అందజేస్తారనీ,హెల్త్ క్యాంప్ లు కూడా ఏర్పాటు చేస్తారని, పరిస్థితులు చక్కబడే వరకు పునరావాస కేంద్రాలను బాదితులు వీడ కూడదని భరోసా కల్పించిన కమీషనర్. ఉర్స్ ప్రభుత్వ పాఠశాల లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించి బాధితులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మరుపల్ల రవి, ఇన్చార్జి ఎస్ ఈ రాజయ్య, సి ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఈ ఈ శ్రీనివాస్, డి ఈ లు సంతోష్ బాబు, సారంగం, రాజ్ కుమార్, ఏఈలు హరికుమార్, మేనకా, మోజామిల్ తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు



**హుజూర్ నగర్, సెప్టెంబర్ 02(నినాదం న్యూస్ )** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు హుజూర్ నీయోజక వర్గ కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా నాయకులు గాజనబోయిన సైదులు యాదవ్ , షేక్ హసన్ మియా లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ నాయకురాలు సాముల స్వాతి రెడ్డి ఆధ్వర్యం లో హుజూర్ నగర్ లోని ఇందిరా చౌక్ లో జనసేన పార్టీ కార్యకర్త ల సమక్షంలో కేక్ కట్ చేసి టపాసులు పేల్చి ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం దివ్యాంగ చిన్నారులకు అన్నదానం చేశారు. అలాగే ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో రోగులకు ఫ్రూట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గుణగంటి నాగరాజు,బండారు మహేష్ , ములకలపల్లి గోపి,తోట ఆకాశ్ ,కొత్తపల్లి శ్రీను,అత్మూరి సుధాకర్ ,సాధనాల నాగరాజు, ఆదిత్య,రాజేష్, జయంత్,రాజు,నరసింహారావు ,కొండలు , భిక్షం,వెంకటేష్ , కుమార్ , రాము, రియాజ్,నాగేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలు సాధించాలి....



**కోదాడ, సెప్టెంబర్ 2(నినాదం న్యూస్):** స్వర్గీయ ప్రియతమ నాయకులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలు సాధించాలి అని మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నబాబు అన్నారు. సోమవారం పట్టణంలోని వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి మాట్లాడారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన చేసిన సేవలను కొనియాడారు పేదలకు ఆరోగ్యశ్రీ బీద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ పథకాలతో రాష్ట్రాన్ని పరిపాలించిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఎండి ఫాతిమా, కాజా మొయినుద్దీన్, నెమ్మాది దేవమని ,రావెళ్ళ కృష్ణారావు, వేమూరి విద్యాసాగర్, మేకపోతుల సత్యనారాయణ, చందు సత్యనారాయణ, చింతపండు నరసింహారావు, పసుపులేటి నరసింహారావు, పోతురాజు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం తీసిన అక్రమ సంబంధం.!

- కోడలి అక్రమ సంబంధం కొడుకు ప్రాణం తీసింది
- కూల్ డ్రింక్ బీరులో విషం కలిపి చంపినట్టు అనుమానం
- మృతుడి తల్లిదండ్రుల ఆరోపణ
- తండ్రిని పోగొట్టుకున్న చిన్నారులు



**డోర్నకల్ /మరిపెడ సెప్టెంబర్ 02(నినాదం న్యూస్ )** అక్రమ సంబంధం ఓ భర్త తీసింది. వివరాలు ఇలా ఉన్నాయి. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం యలమంచిలి తండాలో బానోత్ సికిందర్ యాకమ్మ దంపతుల కు ఇద్దరు కుమారులు,వ్యవసాయం చేసుకుంటూ జీవనం గడుపుతున్నారు. ఇదే క్రమంలో ఆ తండకు చెందిన భానోత్ మహేందర్ తో అక్రమ సంబంధం పెట్టుకున్న యాకమ్మ ఆ విషయం భర్తకు తెలియడంతో గత నెల రోజుల క్రితం పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ పెట్టగా ఇప్పటి నుండి కలిసి మంచిగా ఉంటానని యాకమ్మ ఒప్పుకున్నట్టు సమాచారం,ఆగస్టు 21 తారీకు సాయంత్రం నుండి బానోత్ సికిందర్ కి వాంతులు విరేచనాలు ఎక్కువగా కావడంతో స్థానిక ఆర్ఎంపి లకు చూపించిన తక్కువ కాకపోవడంతో మెరుగైన చికిత్స నిమిత్తం ఖమ్మంలోని ప్రైవేట్ హాస్పిటల్ లు అయినా న్యూ లైఫ్, అక్కడి నుండి మమత హాస్పిటల్ లో చికిత్స చేస్తుండగా బానోత్ సికిందర్ ఉదయం 10 గంటలకు చనిపోయినట్టు డాక్టర్లు తెలిపారు.కావున నా కొడుకు చావుకు నా కోడలు ఆమె అక్రమ సంబంధం పెట్టుకున్న బానోత్ మహేందర్ కారణం అయి ఉండవచ్చు అని,మరి కొంత మంది పాత్ర ఉండవచ్చని అనుమానంగా ఉందని మృతుడి తల్లితండ్రులైన బానోతు వీరమ్మ బిచ్చ లికిత పూర్వకంగా మరిపెడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.కొడుకు చావుపై విచారణ చేసి న్యాయం చేయాలని కోరారు.

## మహిళల ఆందోళన..



**కోదాడ, సెప్టెంబర్ 2(నినాదం న్యూస్):** అధికారుల నిర్లక్ష్యం మూలంగానే సాగర్ కాలువ కట్టకు గండి పడిందని స్థానిక మహిళలు ఆందోళన చేపట్టారు. తాము కష్టపడి సాగు చేస్తున్న పంట పొలాలు మునిగిపోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ పంటలకు నష్ట పరిహారం వెంటనే ప్రకటించాలని స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డినీ కోరారు. ఆ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నష్టపోయిన ప్రతి ఎకరాకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లిస్తుందని రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె తెలిపారు. అధికారులు పంట నష్టాన్ని లెక్కించిన వెంటనే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు ప్రభుత్వంతో చర్చించి పరిహారం విడుదల చేస్తారని వివరించారు. ఎస్సీ కాలనీకి చెందిన మహిళలు తమ కాలనీలో పర్యటించాలని మంత్రి ని, ఎమ్మెల్యే ను కోరగా కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాల్లో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించేది వుందని చెప్పి వెళ్లిపోయారు.

## యువత స్వశక్తి తో ఎదగాలి...

**- టి పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి అల్లం ప్రభాకర్ రెడ్డి**



**హుజూర్ నగర్, సెప్టెంబర్ 02(నినాదం న్యూస్ )**యువత చెడు అలవాట్లకు బానిసలై పెడదావ పట్టకుండా స్వశక్తి తో ఎదగాలని టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి అల్లం ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం హుజూర్ నగర్ పట్టణం లోని ఇందిరా సెంటర్ లో కుక్కడపు వినయ్ గౌడ్ ఏర్పాటు చేసిన బెల్లం చాయ్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి పనిచేసే యువతకు తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, గౌడ సంఘం రాష్ట్ర ఉప అధ్యక్షుడు యాదగిరి గౌడ్, గాలి శ్రీను, బెక్కం విజయ్, శ్రీనివాస్, నరేష్, హనుమంత రావు, సర్పంచ్ రమేష్, వినోద్, కృష్ణ బాబు తదితరులు పాల్గొన్నారు. .

## భూపాలపల్లి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా పవిత్రం శ్రీనివాస్.



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02 నినాదం న్యూస్** భూపాలపల్లి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా కాటారం మండల కేంద్రానికి చెందిన పవిత్రం శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. భూపాలపల్లి వాసవి మాత దేవాలయంలో సోమవారం జరిగిన ఎన్నికల ప్రక్రియలో భూపాలపల్లి జిల్లా అధ్యక్ష పదవికి పవిత్రం శ్రీనివాస్. శివనాత్రి ప్రదీప్ కుమార్. ఇద్దరు నామినేషన్ వేశారు. నిబంధనల మేరకు లేకపోవడం తో స్క్రూటీనీలో శివనాత్రి ప్రదీప్ కుమార్ నామినేషన్ తిరస్కరణకు గురైందని అధ్యక్షులుగా పవిత్రం శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల కమిటీ కన్వీనర్ వంగేటి అశోక్ కుమార్ తెలిపారు. సోమవారం నుండి నూతన అధ్యక్షుడు పవిత్రం శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టినట్లు ప్రకటించారు. పూర్తిస్థాయి కార్యవర్గాన్ని త్వరలోనే అన్ని మండలాలకు ప్రాతినిధ్యం వహించేలా విస్తరించాలని తెలిపారు. అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పవిత్రం శ్రీనివాస్ మాట్లాడుతూ వైశ్య సోదరుల ఆకాంక్షల మేరకు తలవంచి వినమ్రతతో సంఘం అభివృద్ధికి పనిచేస్తానని అన్నారు. పోటీకి సహకరించిన జిల్లాలోని వైశ్య సంఘం మండల శాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకులు శిరుప అనిల్, మహాసభ జిల్లా అధ్యక్షులు ఐతు రమేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు. పవిత్రం శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైనందుకు ఎన్నిక కావడం పట్ల కాటారం మండల ఆర్యవైశ్యులు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని మండల శాఖ అధ్యక్షులు, వైశ్య సంఘాల నాయకులు నూతన అధ్యక్షుడు పవిత్రం శ్రీనివాసు ను పూలమాలవేసి , బోకెలు ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు. సజావుగా ఎన్నికల ప్రక్రియ నిర్వహించిన నాయకులకు పవిత్రం శ్రీనివాస్ శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోమ శాంత కుమార్, మదూరి ముక్తేశ్వర్, అనంతుల శ్రీనివాస్. కలికోట శ్రీనివాస్. కొముటాల రవీందర్ బచ్చు ప్రకాష్ మద్ది నవీన్ కుమార్, మద్ది సూర్యనారాయణ, కలికోట దేవేందర్, కలికోట వరప్రసాద్, సిరిపురం శ్రీమాన్, పాల్గొన్నారు.

# ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ జన్మదిన వేడుకలు





**చౌటుప్పల్ సెప్టెంబర్ 2(నినాదం న్యూస్)** ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు సోమవారం వలిగొండ రోడ్డు లో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి,21 కొబ్బరికాయలు కొట్టడం జరిగింది. దేవాలయ ఆవరణలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

ఈ సందర్భంగా పర్నే శివారెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో జరిగిన ఎన్నికల్లో పోటీచేసిన 21 స్థానాలు అసెంబ్లీ ,2 లోక్ సభ స్థానాల్లో గెలిచి కూటమి ప్రభుత్వం ఏర్పాటులో కీలక పాత్ర పోషించింది. దేశం మొత్తంలో 100% స్ట్రైక్ సాధించిన ఏకైక పార్టీ జనసేన పార్టీ. తెలంగాణలో కూడా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధం అవుతున్నాము.అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పర్నే శివారెడ్డి, పట్టణ అధ్యక్షులు తోర్పునూరి లింగస్వామి , మండల నాయకులు పెద్దగోని లింగస్వామి, ప్రశాంత్, పల్చం శ్రీకాంత్, చీమకండ్ల మధు, కునూరు శ్రీకాంత్, రాజు, మహేశ్ ,నరేష్,రాజు, శ్రీశైలం,శివ,రేహాన్,అంజి, బాల్ రాజ్ , నరసింహ, సాయి తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఆర్థిక సాయం అందజేత



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02( నినాదం న్యూస్):** నాగారం మండల పరిధిలోని పేరబోయిన గూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గండమల్ల లక్ష్మయ్య సతీమణి గండమల్ల కలమ్మ ఇటీవల అనారోగ్యం తో మృతిచెందారు. సోమవారం పేర బోయినగూడెం గ్రామానికి చెందిన కోడి వారి కుటుంబ సభ్యులు ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం 10000 రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. పరామర్శించిన వారిలో కోడి ముత్తయ్య , వెంకన్న, శ్రీనివాస్ , సాహెబ్ హుసేను , గండమల్ల సుకుమార్, తదితరులు ఉన్నారు

# పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టండి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02 (నినాదం న్యూస్)** జిల్లాలో భారీ వర్షాల వల్ల ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరుగకుండా మరో రెండు మూడు రోజులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి అందరూ మండల, ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వర్షాల వల్ల జరిగిన నష్టాలు, ప్రస్తుతం అత్యవసరంగా చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు.జిల్లాలో భారీ వర్షాలు నమోదు అయిందప్పటికిని ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణ నష్టం జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నందుకు అధికారులు, సిబ్బందిని అభినందించారు. మరో రెండుమూడు రోజులు అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా ఇప్పటి వరకు జరిగిన నష్టాలపై ప్రతిపాదనలు సిద్ధం చేసి రేపు సాయంత్రంలోగా సమర్పించాలని సూచించారు. రోడ్ల పునరుద్ధరణ, కాలువల మరమ్మతులు వేగంగా జరగాలని ఆదేశించారు. శిధిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి అందులో నివసిస్తున్న కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. అవసరం అయిన వాటికి నోటీసులు ఇచ్చి కులగొట్టాలని చెప్పారు.ఇప్పటికే వర్షాల వల్ల కూలిపోయిన ఇళ్ల యజమానులు నుండి పరిహారం కొరకు దరఖాస్తులు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో పంచనామా, జి.పి.ఎస్ ఫోటోలు తీసుకొని ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాల్సినదిగా సూచించారు. రిలీఫ్ క్యాంప్ కు తరలించిన వారికి సౌకర్యాలు కల్పించాలని సూచించారు. వర్షాల వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇకనుండి మంగళవారం, శుక్రవారం వారానికి రెండు రోజులు డ్రై డే కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంటుందని తెలియజేశారు. ప్రజలకు సైతం పారిశుధ్యం, నీరు వేడి చేసి చల్లార్చి తాగడం వంటి విషయాలపై అవగాహన కల్పించాలని సూచించారు. సెప్టెంబర్ 6వ తేదీన గ్రామపంచాయతీల్లో డ్రాఫ్ట్ ఎలక్టరల్ రోల్ పెట్టాలి స్థానిక ఎన్నికల సన్నద్ధత లో భాగంగా వార్డుల వారీగా ఎలక్టరల్ రోల్ సిద్ధం చేసి ముసాయిదా ఎలక్టరల్ రోల్ సెప్టెంబర్ 6వ తేదీన అన్ని గ్రామపంచాయతీ భవనాల్లో, ఎంపీఒ, ఎంపీడీఓ, డి.పి. ఒ కార్యాలయాల్లో పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సెప్టెంబర్ 10వ తేదీన పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో మండల స్థాయిలో సమావేశం నిర్వహించి ఎలక్టరల్ రోల్ పై వివరించాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, ఆర్డీఓ పద్మావతి, ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, ఎంపిఒ లు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లాలో పోలీసు యాక్టు
### జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02 (నినాదం న్యూస్)** వనపర్తి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు ( సెప్టెంబర్ 1వ తేది నుండి 30 వరకు) జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని కోరారు.

## స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు
### ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి



**వనపర్తి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02 (నినాదం న్యూస్)** స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఎన్నో సంక్షేమ పథకాలు పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన అపర భగీరథుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజలకు ఆరోగ్య శ్రీ ఉచిత విద్యుత్తు ఇందిరమ్మ ఇల్లు జల యజ్ఞం రెండు రూపాయల కిలో బియ్యం 108 వాహనాలను ఏర్పాటు చేసి పేద ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయులు స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు.
కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్ మున్సిపల్ కౌన్సిలర్ సత్యం సాగర్ విభూతి నారాయణ నక్క రాములు సుమిత్ర యాదగిరి జయసుధ మధు గౌడ్ చంద్రకళ ఎల్ఐసి కృష్ణ మాజీ ఎంపీటీసీ దామోదర్ మాజీ ఎస్సీ సెల్ జిల్లా ప్రెసిడెంట్ గంధం రాజశేఖర్ వనపర్తి మండల అధ్యక్షులు రవి కిరణ్ తిరుపతయ్య మహేష్ అసెంబ్లీ మీడియా కోఆర్డినేటర్ ధ్యార పోగు వెంకటేష్, ప్రకాష్ శివ శ్రీధర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 2 (నినాదం న్యూస్) :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 28 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు, డీడబ్ల్యుఓ రసూల్ బీ, నిజామాబాద్ ఏ.సీ.పీ రాజా వెంకట్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీని సందర్శించిన కలెక్టర్, సీపీ
### దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశం





**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 2 (నినాదం న్యూస్) :** తెలంగాణలోని భారీ ప్రాజెక్టులలో ఒకటైన నిజామాబాద్ జిల్లా పోచం పాడ్ లో గల శ్రీరాంసాగర్ రిజర్వాయర్ ను సోమవారం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సందర్శించారు. ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాలకు పెద్ద ఎత్తున ప్రాజెక్టులోకి వచ్చి చేరుతున్న వరద ప్రవాహాన్ని పరిశీలించారు. రిజర్వాయర్లో నీటిమట్టాన్ని పరిశీలించి ప్రాజెక్టు కు చెందిన అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్సారెస్పీ పూర్తి స్థాయి నీటి మట్టం 1091 .00 అడుగులు, 80.00 టీఎంసిలకు గాను, ప్రస్తుతం 1088 .8 అడుగులు, 72.6 టీఎంసిల వద్ద నీరు నిలువ ఉందని అధికారులు తెలిపారు. పరీవాహక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండడం తో ఎగువ ప్రాంతాల నుండి ప్రస్తుతం 2 లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తోందన్నారు. దీంతో 40 ఫ్లడ్ గేట్ల ద్వారా దిగువ గోదావరిలోకి లక్షా 63 వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నామని కలెక్టర్ కు వివరించారు. పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని, ఆయా శాఖల అధికారులను అప్రమత్తం చేసి క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు పరిస్థితి సమీక్షిస్తున్నామని తెలిపారు దీనిపై కలెక్టర్ స్పందిస్తూ, ప్రస్తుత లెవెల్ వద్ద నీటి నిల్వలను మెయింటైన్ చేస్తూ, ఎగువ నుండి వస్తున్న ఇన్ ఫ్లో కు అనుగుణంగా వరద జలాలను దిగువకు విడుదల చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ ఏరియాలతో పాటు దిగువన గల లోతట్టు గ్రామాల పరిస్థితి గురించి కలెక్టర్ ఆరా తీశారు. ఎస్సారెస్పీ దిగువ ప్రాంతాల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని, చేపల వేట, ఈత సరదా కోసం ఎవరు కూడా గోదావరి పరీవాహక ప్రాంతం వైపు వెళ్లకూడదని కలెక్టర్ అన్నారు. ముఖ్యంగా కొడిచెర్ల, చాకిరియాల్, సావెల్, తడపాకల్, దొంచందా, గుమ్మిర్యాల్ గ్రామాల వద్ద ఎవరు కూడా గోదావరి వైపు వెళ్లకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. అధికారులు, సిబ్బంది అందరూ అంకితభావంతో పనిచేయాలని, ప్రాణ నష్టం వంటి అవాంఛనీయ ఘటనలు సంభవించకుండా అవసరమైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని హితవు పలికారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అప్రమత్తతతో కూడిన చర్యలు చేపడుతున్నామని, పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని, ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ వెల్లడించారు. లో లెవల్ వంతెనలు, కాజ్ వేల మీదుగా, రోడ్ల పై నుండి వరద జలాలు ప్రవహిస్తున్న మార్గాలలో వాహనాల రాకపోకలను దారి మళ్ళించామన్నారు. ప్రతి చోట అధికారులు, సిబ్బందిని అందుబాటులో ఉంచి, క్షేత్రస్థాయి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని అన్నారు. అక్కడక్కడా పురాతనమైన 32 గృహాలు పాక్షికంగా దెబ్బతిన్నాయని, జిల్లాలో ఇంతవరకు ఎక్కడ కూడా పంటనష్టం వంటివి జరగలేదని వెల్లడించారు. ముందస్తుగానే మూడు చోట్ల లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించామన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉంటూ అధికార యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు. కలెక్టర్ వెంట బోధన్ ఆర్డీఓ రాజాగౌడ్, ఎస్సారెస్పీ ఎస్.ఈ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## సిరిగాధ ప్రసాద్‌కి కలం యోధ అవార్డు



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 2 (నినాదం న్యూస్) :** సంగీత్ కల్చరర్స్ అకాడమీ వార్షికోత్సవంలో వివిధ రంగాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారికి అవార్డులను ప్రధానం చేశారు. అందులో భాగంగా చట్టం దినపత్రిక ఎడిటర్ సిరిగాథ ప్రసాద్ కి కలం యోధ అవార్డును విశిష్ట అతిథులు ప్రముఖ సినీనటి ఎస్టర్ నోరోన్హా చేతుల మీదుగా అందుకున్నారు. నిజామాబాద్ నగరంలోని ఖలీల్వాడిలో గల రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో సాంస్కృతిక కార్యక్రమాలు , అవార్డుల ప్రధానోత్సవం ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సినీ రచయిత కాసర్ల శ్యామ్, ఎడ్యుకేషనల్ కన్సల్టెంట్ అమెరికా వాణి గడ్డం, నగర మున్సిపల్ కమిషనర్ మకరంద్, టీఎన్జీవోస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గైని గంగారాం, నిజామాబాద్ డిఆర్డిఓ సాయి గౌడ్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్, నిజామాబాద్ జి జి హెచ్ సూపరిండెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్, సంగీత్ కల్చరల్ అకాడమీ నిర్వాహకులు, గాయని గాయకులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి, పిఎంపిలపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు
### బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి



**మంథని సెప్టెంబర్ 2 (నినాదం న్యూస్):** ఆర్ఎంపి, పిఎంపీల పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు పాల్పడుతుందని బిఆర్ఎస్ ముత్తారం మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి ఒక ప్రకటనలో ఆరోపించారు. గ్రామీణ వైద్య వృత్తిని అణచివేయాలన్న ధోరణితో రాష్ట్ర ప్రభుత్వం దాడులు చేయిస్తూ ఆర్ఎంపి, పిఎంపీలను భయభ్రాంతులకు గురి చేస్తుందని ఆరోపించారు. తాతల కాలం నుంచి గ్రామాల్లో చిన్న చిన్న అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు అందుబాటులో ఉంటూ ఇంటికి వెళ్లి వైద్య సేవలందించే ఆర్ఎంపి, పిఎంపీలను అణిచివేయాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం దాడులను చేయిస్తుందని, దీంతో ఆర్ఎంపి, పీఎంపీలు వైద్య సేవలు అందించడం ఆపేయడంతో గ్రామాల్లో ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, అంతేగాకుండా ఒకటి రెండు మరణాలు కూడా సంభవించాయని తెలిపారు. మండలం లోని హెల్త్ సెంటర్ ల లో వైద్యులు లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నరని అన్నారు.. వర్షాల కారణం గా ప్రజల రోగాల బారిన పడుతున్నారని ప్రభుత్వ వైద్యులు ఒక్కరోజు మెడికల్ క్యాంప్ ఏర్పాటు చెసీ చేతులు దులుపుకుంటున్నారని అన్నారు. అపద సమయంలో రాత్రి పగలు తేడా లేకుండా వైద్యం చేసేది గ్రామీణ వైద్యులే అని గుర్తు పెట్టుకోవాలని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం ఆర్ఎంపి, పిఎంపిలపై నిర్బంధ విధానాన్ని మానుకొని వారు ఎదుర్కొం టున్న సమస్యలను పరిష్కరించి గ్రామీణ వైద్య వృత్తిని ప్రోత్సహించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# విద్యార్థులకు ప్రాథమిక దశలో పుస్తక పఠనంపై ఆసక్తి పెంచాలి







### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 02 (నినాదం న్యూస్ ):** విద్యార్థులు ప్రాథమిక దశలోనే పుస్తక పఠనంపై ఆసక్తి పెంచాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్యలతో కలిసి రూమ్ టు రీడ్ ఇండియా ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేయబడిన సంచార గ్రంథాలయ వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులలో పఠనంపై ఆసక్తి పెంచడం ద్వారా స్వతంత్ర పాఠకులుగా తీర్చిదిద్దవచ్చని, ఇందుకు గ్రంథాలయ పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయని, పుస్తకం పఠనం అలవాటు చేయడంతో తరగతి అభ్యాసన లక్ష్యాలను సాధించవచ్చని అన్నారు.పిల్లలకు చదివే నైపుణ్యం అలవాటు పెంపొందించేందుకు రూమ్ టు రీడ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ప్రతి విద్యా సంవత్సరం ఆగస్టు 15 నుండి సెప్టెంబర్ 8వ తేదీ వరకు పాఠశాల విద్యాశాఖ సమన్వయంతో రాష్ట్ర స్థాయి రీడింగ్ క్యాంపెయిన్ నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఈ విద్యా సంవత్సరం మేక్ రూమ్ ఫర్ ఎర్లీ రీడింగ్, రీడ్ ఎ థాన్ ద్వారా 3 నుండి 8 సంవత్సరాల వయస్సు గల చిన్నారులలో చదివే నైపుణ్యం బలోపేతం చేసేందుకు ఈ కార్యక్రమంల చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ నెల 3వ తేదీన ఉదయం 11 గం॥ల నుండి 11.30 గం॥ల వరకు ప్రతి ప్రాథమిక పాఠశాలలో, అంగన్వాడీ కేంద్రంలో డ్రాప్ ఎవ్రీథింగ్ అండ్ రీడ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, సంచార గ్రంథాలయ వాహనం జిల్లాలో సంచరిస్తూ ప్రజలకు చదవడం, పుస్తకాల వినియోగంపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, సమగ్ర శిక్షణసమన్వయకర్తలు కె.చౌదరి, ఎ.సత్యనారాయణమూర్తి, రూమ్ టు రీడ్ ఇండియా ప్రతినిధులు మధు, సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ రాఘవులు సతీమణి మర్దకు ఘన నివాళులు



**వనపర్తి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02 (నినాదం న్యూస్)** ప్రజా సేవకులు ప్రజల కోసం తప్పించే డాక్టర్ రాఘవులు సతీమణి మర్దకు ఘనంగా నివాళులు అర్పించారు వనపర్తి పట్టణం లోని దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో సంతాప సభ సందర్భంగా ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పలువురు పాస్టర్లు రిటైర్డ్ ఎంఈఓ విజయభాస్కర్ జేఏసీ కన్వీనర్ రాజారాం ప్రకాష్ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు గంధం నాగరాజు డాక్టర్ భగవంతు వరంగల్ చర్చి పాస్టర్ జెన్ను ప్రభాత్ కుమార్ డాక్టర్ గడుసు మర్ద చిత్రపటానికి ఘనంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం పలువురు మాట్లాడుతూ గడుసు మార్త పెద్దకొత్తపల్లి మండలం చిన్నపురవపల్లి గ్రామానికి చెందిన గడుసు రాఘవులు జీవితాన్ని ఎంతో ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లారని ఆమె కూతుర్లు కుమారుడు డాక్టర్లుగా తన కొడుకు డిప్యూటీ తాసిల్దార్ గా ఎదగడం ఆమె చేసిన కృషి ఎంతో గొప్పదని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు గడుసు రాఘవులు సతీమణి మర్ద ఈ లోకాన్ని విడిచి వెళ్లిపోవడం ఎంతో బాధాకరమని ఆమె చేసిన పలు సేవా కార్యక్రమాలతో పాటు ప్రజా జీవితంలో డాక్టర్ రాఘవులకు తోడుగా ఎన్నో ప్రజల కోసం ఉచిత సేవా కార్యక్రమాల్లో పాల్గొని ఎంతో సహాయ సహకారాల అందించి ప్రజల మేలు కోసం పరితపించేదని అన్నారు డాక్టర్ తో కలిసి సేవా కార్యక్రమాల్లో ఉచిత క్యాంపులను ఏర్పాటు చేయడంలో డాక్టర్ జీవితం లో ఆమె సేవలందించడం ఎంతో తోడ్పడ్డారని ఆమె ఈ లోకాన్ని విడిచిపోవడం ఎంతో బాధాకరమైనప్పటికీ ఆమె ఆశయాల కనుగుణంగానే డాక్టర్ రాఘవులు ఈ ప్రాంత ప్రజలకు ఎల్లవేళలా సేవలందిస్తూ ఆమె లేని లోటును మనోధైర్యంతో ముందుకు వెళ్లాలని అన్నారు గడుసు రాఘవులు సతీమణి లేకపోవడం ఆ కుటుంబానికి ప్రతి ఒక్కరికి చాలామంది పేదలకు చదువు కోసం సహాయ సహకారాలు అందించడం ఆరోగ్యం పట్ల ఉచిత సేవలకు ముందుకు రావడం ఎంతోమంది కి జీవితంలో సేవలందించి డాక్టర్ రాఘవులు వృత్తిలో ఆమె ఎంతో చేదోడుగా ఉంటూ పనిచేశారని పలువురు వక్తలు మాట్లాడారు అనంతరం డాక్టర్ గడుసు రాఘవులు మాట్లాడుతూ తాను వృత్తిపరంగా నాగర్కర్నూలు వనపర్తి ప్రాంతాల్లో పేదల కోసం డాక్టర్ సర్జన్ గా ఎన్నో సేవలు చేశామని అదే స్ఫూర్తితో మా సతీమణి మర్ద పేదల కోసం పని చేయాలన్న పిలుపుమేరకు తాను నిత్యం అందుబాటులో ఉంటూ తక్కువ ఫీజు తో ఉచిత సేవలు ప్రత్యేకంగా పనిచేస్తామని పిలుపునిచ్చారు కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కుమారుడు డాక్టర్ గడుసు విమోచన సతీమణి గడుసు భవాని కుమార్తెలు షీలా మాధురి డాక్టర్ రచన పిల్లలు పలువురు సంతాప సభలో పాల్గొని ఘన నివాళులర్పించారు .

## భారీ వర్షాల నేపథ్యంలో నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా అధికారులంతా చర్యలు తీసుకోవాలి
- అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సహాయ చర్యలు చేపట్టాలి
- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 2 (నినాదం న్యూస్) :** జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. డివిజన్ లలో నాళాలు, డ్రైనేజీ పొంగుపొర్లుతున్నందున చిన్నారులను, వృద్ధులు బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా అధికారులంతా చర్యలు తీసుకోవాలని, రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తుండటంతోపాటు మరో 24 గంటలపాటు అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ హెచ్చరించిన నేపథ్యంలో లోతట్టు ప్రజలంతా అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. నిజామాబాదు నగరంలో డ్రైనేజీ పొంగిపొర్లుతున్నాయి ఇటువంటి సమయంలో త్రాగునీరు కలుషితం అయ్యే అవకాశం ఉన్నందున జాగ్రత్త తీసుకొని స్వచ్ఛమైన త్రాగు నీరు అందించేల చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు, మునిసిపల్ శాఖకు విజ్ఞప్తి చేసారు. ఈదురు గాలుల వలన చెట్లు, విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగల పట్ల జాగ్రత్తగా ఉండాలని, శిథిలావస్థలో ఉన్న గృహాలలో ఉంటున్న వారు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాలకు దూరంగా ఉంటూ జాగ్రత్తలు పాటించాలని,ఏవైనా ప్రమాదం జరిగే విద్యుత్ స్తంభాలు ఉంటే వాటి వద్ద సూచికలు ఏర్పాటు చేయవలసిందిగా కరెంటు డిపార్ట్మెంట్ , మునిసిపల్ శాఖకు విజ్ఞప్తి చేశారు. విషజ్వరాలు ప్రభాలుతున్న సమయంలో వైద్య, ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని రోగులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మందుల కొరత, డాక్టర్ కొరత లేకుండా చూడాలని వైద్య అధికారులకు విజ్ఞప్తి చేశారు. మునిసిపల్ శానిటేషన్ సిబ్బంది నిల్వ ఉన్న వర్షపు నీటిని , కలుషిత నీటి వ్యర్థలను తొలగించాలని,కాలనిలో దోమల నియంత్రణకు ఆయిల్ బాల్స్, స్ప్రే చేయాలనీ విజ్ఞప్తి చేసారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ సహాయ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసారు.నగర వాసులకు ఎటువంటి ఇబ్బంది ఉన్న అర్బన్ క్యాంపు ఆఫీస్ నెంబర్ 8309038027కు, అలాగే జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 08462-220183 వెంటనే సమాచారం కోరారు.

## వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండండి

- యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టండి
- నిజామాబాద్, జగిత్యాల్ కలెక్టర్లకు లేఖ రాసిన ఎంపీ అర్వింద్



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 2 (నినాదం న్యూస్) :** జిల్లాలో గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలపై నిజామాబాద్ ,జగిత్యాల జిల్లాల కలెక్టర్లకు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి లేఖ రాసారు. లేఖలో జిల్లాలో ఇప్పటికే పనిచోట్ల రోడ్లు తెగిపోయి రాకపోకలకు అంతరాయం కలుగుతుందని, మరో రెండు మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపల్ ఆర్ అండ్ బి, పోలీస్, విద్యుత్ , ఆరోగ్య శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలని, ఎక్కడ కూడా ప్రాణ నష్టం జరగకుండా తగు చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వారా 40 గేట్లు తెరిచినందున మత్స్యకారులు, జాలర్లను అప్రమత్తం చేయాలని, నిరాశ్రయులైన లోతట్టు ప్రాంతాల ప్రజలకు పునరావాస కేంద్రాలకు తరలించి, వారికి కనీస సౌకర్యాలు అందజేయాలని కోరారు. మరోవైపు ప్రజలంతా కూడా జాగ్రత్తగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయట తిరగవద్దని ఆయన కోరారు. వ్యవసాయ మోటర్ల వద్ద రైతులు జాగ్రత్తగా ఉండాలని, గోదావరి పరివాహక గ్రామాల మత్స్యకారులు, జాలర్లు చేపల వేటకు వెళ్లకుండా ఉండాలని, ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే భారతీయ జనతా పార్టీ శ్రేణులు సహాయక చర్యల్లో పాల్గొనాలని ఆయన కోరారు.

## ఘనంగా వైఎస్ఆర్15వ వర్ధంతి వేడుకలు..




**బెల్లంపల్లి సెప్టెంబర్ 2 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్15వ వర్ధంతి వేడుకలు నాయకులు,కార్యకర్తలు సోమవారం ఘనంగా నిర్వహించారు.పార్టీ కార్యాలయ ఆవరణలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశానుసారం వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు నిర్వహించినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు బడుగు బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవలు, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గర్వనీయమని అన్నారు.ముఖ్యంగా ప్రమాదం జరిగితే వారిని బ్రతికించడానికి108వాహనం ఏర్పాటు చేసిన మహనీయుడని,అదేవిధంగా పేదవాడికి పెద్ద జబ్బు వస్తే బ్రతికించడానికి ఆరోగ్యశ్రీ లాంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన గొప్ప నాయకుడు అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పలన ప్రభుత్వంలోను బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై అన్ని పథకాలు సక్రమంగా అందేలా ముందుకు సాగుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య,నాయకులు చిలుముల శంకర్,నయీం,చినరాజం,కంకటి శ్రీనివాస్,నిజాముద్దీన్, మహమ్మద్ గౌస్,లెంకల శ్రీనివాస్,గజ్జెల కృష్ణమోహన్,సబ్బని రాజనర్సు,కాసర్ల యాదగిరి,సోగాల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధుల నివారణ



**జమ్మికుంట,సెప్టెంబర్ 2 (నినాదం న్యూస్):**
పరిసరాల పరిశుభ్రత తోనే వ్యాధులను నియంత్రించవచ్చు అని డాక్టర్ హిమబిందు అన్నారు.జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొరపల్లి గ్రామములో సోమవారం డాక్టర్ హిమబిందు ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. 62మంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ముగ్గురు జ్వర పీడితులను గుర్తించి, వారి రక్త పూతల నమూనాలను సేకరించి వైద్య పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించారు. 3 గురికి ఆర్ డీ టి కిట్స్ ద్వారా పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా జమ్మికుంట లోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లో డాక్టర్ మహోన్నత పటేల్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహించి, 52 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఇద్దరు విద్యార్థులకు మలేరియా కిట్స్ ద్వారా మలేరియా జ్వర పరీక్షలు చేశారు. కొరపల్లి గ్రామములోని ప్రజలకు హాస్టల్ లోని విద్యార్థులకు వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై అవగహన కల్పించారు. వ్యక్తి గత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పై అవగహన కల్పించారు. దోమలు కుట్ట కుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి శుక్రవారం, మంగళవారం డ్రై డే కార్యక్రమము చేయాలనీ కొరపల్లి గ్రామస్తులకు సూచించారు. హాస్టల్ లోని విద్యార్థులకు చేతుల పరిశుభ్రత పై అవగహన కల్పించారు. ఈ వైద్య శిబిరములలో డాక్టర్ హిమబిందు, డాక్టర్ మహోన్నత పటేల్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎంలు రజిత, మంజుల, కె. రజిత హాస్టల్ ప్రిన్సిపాల్ లచ్చయ్య ఆశా కార్యకర్తలు ఇందిరా, రాజేశ్వరి, సంధ్య గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ వర్ధంతి పురస్కరించుకొని మదర్సలో పండ్లు పంపిణీ

### -జిల్లా మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్



**కరీంనగర్, సెప్టెంబర్ 2(నినాదం న్యూస్):**
మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రజాశేఖర్ రెడ్డి 15 వ వర్ధంతి సందర్భంగా, జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో 54 వ డివిజన్ కశ్మీర్ గడ్డ లోని మదర్శలో పిల్లలకు అరటి పళ్లు బిస్కట్ పాకెట్స్ పంచడం జరిగింది అనంతర జిల్లా చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ మాట్లాడుతూ, వైఎస్ఆర్ కృషి వల్లే ముస్లిం లకు 4% రిజర్వేషన్ వచ్చింది ఇవేకాక రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం 108, 104 అంబులెన్స్ లు షాది ముబారక్ కల్యాణ లక్ష్మీ ఇందిరమ్మ ఇళ్లు 1రూపాయికి కిలో బియ్యం ఇలా చాల మంచి పనులు చేసిన మహ గోప్ప మంచి వ్యక్తి మన రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మైనారిటీ నాయకులు నెహాల్, అహ్మద్, మొహమ్మద్ కలిముద్దీన్, ఎండీ ఫిరోజ్, మతీన్ ఖాన్, ఎండీ అజీం, అరిఫ్ ఖాన్, ఎండీ మతీన్ ఇబ్రహీం,చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ సబ్ ప్లాన్ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయండి

- ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశం
- ఎమ్మెల్యే డా కవ్వంపల్లి సత్యనారాయణ



**కరీంనగర్, సెప్టెంబర్ 2(నినాదం న్యూస్):**
ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో ఎస్సీ కాలనీల్లో రోడ్లు,డ్రైనేజీ పనులు చేపట్టేందుకు వీలుగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని మానకొండూర్ శాసన సభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఎల్ఎండీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, నియోజకవర్గా నికి ఎస్సీ సబ్ ప్లాన్ కింద మంజూరైన పది కోట్ల రూపా యలతో ఎస్సీ కాలనీల్లో పనులు పట్టాలని, ఇందుకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళికను వెంటనే తయారు చేయాలని కోరారు. షెడ్యూల్డ్ కులాల సామాజిక-ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక రూపొందిం చిందన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను వందశాతం పూర్తి స్థాయిలో వెచ్చించి పనులు పూర్తి చేయాలని, తద్వారా ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించడా నికి వీలుగా చిత్తశుద్ధితో పని చేయాలని ఆయన అధికారు లను కోరారు.ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ డిప్యూటీ ఇంజినీర్లు రవి ప్రసాద్, మంజుభార్గవి,ఏఈలు సురేందర్ రెడ్డి తిమ్మాపూర్, వెంకన్న మానకొండూర్, మల్లేశం శంకరపట్నం, స్నేహజ్యోతి గన్నేరువరం, సమ్మయ్య బెజ్జంకి, అజహర్ ఇల్లంతకుంట తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవోగా బాధ్యతల స్వీకరణ

**వెల్గటూర్,సెప్టెంబర్02(నినాదం న్యూస్):**
వెల్గటూర్ మండల నూతన ఎంపీడీవోగా వి.విజయ లక్ష్మి సోమవారం బాధ్యతలు స్వీకరించారు.గతంలో వెల్గటూర్ ఎంపీడీవో గా పని చేసిన రవీందర్ రెడ్డి పదవీ విరమణ చేయడంతో,అతని స్థానంలో జగిత్యాల ఎంపీడీవో గా విధులు నిర్వర్తించిన విజయ లక్ష్మి బదిలీపై వెల్గటూర్ ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయ సిబ్బంది ఆమెకు ఘన స్వాగతం పలికి పుష్ప గుచ్చాలు అందజేశారు.ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలం లోని సమస్యల పరిష్కారానికి అన్ని విధాల కృషి చేస్తానని,అన్ని వర్గాల నాయకులు,ప్రజాసంఘాల నాయకులు,ప్రజలు సహకరిం చాలని కోరారు.



# ఘనంగా మాజీ సిఎం స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

- మానకొండూరు ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ




**కరీంనగర్, సెప్టెంబర్ 2(నినాదం న్యూస్ ):**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయం తో పాటు నగరంలోని పలుచోట్ల నేడు ఘనంగా నివాళులు అర్పిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.మొదట డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మానకొండూరు ఎమ్మెల్యే కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమక్షంలో వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పిస్తూ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, ఏపీసీసీ అధ్యక్షులుగా, సీఎల్పీ నాయకులుగా, పార్లమెంటు సభ్యులుగా పనిచేశారని, పార్టీ అధికారంలో లేనప్పుడు అధిష్టానాన్ని ఒప్పించి అందరినీ ఏకతాటిపైకి తెచ్చి పార్టీని అధికారంలోకి తెచ్చాడని చేవెళ్ల నుండి ఇచ్చాపురం వరకు 1600 కిలోమీటర్ల పాదయాత్ర చేసి ప్రజల సాధక బాధలు తెలుసుకొని అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా సమస్యలను పరిష్కరించిన ప్రజా నాయకుడని, వృత్తి రీత్యా డాక్టర్ అయినా ప్రజాసేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చారని, పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ,రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, 108, 104 వాహనాలతో పేద ప్రజలకు ప్రీతి పాత్రులైనారని, ఉచిత విద్యుత్ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి సంతకం పెట్టి ఇచ్చిన మాట నిలుపుకున్న వ్యక్తి అని, సెప్టెంబర్ 2న రచ్చబండ కార్యక్రమానికి వెళుతూ దురదృష్టం వశాత్తు హెలికాప్టర్ ప్రమాదంలో మరణించి పేద ప్రజలందరికీ దూయం అయ్యారని అన్నారు.జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు, ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మాతా శిశు హాస్పిటల్లో గర్భిణి మహిళలకు పండ్లు మరియు బ్రెడ్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఆయన సేవలు మరువలేనివని అప్పటి ఉమ్మడి రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేపట్టి ప్రజల్లో ఉన్న సమస్యలను తెలుసుకొని ఆ సమస్యలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ ఏజెండాను ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలతో పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యంగా రైతుల పాలిట ఉచిత విద్యుత్తు, రైతు రుణమాఫీ 108 జలయజ్ఞం ఫీజు రియంబర్స్మెంట్ వంటి అనేక కార్యక్రమాలతో పేద ప్రజల పేద రైతుల పాలిట దేవుడయ్యాడని పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని రాజశేఖర్ రెడ్డి నిరూపించారని అన్నారు.ఈ కార్యక్రమాలలో కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, వైద్యుల అంజన్ కుమార్, ఏండి తాజ్, కర్ర సత్య ప్రసన్న రెడ్డి,పులి ఆంజనేయులు గౌడ్, మడుపు మోహన్, శ్రావణ్ నాయక్, ఆకారపు భాస్కర్ రెడ్డి, , ఎస్ కె సిరాజు హుస్సేన్, మొరంపల్లి రమణారెడ్డి, నందగిరి రవీంద్రాచారి, తాళ్లపల్లి సంపత్ గౌడ్, కామెడ్డి రాంరెడ్డి, గడ్డం విలాస్ రెడ్డి, లింగంపల్లి బాబు,కల్వల రామచందర్ ,బొబ్బిలి విక్టర్, పడిశెట్టి భూమయ్య, ముల్కల ప్రవీణ్, వంగల విద్యాసాగర్, కుర్ర పోచయ్య, అహమ్మద్ అలీ, నాగుల సతీష్, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, దన్న సింగ్, మంద మహేష్ , చింతల కిషన్, స్వప్నశ్రీ, సతీష్ రావు, కటకం కృష్ణ, వెన్నం రజిత, రామిడి తిరుపతి, కోడూరు రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మానవసేవే మాధవసేవ

- శ్రీరామ సాయి వృద్ధాశ్రమంలో దుస్తుల పంపిణీ. వృద్ధులకు సేవ చేస్తే దేవుడికి సేవ చేసినట్లే
- కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిన బచ్చు శివకుమార్ దంపతులు



**జమ్మికుంట, సెప్టెంబర్ 2 (నినాదం న్యూస్) :**
ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ రామ సాయి మానవ సేవ చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో సోమవారం ఆశ్రమ ప్రధాన కార్యదర్శి బచ్చు శివకుమార్ అన్నదానం నిర్వహించి కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. సోమవారం శివకుమార్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని వృద్ధాశ్రమంలో ఉంటున్న మహిళలకు చీరలు పురుషులకు లుంగీలు పంపిణీ చేశారు. అనంతరం వారికి పండ్లు స్వీట్లు పంచిపెట్టి పసందైన భోజనాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వృద్ధాశ్రమం చైర్మన్ ఎలిమిళ్ళ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, శివకుమార్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించి వృద్ధులకు బట్టలు పండ్లు స్వీట్లు పంపిణీ చేసిన బచ్చు శివకుమార్ దంపతులను ఆయన అభినందించారు. ఇకపై శివకుమార్ చేసిన విధంగానే ఎవరైనా సరే వారి పుట్టినరోజు కావచ్చు పెళ్లి రోజు లేక మరేదైనా కార్యక్రమానికి అన్నదానం చేయాలనుకునే వారు 2100 ఆశ్రమంలో చెల్లించి ఇక్కడ అన్నదానం నిర్వహించు కోవచ్చని వారితోపాటు అన్నదానం చేసేవారు వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన వచ్చునని వారు తెలిపారు. వారికి కావలసిన సదుపాయాలు ఆశ్రమ నిర్వాహకులు ఏర్పాటు చేస్తారని కేవలం రెండు వేల ఒక వంద రూపాయలు చెల్లించి రసీదు పొందితే చాలని వారు తెలిపారు. ఇకపై ఎవరైనా ఇలాంటి కార్యక్రమాలు ఇక్కడ జరుపుకుంటే వారికి పుణ్యం తో పాటు పెద్దల ఆశీర్వాదం కూడా లభిస్తుందని వృద్ధులకు సేవ చేస్తే ఆ భగవంతుడికి సేవ చేసినట్లే అని ఆయన అన్నారు. ఎంతోమంది తమ పుట్టినరోజు పెళ్లి రోజు ల సందర్భంగా వృధా ఖర్చులు పెడతారని అలా కాకుండా ఇలాంటి వృద్ధాశ్రమంలో భగవంతుని స్వరూపులైన వృద్ధుల మధ్య జరుపుకుంటే బాగుంటుందని వారు సూచించారు. అనంతరం బచ్చు శివకుమార్ దంపతులను ఆశ్రమ కమిటీ సభ్యులు చిరు సత్కారం చేశారు. భవిష్యత్తులో తమ వంతు సహాయ సహకారాలు ఆశ్రమానికి అందిస్తామని ఆశ్రమ నిర్వాహకులకు వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శివకుమార్ సన్నిహితులు ఈ యాంసాని సమ్మయ్య తో పాటు ఆశ్రమ నిర్వాహకులు వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**జగిత్యాల, సెప్టెంబర్ 2 (నినాదం న్యూస్):**
ఎస్ కే ఎన్ ఆర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జగిత్యాల లో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపకుల పోస్ట్ లకు అర్హులైన వారినుండి దరఖాస్తులను ఆహ్వానిస్తుందని కళాశాల ప్రిన్సిపల్ ప్రో. ఏ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీల వివరాలు: ఆంగ్లం - 3 , తెలుగు 3, కామర్స్ -2, హిస్టరీ 1, మ్యాథమెటిక్స్ 1 ఫిజిక్స్ 1, ఖాళీలు ఉన్నాయని తెలిపారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో కనీసం 55 శాతం మార్కులుండి, ఎస్సీ ఎస్టీలకు 50 శాతం మార్క్స్ ఉండాలన్నారు. నెట్, సెట్, పీహెచ్ డి, కలిగిన అభ్యర్థులకు, టీచింగ్ లో అనుభవం ఉన్న వారికి వెయిటేజ్ ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు కళాశాలలో 2.09.2024 నుండి 05.09.2024 వరకు కార్యాలయ సమయంలోనే బయోడెటా, ఒక సెట్ సర్టిఫికెట్ల జిరాక్స్ పత్రాలు సమర్పించి 6వ తేధిన ఉదయం 10.00 గంటలకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో పాటుగా నేరుగా సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ కు హాజరు కావాలని తెలిపారు. అర్హతలు కల్గి, టీచింగ్ లో అనుభవంగల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. వివరాలకు ఎస్కేఎన్ఆర్ కళాశాల అకడమిక్ కోఆర్డినేటర్ సాయి మధుకర్ ను 8121513671 నంబర్ కు సంప్రదించాలని కోరారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

- కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు సహాయం చేయడంలో వివక్ష చూపదు
- దొంతి గోపి, 30వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



**కరీంనగర్, సెప్టెంబర్ 2(నినాదం న్యూస్ ):**
నగరంలోని మారుతి నగర్ 30వ డివిజన్ లో అనుకోని ఆరోగ్య సమస్యలతో అనారోగ్యానికి గురై వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధిని ఆశ్రయించిన డివిజన్ కు చెందిన వంగల లక్ష్మి, నాగుల దివ్య బాధితులకు మంజూరు అయిన సీఎం సహాయ నిధి చెక్కులను నేడు డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతి గోపి గారు డివిజనుకు చెందిన కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, కోటేశ్వర్ తదితరులతో కలిసి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా నిరుపేదలకు, అభాగ్యులకు తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, ఇప్పటికే ఆపద సమయంలో ప్రభుత్వాన్ని ఆశ్రయించిన పేదలందరికీ వివక్ష లేకుండా ఆర్థిక సహాయం అందించడంతోపాటు అత్యవసర చికిత్సల నిమిత్తం ఎల్ఓసి మంజూరు చేసి ఎంతోమంది ప్రాణాలు నిలిపేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తుందని అన్నారు.డివిజన్ వాసులకు సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం కోసం సహకరించిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ , కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపిన దొంతి గోపి

# ప్రశాంతమైన వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి

- మండపాల వద్ద అసాంఘిక కార్యక్రమాలు చేపడితే కఠిన చర్యలు తప్పవు
- మండపాల వద్ద భక్తి పాటలు తప్ప రాజకీయాల పాటలు నిషేధం
- డీజే లకు, పెద్ద స్పీకర్లకు అనుమతులు లేవు హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి



**జమ్మికుంట, సెప్టెంబర్ 2 (నినాదం న్యూస్):**
ఈనెల 7న జరగనున్న గణపతి నవరాత్రోత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రశాంతమైన వాతావరణంతో జరుపుకోవాలని హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి అన్నారు. సోమవారం డివిజన్ స్థాయిలోని అన్ని శాఖల అధికారులతో హుజురాబాద్ లోని సిటీ సెంట్రల్ లో జరిగిన గణపతి నవరాత్రోత్సవ అవగాహన సదస్సు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. హుజురాబాద్ డివిజన్ మొత్తం గతంలో కంటే ఈ ఏడాది 50కి పైగా అధికంగా వినాయక ప్రతిమలతో పూజలు నిర్వహించే అవకాశం ఉందని మొత్తంగా 950 నుంచి 1000 మధ్యలో ఉంటాయన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే కమిటీ సభ్యులు మండపాల వద్ద చాలా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే మండపాల వద్ద ఏర్పాటు చేసే లైట్లకు సంబంధించి విద్యుత్ తీగలు సరిగా ఉండేలా చూసుకోవాలని, వర్షాకాలం కావడంతో ముఖ్యంగా విద్యుత్ విషయంలో సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు సలహాలు తీసుకుంటూ జాగ్రత్తగా విద్యుత్ సరఫరా చూసుకోవాలన్నారు. ప్రతి మండపం వద్ద నవరాత్రి ఉత్సవాలు ముగిసే వరకు రాత్రి సమయంలో ఇద్దరు ముగ్గురు నిర్వాహకులు ఉండాలని అన్నారు. ఎవరు లేనట్లయితే అర్ధరాత్రి వేళ ఏమైనా జంతువులు వచ్చి లడ్డూను, సామాగ్రిని పాడు చేసే అవకాశం ఉంటుందన్నారు. అలాగే సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మరాదని, ఏదైనా సమస్య ఉన్న లేక సమాచారం కావాలన్నా వెంటనే పోలీస్ అధికారులను సంప్రదించాలన్నారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వాట్సాప్ లో గ్రూపు ఏర్పాటు చేయనున్నామని, అందులో నిర్వాహకులతో పాటు అన్ని విభాగాల అధికారులు ఉంటారని ఏ సమస్య ఉన్న అందులో సమాచారం ఇస్తే వెంటనే అధికారులు స్పందించి ఆ సమస్యను పరిష్కరిస్తారని అన్నారు. నవరాత్రి ఉత్సవాల్లో మండపాల వద్ద ఉండే యువకులు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా గణపతి మండపాల వద్ద భక్తి భజన పాటలు తప్ప రాజకీయ నాయకుల పాటలు వేయరాదని ఆయన తెలిపారు.నిమజ్జనం సందర్భంగా పోలీసు అధికారుల సూచనల మేరకు నిమజ్జనం చేయాలని, డీజే లకు పెద్ద స్పీకర్లకు ఎట్టి పరిస్థితిలో అనుమతి ఉండదని గుర్తుంచుకోవాలన్నారు. డీజే లు పెడితే సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేష్ బాబు, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ చందులాల్, ఎమ్మార్వోలు కనకయ్య, రమేష్ బాబు, రాణి, లక్ష్మణ్, మున్సిపల్ కమిషనర్లు సమ్మయ్య, ఆయాజ్, ఎలక్ట్రిసిటీ ఏ.డి శ్రీనివాస్ ఏ.ఈలు శ్రీనివాస్ గౌడ్, వీరాచారి, హుజురాబాద్ టౌన్ సిఐ తిరుమల్ గౌడ్, రూరల్ సీఐ పులి వెంకట్ గౌడ్, జమ్మికుంట టౌన్ సిఐ వరగంటి రవి, రూరల్ సీఐ కిషోర్, ఎస్సైలు యూనస్ అహ్మద్ అలీ, ఆరోగ్యం, రవి తోపాటు వివిధ విభాగాల అధికారులతో పాటు గణేష్ మంటపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ కార్యాలయంలో

## ఘనంగా వైయస్ఆర్ వర్ధంతి



**కరీంనగర్, సెప్టెంబర్ 2(నినాదం న్యూస్ ):**
ప్రజా నాయకుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా నగర కాంగ్రెస్ కార్యాలయంలో వై యస్ ఆర్ చిత్ర పటానికి సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి గా వై యస్ ఆర్ పెట్టిన పథకాల వల్ల కొన్ని లక్షల కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాయని ఆరోగ్యశ్రీ, ఫీజ్ రియంబర్స్ మెంట్ రైతులకు ఉచిత విద్యుత్తు ఇలా ఎన్నో పథకాలు పెట్టిన ఘనత వై యస్ ఆర్ దే అని నరేందర్ రెడ్డి అన్నారు.హెల్ప్ డెస్క్ ప్రారంభించిన సుడా చైర్మన్ ప్రజల కష్టాన్ని తన కష్టంగా భావించి వాటికి అక్కడికక్కడే పరిష్కారం చూపించిన మహనీయుడు దివంగత ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి.నేడు ఆయన వర్ధంతి సందర్భంగా నగర కాంగ్రెస్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, సిఎంఆర్ ఫ్ తో పాటు ఆరు గ్యారంటీలకు సంబంధించిన అవగాహన వివిధ సమస్యల పరష్కారానికై హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని నరేందర్ రెడ్డి అన్నారు.ఎండి తాజ్,కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్,సమద్ నవాబ్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,దండి రవీందర్,జీడి రమేష్,ఖమ్రొద్దిన్,ఎండి చాంద్,మ్యాకల నర్సయ్య,అస్తపురం రమేష్,షబానా మహమ్మద్, మహాలక్ష్మి, తిరుమల పాల్గొన్నారు.

# మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం

### కరీంనగర్ ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీలత




**కరీంనగర్, సెప్టెంబర్ 2(నినాదం న్యూస్ ):**
మహిళలు,యువతులు,బాలికలు ఆకతాయిల వలన గానీ, మరే విధమైన వేధింపుల వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా షీ టీం లేదా ఉమెన్ పోలీస్ స్టేషన్ పోలీసులను సంప్రదించవచ్చని కరీంనగర్ ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీలత ఒక ప్రకటకనలో తెలిపారు.కరీంనగర్ భగత్ నగర్ లోని బీసీ వెల్ఫేర్ బాలికల హాస్టల్ నందు సోమవారంనాడు షీ టీం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమెన్ పోలీస్ స్టేషన్ షీ టీమ్స్ ఇంచార్జి ఇన్స్పెక్టర్ శ్రీలత మాట్లాడుతూ,కమిషనరేట్ వ్యాప్తంగా మహిళల రక్షణ కోసం షీటీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు,మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటా మన్నారు.కళాశాల, పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్,ఈవ్ టీజింగ్ లకు గురైనా, మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా, బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు గురైన వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని ఇన్స్పెక్టర్ శ్రీలత తెలిపారు. షీటీమ్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ ద్వారా మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని, వాటిలో ఫొటోలు,వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నేరుగా సంప్రదించలేని వారు 8712670759 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ గడిచిన ఆగస్టు నెలలో అందిన ఫిర్యాదులలో ఆరు 06 క్రిమినల్ కేసులు నమోదు చేశామని, 21 మందికి వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ చేశామని తెలిపారు. వివిధ పాఠశాలలు, కళాశాలలో, పబ్లిక్ ప్రదేశాలలో 20కి పైగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, 65 హాట్స్పాట్ లలో నిఘావుంచగా 11మంది పోకిరిలను పట్టుకొని వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఒంటరిగా ప్రయాణిస్తున్న మహిళలు తెలంగాణ రాష్ట్ర పోలీసు వారు ప్రవేశపెట్టిన టీ సేఫ్ ఆప్ ని వినయోగించుకోవాలని మీ ప్రయాణం లో భరోసానిస్తుందని తెలిపారు.

## ఇమ్యూనిటీ ఆరోగ్యానికి
# రక్షరేకు

రోగ నిరోధక శక్తి మనకు ప్రకృతి సిద్ధంగానే వస్తుంది. అయితే, కాలంతోపాటు మన జీవనశైలి, ఆహారపు అలవాట్లు మారిపోతున్నాయి. దీంతో మనలో స్వయం సిద్ధంగా ఉండే రోగ నిరోధక శక్తి తగ్గిపోయి చిన్నపాటి ఇన్ఫెక్షన్లకే అనారోగ్యం బారినపడే పరిస్థితులు తలెత్తుతున్నాయి. ఒకప్పుడైతే ఎంత పెద్ద జ్వరం వచ్చినా ఇంటి చిట్కాలతోనే నయం చేసుకునేవాళ్లు. ఇప్పుడు మాత్రం చిన్నపాటి జలుబును కూడా తట్టుకునే పరిస్థితి లేదు. మందుబిళ్ల నోట్లో పడాల్సిందే! కారణం మన శరీరంలో రోగ నిరోధక శక్తి తగినంతగా లేకపోవడమే. ఈ క్రమంలో అసలు రోగ నిరోధక శక్తి అంటే ఏంటి? అది మనకు ఎలా సమకూరుతుంది? ఈ ఇమ్యూనిటీ పవర్ పెరగాలంటే ఎలాంటి ఆరోగ్య సూత్రాలు పాటించాలి? ఏ ఆహారం తీసుకోవాలి? మొదలైన విషయాలను నేటి ఊపిరిలో తెలుసుకుందాం.





ప్రతి మనిషిలో రోగ నిరోధక శక్తి (ఇమ్యూనిటీ) అనేది ప్రకృతి సిద్ధంగానే సమకూరి ఉంటుంది. మన రక్తంలోని తెల్ల రక్తకణాలు శరీరానికి సైనికుల్లా పనిచేస్తాయి. ఇవి బయటి పరిసరాల నుంచి దాడిచేసే ఇన్ఫెక్షన్లు, బ్యాక్టీరియాను శరీరంలోకి చొరబడకుండా రక్షిస్తాయి. ఒకవేళ కొవిడ్ 19 లాంటి వైరస్‌లు శరీరంలోకి ప్రవేశిస్తే, వాటితో తెల్ల రక్తకణాలు పోరాడతాయి.

**ఈ కాలాల్లో అత్యవసరం...** రోగ నిరోధక శక్తి అనేది వర్షకాలం, శీతకాలంలో అత్యవసరం. ఎందుకంటే వానాకాలం, చలికాలంలో డెంగీ, మలేరియా, ఫ్లూ వంటి సీజనల్ వ్యాధులు ఎక్కువగా ప్రబలుతుంటాయి. వీటిని సమర్థంగా ఎదుర్కోవడానికి మన శరీరంలో తగినంత రోగ నిరోధక శక్తి ఉండాలి. ఈ పవర్ లేకపోతే వచ్చిన వ్యాధులు త్వరగా తగ్గకపోవడమే కాకుండా రోగి తీవ్ర అనారోగ్యానికి గురవుతాడు. తరచూ వ్యాధుల బారినపడాల్సిన పరిస్థితి దాపురిస్తుంది. ప్రధానంగా వేసవి నుంచి వర్షకాలానికి మారుతున్న సంధి దశలో శరీరానికి ఇమ్యూనిటీ ఎంతో అవసరం. వానాకాలంలో సాధారణంగా డెంగీ, చికున్‌గున్యా, మలేరియా, టైఫాయిడ్ వంటి విషజ్వరాలు వస్తుంటాయి. రోగ నిరోధక శక్తి బాగా ఉన్నవారిలో బయటినుంచి యాంటి బయాటిక్స్ అవసరం లేకుండానే ఇలాంటి జ్వరాలను శరీరం తట్టుకుంటుంది. ఇక మనలో ఇమ్యూనిటీ పవర్ పెరగడానికి కొన్ని ప్రాథమిక జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుంది. రోజువారి జీవనశైలి, ఆహారపు అలవాట్లలో స్వల్ప మార్పులు చేసుకోవడం వల్ల దీర్ఘకాలికంగా మంచి ఫలితాలు ఒనగూరుతాయి.

**ఇమ్యూనిటీకి బాటలు...**
వ్యక్తిగత పరిశుభ్రత పట్ల శ్రద్ధ చూపాలి. బయటికి వెళ్లి వచ్చిన వెంటనే, భోజనానికి ముందు, మల, మూత్ర విసర్జన తర్వాత కాళ్లు, చేతులను శుభ్రంగా కడుక్కోవాలి. రోగ నిరోధక శక్తి పెరగడానికి ఆహారపు అలవాట్లతోపాటు వ్యాయామం, తగినంత నిద్ర కూడా చాలా అవసరం. రోజుకు కనీసం 40 నిమిషాల చొప్పున వారంలో 5 రోజులు వ్యాయామం చేయడం మంచిది. నడకకు వెళ్లే వాళ్లు రోజుకు కనీసం ఏడు వేల నుంచి ఎనిమిది వేల అడుగులు వేయాలి. డెస్క్ ఉద్యోగాల్లో ఉన్నవాళ్లు గంటకు ఒక్కసారైనా కూర్చున్న చోటు నుంచి లేచి, కొంచెం దూరం నడవాలి. స్కిప్పింగ్ వల్ల కాళ్ల కండరాలు, రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. 60 ఏళ్లు దాటినవాళ్లు స్కిప్పింగ్ చేయలేని పరిస్థితుల్లో సైక్లింగ్ చేయవచ్చు. వయసులో ఉన్నవాళ్లయితే జాగింగ్, రన్నింగ్, స్విమ్మింగ్ చేయడం ఉత్తమం. లేదంటే శారీరక, మానసిక ఉల్లాసాన్ని ఇచ్చే ఏవైనా క్రీడలు ఆడాలి. యోగా చేస్తే శరీరం ఫ్లెక్సిబిలిటీ పెరుగుతుంది. ప్రాణాయామం వల్ల మెదడు, ఇతర అవయవాలకు తగినంత ఆక్సిజన్ అందుతుంది.

**ఆహారంతో రోగ నిరోధకత...**
రోగ నిరోధక శక్తిని పెంచుకోవాలంటే విటమిన్-సి, విటమిన్-ఇ ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలి.



వీటిలో యాంటిఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తి పెరగడంలో ఎంతో దోహదపడతాయి. పల్లీలు, పిస్తాపప్పు, ఎండుద్రాక్ష, కుంకుమపువ్వులో సరిపడా యాంటి ఆక్సిడెంట్స్ ఉంటాయి. పసుపు, తులసి, అల్లం, వెల్లుల్లిలో యాంటి ఆక్సిడెంట్లతోపాటు యాంటిబ్యాక్టీరియల్ గుణాలు కూడా ఉంటాయి. ప్రతిరోజూ చాయ్‌లో అల్లం లేదా తులసి, పాలల్లో అయితే పసుపు వేసుకుని తాగడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దానిమ్మ, స్ట్రాబెర్రీ, కర్బూజ, తర్బూజ పళ్లు తింటే శరీరానికి తగినన్ని విటమిన్లు, యాంటి ఆక్సిడెంట్స్ పుష్కలంగా దొరుకుతాయి. ఇవి కూడా రోగ నిరోధక శక్తి పెరగడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి. సమతుల ఆహారానికి పెద్దపీట వేస్తూనే, ధూమపానం, మద్యపానం లాంటి దుర్వ్యసనాలను వదిలించుకోవాలి.

**విటమిన్-సి ఉన్న పదార్థాలు...**
నారింజ, బత్తాయి, నిమ్మ మొదలైన సిట్రస్ జాతి పళ్లు, విటమిన్-ఇ ఉన్న పదార్థాలు, అవకాడో, కివీ, బాదం, పాలకూర, బొప్పడి పండు,

**ఆహారంతోపాటు హైడ్రేషన్..**
వర్షకాలం, చలికాలంలో రోజుకు 2 నుంచి 3 లీటర్ల నీరు, వేసవిలో అయితే 4 లీటర్ల నీరు తప్పనిసరిగా తాగాలి. వానాకాలంలో కూరగాయలు, ఆకుకూరలు శుభ్రంగా కడిగాకే వాడుకోవాలి. వర్షకాలంలో టైఫాయిడ్ సహా వివిధ వ్యాధులు రావడానికి కలుషితమైన నీరే ప్రధాన కారణం. కాబట్టి వర్ష రుతువులో బయటి ఆహార పదార్థాలను సాధ్యమైనంత వరకు దూరం పెట్టడమే ఉత్తమం. ఇక మాంసాహారులు మాంసాన్ని చక్కగా శుభ్రం చేసి బాగా ఉడికించి తినాలి. చేపల్లో విటమిన్- ఇ, ఒమేగా- 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండెకు మేలుచేస్తాయి.

**మంచి నిద్ర ఎంతో మంచిది...**
మనిషికి ఆహారం, వ్యాయామం ఎంత ముఖ్యమో నాణ్యమైన నిద్ర అంతే ప్రధానం. ప్రతిరోజూ వయసుతో నిమిత్తం లేకుండా కనీసం ఆరు నుంచి ఎనిమిది గంటల నాణ్యమైన నిద్ర అవసరం. రాత్రివేళ త్వరగా పడుకుని పొద్దునే తొందరగా లేచి చేసే వ్యాయా మం మంచి ఫలితాలను ఇస్తుందని వివిధ అధ్యయనాలు వెల్లడించాయి. సరైన నిద్ర వల్ల శరీరంలో హార్మోన్ల సమతుల్యత ఏర్పడుతుంది. త్వరగా లేచి వ్యాయామం చేయడం వల్ల ఒత్తిడి కూడా తగ్గుతుంది. మన రోగ నిరోధక శక్తి తగ్గడంలో ఒత్తిడికీ పాత్ర ఉంటుంది. కాబట్టి మానసిక ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహించాలి.

**జాగ్రత్తలే కీలకం...**
ఫ్లూ వంటి విషజ్వరాలు వ్యాపించకుండా ఉండాలంటే బయటికి వెళ్లినప్పుడు మాస్క్ ధరించాలి. ప్రతి సంవత్సరం ఫ్లూ లాంటి విషజ్వరాలకు టీకాలు వేయించుకుంటే ఇన్ఫెక్షన్ల వల్ల తలెత్తే ఇబ్బందులు చాలావరకు తగ్గుతాయి. పెంపుడు జంతువులకు టీకాలు వేయించాలి. జంతువుల ద్వారా సోకే ఇన్ఫెక్షన్ల గురించి అవగాహన పెంచుకోవాలి. తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. రోజూ పొద్దునే ఓ ఇరవై నిమిషాలపాటు ఎండలో గడిపితే శరీరంలో విటమిన్ డి తగినంతగా ఉత్పత్తి అవుతుంది. రోగ నిరోధక శక్తి నిర్వహణలో విటమిన్- డి కూడా కీలకపాత్ర పోషిస్తుంది.

విటమిన్- డి తక్కువ ఉన్నవాళ్లు డాక్టర్ల సూచన మేరకు సప్లిమెంట్స్ తీసుకోవాలి. జ్వరం, దగ్గు, జలుబు, ర్యాషెస్ వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. రోగ నిరోధక శక్తి పెరగడానికి వ్యాయామం, ఆహారం మాత్రమే కాకుండా ఇతర జాగ్రత్తలు కూడా తీసుకోవాలి. ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాలి.

అవని

## వర్షాకాలంలో ఈ ఆహారంతో అర్థరైటిస్ సమస్యలకు చెక్



అర్థరైటిస్, ఇన్‌ఫ్లమేషన్‌తో బాధపడేవారిని వర్షాకాలం మరింత వేధిస్తుంది. వాతావరణ మార్పులు, తేమ పెరగడం వంటి కారణాలతో వర్షాకాలంలో అర్థరైటిస్‌తో బాధపడేవారిలో నొప్పి, వాపు వంటి లక్షణాలు తీవ్రమవుతాయి. యాంటీ ఇన్‌ఫ్లమేటరీ ఆహారాలు తీసుకోవడం ద్వారా ఈ లక్షణాల నుంచి కొంత ఉపశమనం పొందవచ్చని న్యూట్రిషనిస్టులు చెబుతున్నారు. వీటిలో పసుపు ముందువరసలో నిలుస్తుంది. పసుపులో ఉండే కర్కుమిన్ అనే పవర్‌ఫుల్ యాంటీ ఇన్‌ఫ్లమేటరీ పదార్థం జాయింట్ పెయిన్‌ను, స్టిఫ్‌నెస్‌ను తగ్గించి నొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తుంది. ఇక అల్లంలో ఉండే జింజరాల్ వంటి యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ పదార్థాలు శరీరంలో ఇన్‌ఫ్లమేటరీ మాలిక్యూల్స్ తయారీని నిరోధించడంతో అర్థరైటిస్ లక్షణాలను తగ్గిస్తుంది. సల్ఫర్ పదార్థాలు అధికంగా ఉండే వెల్లుల్లిని తీసుకోవడం ద్వారా ఇమ్యూనిటీ బలోపేతమై వర్షాకాలంలో అధికంగా ఉండే ఇన్ఫెక్షన్స్ ముప్పు నుంచి మనల్ని రక్షిస్తుంది. బ్లూ బెర్రీస్, బ్లాక్‌బెర్రీస్ సహా ఆకుకూరలు, ఆలివ్ ఆయిల్‌ను తరచూ తీసుకోవడం ద్వారా ఈ లక్షణాల నుంచి కొంత మేర ఉపశమనం లభిస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. ఇక వర్షాకాలంలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ ఆహార పదార్థాల గురించి తెలుసుకుందాం..
పసుపు, అల్లం,వెల్లుల్లి, బెర్రీస్, ఆకుకూరలు, ఆలివ్ ఆయిల్, నట్స్, ఫ్యాటీ ఫిష్, గ్రీన్ టీ, చియా సీడ్స్

నినాదం నిఖార్సైన జర్నలిజం
మార్కెట్
NINADAM
MARKET

## కర్వ్ పెట్రోల్, డీజిల్ వెర్షన్ కార్లను
## మార్కెట్‌లోకి లాంచ్ చేసిన టాటా



ప్రముఖ దేశీయ ఆటోమొబైల్ దిగ్గజం టాటా మోటార్స్ ఇటీవల లాంచ్ చేసిన కర్వ్ ఐసీఈ మోడల్‌ను మార్కెట్‌లోకి విడుదల చేసింది. కాంపాక్ట్ ఎస్‌యూవీ విభాగంలో కర్వ్ మోడల్ కార్‌ను టాటా రూ.9.99 లక్షల ప్రారంభ ధరకే మార్కెట్‌లోకి తీసుకువచ్చింది. ప్రముఖ దేశీయ ఆటోమొబైల్ దిగ్గజం టాటా మోటార్స్ ఇటీవల లాంచ్ చేసిన కర్వ్ ఐసీఈ మోడల్‌ను మార్కెట్‌లోకి విడుదల చేసింది. కాంపాక్ట్ ఎస్‌యూవీ విభాగంలో కర్వ్ మోడల్ కార్‌ను టాటా రూ.9.99 లక్షల ప్రారంభ ధరకే మార్కెట్‌లోకి తీసుకువచ్చింది. టాప్ మోడల్ ధర రూ.17.69లక్షల వరకు ఉంటుంది. అయితే, ఇవన్నీ ఎక్స్‌షోరూం ధరలు కాగా.. అక్టోబర్ 31 వరకు బుకింగ్ ఉండగా.. ధరలు తక్కువే లభించనున్నాయి. ఆ తర్వాత ధరలు పెరిగే అవకాశం ఉంటుందని కంపెనీ పేర్కొంది. టాటా కర్వ్ స్మార్ట్, ప్యూర్, క్రియేటివ్, అచీవ్ అనే నాలుగు ట్రిమ్ స్థాయిల్లో అందుబాటులో ఉంటుంది. కర్వ్‌లో పలు సబ్ వేరియంట్స్ సైతం అందుబాటులో ఉన్నాయి. ఆసక్తికరమైన విషయమేంటంటే టాటా కర్వ్ యూఎస్‌వీ సెగ్మెంట్‌లో 11వ వాహనం. కర్వ్ ఐసీఈ, ఎలక్ట్రికల్ వెర్షన్ రెండూ టాటా అట్లాస్ ప్లాట్‌ఫారమ్‌పై ఆధారపడి ఉంటాయి. వాటి డిజైన్స్ సైతం ఒకేలా ఉంటుంది. అయితే, లుక్‌పరంగా టాటా కర్వ్ ఈవీ కంటే భిన్నంగా కనిపించేలా స్వల్పంగా మార్పులు చేసింది. కర్వ్ ఇంజిన్‌ను కూల్ చేసేందుకు వెంట్‌లతో కూడిన ఫ్రంట్ గిల్‌ను ఏర్పాటు చేసింది. అలాగే, ఎయిర్ డ్యామ్ విభిన్నంగా రూపొందించింది. అలాగే 18 అంగుకులాల అల్లాయ్ వీల్స్ సైతం కర్వ్ ఈవీ కంటే భిన్నంగా కనిపిస్తాయి. ఈవీ బ్రాండింగ్‌కు బదులుగా కేవలం 'కర్వ్' బ్రాండ్‌తో వస్తుంది. ఈవీ వెర్షన్ తరహాలోనే టాటా కర్వ్ ఐసీఈ ఫ్లష్ డోర్ హ్యాండిల్స్, కనెక్టెడ్ ఎల్ఈడీ టెయిల్ లైట్లు, వెనుక భాగంలో రూఫ్ స్పాయిలర్ డిజైన్ ఉంటుంది. టాటా కర్వ్‌లో గెస్చర్ కంట్రోల్స్‌తో కూడిన పవర్డ్ టెయిల్ గేట్ ఉంటుంది. టాటా కర్వ్ ఇంటీరియర్‌లో డ్యూయెల్ టోన్, బ్లాక్ థీమ్‌ని కలిగి ఉంది. అయితే, ఇవి ఈవీ మోడల్స్‌లోనూ ఉన్నందున.. ట్రిమ్‌లెవల్‌ను బట్టి ఆప్షన్‌ని అందించనున్నది. టాటా కర్వ్ స్టాండర్డ్ డివైజ్‌ల జాబితాలో 4 స్పోక్ వీల్, వైర్లెస్ యాపిల్ కార్?ప్లే, ఆండ్రాయిడ్ ఆటోతో కూడిన 12.3 ఇంచ్? ఇన్ఫోటైన్మెంట్ సెటప్, 10.25- ఇంచ్? డిజిటల్ ఇన్?స్ట్రుమెంట్ క్లస్టర్, 9 స్పీకర్స్ జేబీఎల్ సౌండ్ సిస్టమ్, వైర్లెస్ ఫోన్ ఛార్జర్ సైతం ఉన్నాయి. ధర విషయానికి వస్తే 1.2 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్, మాన్యువల్ గేర్‌బాక్స్ ఎంపికతో టాటా కర్వ్ బేస్ మోడల్ స్మార్ట్ వేరియంట్ ధర రూ.9.99 లక్షలుగా నిర్ణయించింది. ప్యూర్ ప్లస్ వేరియంట్ ధర రూ.10.99 లక్షలు, క్రియేటివ్ వేరియంట్ రూ.12.19 లక్షలు, క్రియేటివ్ ఎస్ వేరియంట్ రూ.12.69 లక్షలు, క్రియేటివ్ ప్లస్ ఎస్ వేరియంట్ రూ.13.69 లక్షలుగా నిర్ణయించింది. 1.2 లీటర్ టర్బో జీడీఐ పెట్రోల్ ఇంజిన్, టాటా కర్వ్ మ్యాన్యువల్ ట్రాన్స్‌మిషన్‌తో కూడిన క్రియేటివ్ ఎస్ వేరియంట్ ధర రూ.13.99 లక్షలుగా నిర్ణయించింది. క్రియేటివ్ ఎస్ వేరియంట్ ధర రూ.14.99 లక్షలు, అన్‌కంప్లీటెడ్ ఎస్ ధర రూ.15.99లక్షలుగా ఉండనున్నది. అయితే, ఇవన్నీ ప్రారంభ ధరలు కాగా.. అక్టోబర్ 31 వరకు కొనుగోలు చేసిన వరకు మాత్రమే ఈ ప్రయోజనం పొందనున్నారు. ఈ టాటా కర్వ్ ఎస్‌యూ హ్యుందాయ్ క్రెటా, మారుతి సుజుకీ గ్రాండ్ విటారా గట్టి పోటీ ఇస్తుందని భావిస్తున్నారు.

# ఆర్థిక ప్రణాళికలో పొదుపు



**ఆర్థిక ప్రణాళికలో పొదుపు, పెట్టుబడులకు అత్యంత ప్రాధాన్యత ఉంటుంది. అవగాహన, వివేకంతో ముందుకెళ్తే ఆకర్షణీయ స్థాయిలో రాబడులను పొందవచ్చు. ఇక సాధారణ సిటిజన్స్‌తో చూస్తే సీనియర్ సిటిజన్ల పెట్టుబడులకున్న 10 అత్యుత్తమ మార్గాలను ఒక్కసారి పరిశీలిస్తే వాటిలో..**

**సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీం...** పదవీ విరమణ పొందినవారు ఎక్కువగా ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ల గురించే ఆరా తీస్తూ ఉంటారు. సురక్షిత, స్థిరమైన ఆదాయ వనరును కోరుకుంటారు. అలాంటి వాటిలో సీనియర్ సిటిజన్ సేవింగ్ స్కీం (ఎస్‌సీఎస్ఎస్) ఒకటి. ఇదో కేంద్ర ప్రభుత్వ పథకం. పూర్తిగా రిస్క్ లేని రుణ సాధనం. 60 ఏండ్లు, ఆపై వయసువారి కోసమే తెచ్చారు. ప్రస్తుత వడ్డీరేటు 8.20 శాతం. ప్రతీ 3 నెలలకోసారి సవరిస్తారు. కనీస పెట్టుబడి రూ.1,000, గరిష్ఠం రూ.30 లక్షలు. ఈ స్కీం గరిష్ఠ పరిమితి 5 ఏండ్లు. ఈ పెట్టుబడి మొత్తాలు పన్ను పరిధిలోకి రావు. అయితే వీటిపై పొందే వడ్డీ ఆదాయం వారివారి ఐటీ స్లాబుల ప్రకారం చెల్లించాల్సి ఉంటుంది.

**పోస్టాఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీం...** తపాలా శాఖ అందించే ఈ స్కీంలో పెట్టుబడులకుగాను నెలనెలా నిర్ణీత స్థాయిలో వడ్డీ ఆదాయాన్ని పొందవచ్చు. రిటైర్మెంట్ వయసులో ఆర్థిక భద్రతకు చక్కని అవకాశం. అయితే సీనియర్ సిటిజన్లకే కాదు.. 10 ఏండ్లు దాటిన భారతీయ పౌరులెవరైనా ఇందులో పెట్టుబడులకు దిగవచ్చు. దీని వార్షిక వడ్డీరేటు 7.40 శాతంగా ఉన్నది. ప్రతీ 3 నెలలకోసారి మారడానికి ఆస్కారం ఉన్నది. కనీస పెట్టుబడి రూ.1,500. గరిష్ఠ పెట్టుబడి రూ.4.5 లక్షలు. జాయింట్ అకౌంట్‌లో రూ.9 లక్షలదాకా పెట్టుబడులు పెట్టవచ్చు. కాలపరిమితి 5 ఏండ్లు. ఆ తర్వాత మరో 5 ఏండ్లు కూడా పొడిగించుకోవచ్చు. వడ్డీ ఆదాయంపై పన్నులుంటాయి.

**ఫిక్స్‌డ్ డిపాజిట్లు....** రెగ్యులర్ ఫిక్స్‌డ్ డిపాజిట్లే (ఎఫ్‌డీ) ఇవి. బ్యాంకుల్లో సాధారణ పౌరులతో పోల్చితే సీనియర్ సిటిజన్లకు ఆయా కాలపరిమితుల ఎఫ్‌డీలపై వడ్డీరేట్లు ఎక్కువగా లభిస్తాయి. ఆదాయ పన్ను (ఐటీ) చట్టంలోని సెక్షన్ 80సీ కింద ఎఫ్‌డీలలో పెట్టుబడులకు పన్ను మినహాయింపున్నది. ఏటా రూ.1.5 లక్షలదాకా పన్ను ఆదా చేసుకోవచ్చు. అలాగే నెలవారీగా, 3 నెలలవారీగా, వార్షిక ప్రాతిపదికన నగదునూ పొందవచ్చు. మార్కెట్ రిస్కులకు దూరంగా ఉంటూ సురక్షితమైన పెట్టుబడులను, స్థిరమైన ఆదాయాన్ని ఆశించేవారు ఈ ఎఫ్‌డీలను పరిశీలించవచ్చు.

**సిస్టమ్యాటిక్ డిపాజిట్ ప్లాన్...** సిస్టమ్యాటిక్ డిపాజిట్ ప్లాన్‌లో సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్), ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఎఫ్‌డీ) ఫీచర్లుంటాయి. ఒకేసారి పెద్ద మొత్తాల్లో డిపాజిట్లకు బదులు చిన్నచిన్న మొత్తాల్లోనూ డిపాజిట్లకు ఇందులో వీలుంటుంది. నెలనెలా మనం చేసే ప్రతీ డిపాజిట్‌ను ఓ ఎఫ్‌డీగానే చూస్తారు. తక్కువలో తక్కువగా రూ.5వేలతో ఈ మంత్లీ డిపాజిట్లను ప్రారంభించవచ్చు. ఇక ఇందులో రెండు వేరియంట్లుంటాయి. ఒకటి సింగిల్ మెచ్యూరిటీ స్కీం, మరొకటి మంత్లీ మెచ్యూరిటీ స్కీం. వార్షిక వడ్డీరేట్లు 8.50 శాతందాకా ఉన్నాయి. ఏడాది నుంచి ఐదేండ్ల కాలపరిమితితో పెట్టుబడులు పెట్టవచ్చు.

**నేషనల్ పెన్షన్ సిస్టమ్...** నేషనల్ పెన్షన్ సిస్టమ్ అనేది కేంద్ర ప్రభుత్వం అందించే రిటైర్మెంట్ సేవింగ్స్ స్కీం. పదవీ విరమణ కాలంలో స్థిరమైన ఆదాయ వనరుగా ఉంటుంది. సంఘటిత, అసంఘటిత రంగాల్లోని ఉద్యోగులకు ఇది చక్కని పథకమనే చెప్పవచ్చు. ఉద్యోగుల నుంచి, వారి సంస్థల తరఫు నుంచి ఇందులోకి నగదు జమవుతుంది. ఐటీ చట్టంలోని సెక్షన్ 80సీ, సెక్షన్ 80సీసీడీ(1బీ) కింద పన్ను ప్రయోజనాలు దక్కుతాయి.

**సీనియర్ సిటిజన్ ఎఫ్‌డీ స్కీం...** 60 ఏండ్లు, ఆపై వయసున్నవారికి రెగ్యులర్ ఇన్‌కమ్‌ను అందించడానికి వచ్చినదే ఈ సీనియర్ సిటిజన్ ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఎఫ్‌డీ) స్కీం. బ్యాంకులనుబట్టి డిపాజిట్లకున్న కనీస, గరిష్ఠ పరిమితులు ఆధారపడి ఉంటాయి. కాలపరిమితి 7 రోజుల నుంచి 10 ఏండ్లదాకా ఉంటుంది. వార్షిక వడ్డీరేట్లు 9.75 శాతం వరకున్నాయి. అత్యవసర పరిస్థితిలో ఎఫ్‌డీని వెనక్కి తీసుకోవచ్చు. అయితే జరిమానాలను చెల్లించాల్సి ఉంటుంది. ఈ ఎఫ్‌డీల తనఖాపై రుణాలనూ పొందవచ్చు. మీ డిపాజిట్లపై రుణ మొత్తాలు ఆధారపడి ఉంటాయి. రూ.50వేలదాకా పన్ను మినహాయింపుంటుంది.

**ట్యాక్స్ ఫ్రీ బాండ్లు...**ట్యాక్స్ ఫ్రీ బాండ్లలో పెట్టుబడి పెట్టేవారికి చెల్లించే వడ్డీకి పన్ను మినహాయింపు ఉంటుంది. ప్రభుత్వ రంగ కార్యక్రమాలు, ప్రభుత్వ సంస్థలు, మున్సిపల్ కార్పొరేషన్లు, ఇతర మౌలిక సదుపాయాల సంస్థలు ఈ బాండ్లను ప్రభుత్వం తరఫున జారీ చేస్తాయి. కాబట్టి ఇదో భద్రత కలిగిన పెట్టుబడి సాధనం.

**ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీం....** ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీం (ఈఎల్ఎస్ఎస్) అనేది ఓ ట్యాక్స్-సేవింగ్ మ్యూచువల్ ఫండ్ స్కీం. స్టాక్ మార్కెట్లు లేదా వాటి సంబంధిత సాధనాల్లో పెట్టుబడులను పెట్టడం జరుగుతుంది. అయితే ఇందులో రిస్క్ ఉంటుందన్న విషయం మరువద్దు. అయినప్పటికీ వేచిచూస్తే పెట్టుబడులపై మంచి ఆదాయాన్ని సొంతం చేసుకోవచ్చు. తక్కువ రిస్కుతో ఎక్కువ రాబడులను అందుకోవచ్చు మరి. ఇక ఐటీ చట్టంలోని సెక్షన్ 80సీ కింద ఏటా రూ.1.5 లక్షలదాకా పన్ను ఆదా చేసుకోవచ్చు. అయితే వీటిల్లో లాకిన్ పీరియడ్స్ ఉంటాయి.

**మ్యూచువల్ ఫండ్స్....**
మ్యూచువల్ ఫండ్స్‌ల్లో పెట్టుబడులు మార్కెట్ రిస్క్‌లకు లోబడి ఉంటాయి. పెట్టుబడులు పెట్టే ముందే సంబంధిత డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవడం మంచిది. నిజానికి రిస్క్‌లకు దూరంగా ఉండాలనుకునే మదుపరులకు ఇవి పనికిరావు. ఈక్విటీ, రుణ మార్కెట్లలో మీ సొమ్మును మ్యూచువల్ ఫండ్స్ ఇన్వెస్ట్ చేయడమే ఇందుకు కారణం. అయితే ధైర్యంతో నిర్ణయాలు తీసుకుంటే దీర్ఘకాలంలో ఆకర్షణీయ రాబడులనే అందిస్తాయని చెప్పవచ్చు. కాబట్టి నిపుణుల సలహా మేరకు మీ ఇన్వెస్ట్‌మెంట్ పోర్ట్‌ఫోలియోలో మ్యూచువల్ ఫండ్స్‌కూ కొంత భాగం ఇవ్వవచ్చు. లాభాలపై మూలధన లాభాల పన్నులుంటాయి.

**పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్...**
సీనియర్ సిటిజన్లకు పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్) కూడా ఆకర్షణీయమైన పెట్టుబడి సాధనాల్లో ఒకటి. ఇదో సురక్షిత పెట్టుబడి మార్గం. పీపీఎఫ్‌ల్లో పెట్టుబడి ఏటా రూ.1.5 లక్షలదాకా పన్ను ఆదాకు అవకాశాన్నిస్తుంది. పీపీఎఫ్ ఖాతా పరిమితి 15 ఏండ్లు.

## రికార్డు స్థాయిలో ప్రారంభమై..లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..!

దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిశాయి. ఐటీ, ఎఫ్ఎంసీజీ, బ్యాంకింగ్ రంగాల్లో కొనుగోళ్లతో మార్కెట్లు రాణించాయి. ప్రపంచ సవాళ్లు, ఆర్థిక మందగమనం మధ్య 2024-25 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో దేశ వృద్ధిరేటు 6.2శాతంగా నమోదైన నేపథ్యంలో మార్కెట్లు లాభాల్లో కొనసాగాయి. ఈ క్రమంలో సెన్సెక్స్, నిఫ్టీ తొలిసారి జీవితకాల గరిష్ఠానికి పెరిగింది. కిత్రం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ ఉదయం రికార్డు స్థాయిలో 300 పాయింట్లకుపైగా లాభంతో 82,725.28 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. ఆ తర్వాత కొద్దిసేపటికి స్వల్పంగా దిగివచ్చింది. చివరకు 194.07 పాయింట్ల లాభంతో 82,559.84 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 42.80 పాయింట్ల లాభంతో 25,278.70 వద్ద ముగిసింది. సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు తొలిసారిగా రికార్డు స్థాయిలోనే ప్రారంభం కావడం విశేషం. ట్రేడింగ్‌లో దాదాపు 1,684 షేర్లు పురోగమించగా.. 2191 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఆటో, హీరో మోటోకార్ప్ టాప్ గెయినర్స్‌గా నిలిచాయి. గ్రాసిమ్ ఇండస్ట్రీస్, కోటక్ మహీంద్రా బ్యాంక్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, కోల్ ఇండియా, నెస్లే ఇండియా నష్టపోయాయి. క్యాపిటల్ గూడ్స్, మెటల్, హెల్త్‌కేర్, టెలికాం, మీడియా 0.4-1.6 శాతం పతనమయ్యాయి. బ్యాంక్, ఎఫ్ఎంసీజీ, ఐటీ రంగాలు లాభాల్లో ముగిశాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ ఫ్లాట్‌గా ముగియగా, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.5 శాతం తగ్గింది.



# ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

### పారిశుద్ధ్య నిర్వహణ, సీజనల్ వ్యాధులు వ్యాప్తి నివారణకు చర్యలు: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

మంథని సెప్టెంబర్ 2( నినాదం న్యూస్) మంథని మండల పరిధిలోని వరద ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు .సోమవారం మంథని పట్టణంలోని గౌతమేశ్వర ఆలయ పరిసరాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎగువ కురుస్తున్న భారీ వర్షాల కారణంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిండుకుండలా మారుతుందని, సాయంత్రం నుంచి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి కూడా నీరు విడుదలయ్యే అవకాశం ఉన్నందున, మంథని పరిసర ముంపు ప్రాంతాల ప్రజలకు ఎలాంటి నష్టం కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్



తెలిపారు. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు శ్రీరామ్ సాగర్ నుంచి వచ్చిన వరదను వచ్చినట్లు కిందికి విడుదల చేసే నేపథ్యంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.బొక్కల వాగు ఉదృతంగా ప్రవహిస్తోందని , జిల్లాలోని వివిధ నీటిపారుదల ప్రాజెక్టులకు వరద వచ్చే నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. రెవెన్యూ పోలీస్ మున్సిపల్ , నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన అన్నారు.అతి భారీ వర్షాల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో, మున్సిపాలిటీలలో పారిశుద్ధ్య నిర్వహణ, సీజనల్ వ్యాధుల నివారణ చర్యలు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆయన వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి. హనుమా నాయక్ , మంథని మున్సిపల్ చైర్ పర్సన్ రమాదేవి, తహసిల్దార్ రాజయ్య, మున్సిపల్ కమిషనర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు...



మంథని సెప్టెంబర్ 2 (నినాదం న్యూస్) మంథని పట్టణంలో లో సోమవారం జనసేన పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ మాయ రమేష్ ఆధ్వర్యంలో మంథని అంబేద్కర్ చౌక్ లో కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. జనసేన పార్టీ చెన్నూర్ నియోజకవర్గం నాయకుడు అసది సురేష్ కుమార్, పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు సిద్ది కిరణ్, మెరుగు సునీల్, కాసు రంజిత్,వేణు, దామోదర్, గణేష్, సంతోష్,కార్తీక్, అభిషేక్, సర్వేష్, కమల్, తదితరులు పాల్గొన్నారు.

## గల్లంతైన ఇద్దరి మృదేహాలు లభ్యం

**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 02 ( నినాదం):** పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలంలో వేర్వేరు చోట్ల వరదలో చిక్కుకొని గల్లంతైన ఇద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి. కొత్త పల్లి మల్యాల మధ్య నక్కల వాగు ప్రవాహంలో కొట్టుకుపోయిన మీర్జంపేట కారోబార్ చెప్యాల పవన్ మృతదేహం సోమవారం రాత్రి లభ్యమయింది. కుటుంబానికి ఆసరాగా ఉన్న పవన్ మృతితో బంధువులు విషాదంలో మునిగిపోయారు. వాగులో చిక్కుకున్న ద్విచక్రవాహనం కోసం వెళ్లి పవన్ అనుహ్య రీతిలో మృత్యువు పాలయ్యాడు. పవన్ అవివాహితుడు కాగా తల్లి, వివాహమైన సోదరి ఉన్నారు. మరోవైపు కూనారం చెరువు వద్ద గల్లంతయిన గోస్కుల కుమార్ మృతదేహం సోమవారం ఉదయం లభ్యమయింది. కుమార్ కు భార్య స్వప్న, కూతురు, కొడుకు ఉన్నారు. ఈ రెండు సంఘటనలపై కేసు నమోదు చేసిన పోలీసులు పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను బంధువులకు అప్పగించారు.

## రోడ్లు, వంతెనలను పరిశీలించిన కలెక్టర్



**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 02(నినాదం న్యూస్):** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా లో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నెపధ్యం లో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లాలోని రోడ్లు, వంతెనలను సోమవారం రోజున పరిశీలించారు, వెంటనే తగిన చర్యలు చేపట్టి, రోడ్లు, వంతెనలను పునరుద్దరణ చేయాలనీ ఆదేశించారు. సోమవారం రోజున ఆసిఫాబాద్ మండలం లోని తుంపల్లి, మాలాంగొంది కొట్టుకు పోయిన వంతెనలను సందర్శించి, వాటిని వెంటనే బాగుచేయించాలని సూచించారు. ఈ సందర్బంగా అయన వెంట ఆసిఫాబాద్ తహసీల్దార్, ఎంపిడిఓ, ఆయా గ్రామ పంచాయతి ల కార్యదర్శులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా ఉంటాం

**-వెంకటేష్ ధోత్రే, జిల్లా కలెక్టర్**



**సిర్పూర్, సెప్టెంబర్ 02(నినాదం న్యూస్):** భారీ వర్షాల నేపథ్యంలో వరద పరిస్థితుల కారణంగా ప్రాణహిత, వార్ధ నదులు ఉప్పొంగి ప్రవహించడంతో బ్యాక్ వాటర్ చేరి పంటలు నీట మునిగిన రైతులకు అండగా ఉంటామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లాలోని కౌటాల మండలం వీర్దండి శివారులో వార్ధ నది బ్యాక్ వాటర్ చేరి మునిగిన పంటలను కాగజ్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్దల దేవయ్య, అధికారులతో కలిసి పరిశీలించి వ్యవసాయ శాఖ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పంటలు మునుగుతున్నా నష్ట పరిహారం రాలేదని, ఈ సారైనా తమకు మేలు కలిగేలా చూడాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రస్తుత భారీ వర్షాల నేపథ్యంలో ప్రజా రక్షణ కొరకు అన్ని శాఖల అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సహాయక చర్యలు చేపడుతున్నారని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలో జరిగిన పంట నష్టాన్ని పూర్తిస్థాయిలో అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని, ఈ మేరకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. పంట నష్టం పై పూర్తిస్థాయిలో నివేదిక అందించాలని వ్యవసాయ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# చందపల్లిలో ఇళ్లలోకి చేరిన వరదనీరు

### నిండు కుండలా మారిన ఎల్లమ్మ,,గుండమ్మ చెరువులు



**పెద్దపల్లి రూరల్ సెప్టెంబర్ 02 (నినాదం):** భారీ వర్షాలకు పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని ఎల్లమ్మ, గుండమ్మ చెరువులు నిండుకుండలా మారాయి. గుండమ్మ చెరువు మత్తడి దూకడం తో చందపల్లిలోని 17వ వార్డులో వరద నీరు ఇళ్లలోకి చేరింది. గతంలో చెరువులు నిండినప్పుడు మత్తడి ద్వారా పట్టణంలోని తాళ్లకుంట చెరువులోకి నీరు చేరేదని స్థానికులు తెలిపారు. మత్తడి నుంచి వెళ్లే నీటి దారిని మళ్లించడంతో ఇళ్లలోకి చేరుతున్నాయని పేర్కొన్నారు. సోమవారం ఉదయం 17వ వార్డును సందర్శించి ఇళ్లలోకి చేరిన నీటిని పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ ఎలాంటి చర్యలు తీసుకోలేదని గంగుల లింగయ్య,కనకయ్య, భూమయ్య తదితరులు పేర్కొన్నారు. రానున్న 24 గంటల్లో ఇలాగే వర్షాలు కురిస్తే ఇళ్లు కూలిపోయే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు,ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని ఇళ్ల మధ్యలో నుండి ప్రవహించే నీటిని దారి మళ్లించాలన్నారు.

# లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

### మంథని మున్సిపల్ చైర్మన్ రమా సురేష్ రెడ్డి

**మంథని సెప్టెంబర్ 2( నినాదం న్యూస్):** గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమ సురేష్ రెడ్డి అన్నారు. ఎగువన కురుస్తున్న వర్షాల వలన ప్రాజెక్టు గేట్లను ఎత్తి అధికారులు నీటిని గోదావరి నది ద్వారా కిందికి వదలడం తో గోదావరి నది నీటిమట్టం పెరిగి వరద ఉధృతి తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు. వ్యవసాయ పనుల నిమిత్తం రైతులు, చేపల వేటకు వెళ్లే మత్స్యకారులు, పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు సైతం అప్రమత్తంగా ఉండి వరద ఉధృతి పెరిగినట్లయితే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని లేనిపక్షంలో తీవ్ర నష్టాన్ని ఎదుర్కోనవలసి వస్తుందని అటువంటి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తగా అధికారులకు సమాచారం అందించాలని కోరారు.రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సైతం ఎప్పటికప్పుడు అధికారులతో ప్రజాప్రతినిధులతో



మాట్లాడి అప్రమత్తం చేస్తున్నారని వరద కు సంబంధించిన ఉధృతిని తెలుసుకోవడానికి జిల్లా కలెక్టర్ పోలీస్,రెవెన్యూ, మున్సిపల్ తదితర శాఖలను సమన్వయం చేస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని ప్రజలు వరద వలన ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా హెల్ప్ లైన్ సెంటర్ ను ఏర్పాటు చేయడం తో పాటు పునరావాస కేంద్రాలను సైతం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఆమె వెంట మంథని సీఐ రాజు గౌడ్ ఎస్ ఐ రమేష్, మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి....

### మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు..మున్సిపల్ కార్మికులకు రేన్ కోట్లు పంపిణీ





**సుల్తానాబాద్, సెప్టెంబర్ 02(నినాదం న్యూస్):** పారిశుద్ధ్యకార్మికుల సేవలు వెలకట్టలేనివని ము న్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు స్ప ష్టం చేశారు.గత మూడురోజులుగా కురుస్తున్న భారి వర్షాల దృష్ట్యా పారిశుద్ధ్య సిబ్బంది కి మం డల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో సో మవారం చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, మేనేజర్ అలీ ముద్దీన్ తో కలిసి రేన్ కోట్లు పం పిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పారి శుద్ధ్య కార్మికులు సేవలువెలకట్టలేనివని, వర్షంలో విధులు నిర్వర్తించేందుకుఇబ్బందులు ఎదుర్కొం టున్న దృష్ట 42మంది పారిశుద్ధ్య సిబ్బందికి అం దించడం జరిగిం దని నిత్యం విధి నిర్వహణలో తడుస్తూ విధులు నిర్వహిస్తున్న కార్మికుల శ్రేయ స్సే లక్ష్యంగా అందించడం జరిగిందని పేర్కొన్నా రు.ఈ కార్యక్రమంలో మున్సిపల్,సిబ్బంది పాల్గొ న్నారు.

# వరద కన్నీరు మిగిల్చింది సార్...







- **ఆదుకోవాలంటూ కిష్టాపురం గ్రామస్తుల ఆర్తనాదాలు**
- **కిష్టాపురం గ్రామానికి చుట్టుముట్టిన వరద**
- **వరద ఉధృతికి కొట్టుకుపోయిన ఇండ్లలోని సామాగ్రి**
- **తింటానికి తిండి లేక, కట్టుకోవడానికి బట్టలేక ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు...**

**కోదాడ, సెప్టెంబర్ 2(నినాదం న్యూస్):** ఉప్పొంగిన పాలేరు వాగు,తన ఉగ్రరూపం చూపించింది. ఉగ్రరూపానికి సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం కిష్టాపురం గ్రామం అల్లాడింది. అర్ధరాత్రి సమయంలో ముంచుకొచ్చిన వరద గ్రామంలోని ఇండ్లలోకి చేరటంతో వంట సామాగ్రి, ఎలక్ట్రికల్ వస్తువులు, విద్యార్థుల సర్టిఫికెట్లు, దాచుకున్న బియ్యం,తో సహా తో సహా వరదకు కొట్టుకుపోయాయి. ప్రాణాలను కాపాడుకునేందుకు గ్రామస్తులు కట్టుబట్టలతో గ్రామంలో వరద తీవ్రత తక్కువ ఉన్న వద్దకు వెళ్లి తలదాచుకున్నారు. గ్రామంలో సుమారు 200 కుటుంబాలకు ప్రస్తుతం తినటానికి తిండి లేక కట్టుకోవటానికి బట్టల లేక ఆపన హస్తం కోసం ఎదురుచూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం జరిగిన నష్టానికి పరిహారం చెల్లించి ఆదుకోవాలని గ్రామస్తులు వేడుకున్నారు. ఇన్ని ఏళ్లలో ఇటువంటి వరద చూడలేదని ఆ భయానక సమయం మర్చిపోలేకపోతున్నామని, మళ్లీ వరద గ్రామానికి పోటెత్తకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## ఎల్లంపల్లి నుంచి నీటి విడుదల

**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్02( నినాదం)** భారీ వర్షాలతో పాటు ఎగువ నుంచి వస్తున్న నీటి ప్రవాహంతో ప్రాజెక్టులు నిండుకుండలా మారాయి. సోమవారం సాయంత్రం ఐదు గంటల వరకు ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి కడెం ప్రాజెక్టుతో పాటు పరివాహ ప్రాంతాల నుంచి 2,90, 476 క్యూసెక్కులు ఇన్ఫ్లో ఉండగా అధికారులు 32 గేట్లు ఎత్తి 2,64,059 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. మరోవైపు కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన పార్వతి బ్యారేజ్ లోకి రాత్రి 7 గంటల వరకు ఎగువ నుంచి నుంచి 3,68,973 క్యూసెక్కుల నీరు చేరుతుండగా ఇక్కడి అధికారులు 74 గేట్లు ఎత్తి నీటిని యధాతధంగా దిగువకు వదులుతున్నారు. వరద ప్రవాహం పెరగడంతో రామగిరి, మంథని మండలాల్లోని గోదావరి తీర ప్రాంతాల్లో పలుచోట్ల పత్తి, వరి పంటలు నీట మునిగాయి.

# ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై శ్రావణ్ కుమార్



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 02 (నినాదం న్యూస్):** గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలంతా అప్రమంతంగా ఉండాల ని, అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదని ఎస్సైశ్రావణ్ కుమార్ సూచించారు.సోమవారం సుల్తానాబాద్ మండలంలోని దేవునిపల్లి, కొదు రుపాక,రెబల్ దేవ్ పల్లి గ్రామాలలోని హుస్సేమీ య వాగు బ్రిడ్జ్ మీదుగా ప్రవహిస్తున్న నీటి ప్ర వాహాన్ని పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ మత్స్యకారులు చేపలకు వేటకు వెళ్ల రాదని, ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదనిసూచించారు.గండి పడే చెరువులు, కుంటలు గుర్తించి సమాచారం అందించాలని, నీటిమడుగులు,గుంటలలో దిగకూడదని పేర్కొ న్నారు. వరద నీటితో హైవే పై ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడినచో వెంటనే 108కు కాల్ చేయాలని కోరారు.

## బిసీల కులగణన చేసి ఎన్నికలు నిర్వహించాలి బిసీ సంఘం డిమాండ్



**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 02(నినాదం న్యూస్ ):** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం లో సోమవారం రోజున బి. సీ. సంఘము ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు దర్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బి. సీ. సంఘము అధ్యక్షుడు మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లోపు బి. సీ. ల కుల గణన చేసి, 42శాతం రిజర్వేషన్ లు కల్పించిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ శాసన సభ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు కుల గణన చేపట్టాలని అన్నారు.శాసన సభ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి లో, బి. సీ డిక్లరేషన్ పేరిట, బి. సీ. గర్జన సభ ఏర్పాటు చేసిందని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టో కూడా పెట్టిందని పేర్కొన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల నేపథ్యంలో వెంటనే కుల గణన చేసి, 42 శాతం రిజర్వేషన్ లు అమలు చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమం లో బిసి సంఘము నాయకులు మారుతీ పటేల్, కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వైఎస్సార్



**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 02(నినాదం న్యూస్ ):** సోమవారం ఆసిఫాబాద్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ నియోజక వర్గ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్, స్థానిక నాయకులు ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా శ్యామ్ నాయక్ మాట్లాడుతు వై ఎస్ ఆర్ గారి పథ కాలు,వై ఎస్ ఆర్ గారి పాలనా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నాయకుడు అని అన్నారు.అయన అశయ సాధన కోసం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో వారి వెంట స్థానిక నాయకులు బి. సీ సంఘం నాయకులు జక్కన్న, నిజాం,శంకర్ పటేల్, బాలేష్,మిలింద్ అబ్బు,తనాజి సె%శ్రీ% మారుతి పటేల్, బాలు, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి



**కాగజ్ నగర్ సెప్టెంబర్ 2( నినాదం న్యూస్ ):** కొమరం భీమ్ జిల్లా కాగజ్ నగర్లో సోమవారం మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు ఆయన చిత్ర పుట్టానికి ఎమ్మెల్సీ దండే విటల్ పూలమాలవేసి నివాళులర్పించారు.ఎమ్మెల్సీ గారు మాట్లాడుతూ ఆ మహనీయుని సేవలు చిరస్మరణీయం అని కొనియాడారు.ఆ నాడు రూపాయి డాక్టర్ గా పేరు పొంది నిరుపేదల సంక్షేమానికి పెద్దపీట వేశారని అన్నారు. అందుకే అంటారు నాటి రాజన్న పాలన రామరాజ్యం తలపించిందని అన్నారు. ఆ గొప్ప మహనీయుడిని చిత్ర పటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ జేడీ ఛైర్మెన్ సిడం గణపతి, టిపిసీసీ కార్యదర్శి అర్షాద్ హుస్సేన్,మాజీ జడ్పీటీసీ పిల్లల తిరుపతి,కౌన్సిలర్స్ శరత్,మహేష్,మురళీ గౌడ్,షబ్బీర్ హుసేన్, ఆర్ఎంపీల సంఘం జిల్లా కార్యదర్శి మీరాజ్ హుస్సేన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బబ్బాయి, జఫ్ఫార్, రవి పటేల్, తదితరులు ఉన్నారు.

## పేదల పాలిట ఆపద్బాంధవుడు వైఎస్

### కాంగ్రెస్ సీనియర్ నాయకుడు,మాజీ సర్పంచ్ అంతటి పుష్పలతఅన్నయ్య గౌడ్.



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 02(నినాదం న్యూస్):** పేద ప్రజల పాలిట ఆపద్బాంధవుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ సీనియర్ నాయకు లు,మాజీ సర్పంచ్ అంతటి పుష్పలతఅన్నయ్య గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని వారి నివాసంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆరోగ్యశ్రీ వంటి ఎన్నో సంక్షేమ,అభివృ ద్ధి పనులను చేయడం జరిగిందని,ఎల్లంపల్లి ప్రా జెక్టు వంటివి నిర్మించిన ఘనత వైయస్ రాజశే ఖర్ రెడ్డి కే దక్కుతుందని అన్నారు.అలాగే అప ర సంజీవని 108 ను ప్రవేశపెట్టి ఆపదలో ఆదు కునేలా చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో అ న్నయ్య గౌడ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రాంతాలను సందర్శించిన అదనపు కలెక్టర్ అరుణశ్రీ



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 02 (నినాదం న్యూస్):** గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో సుల్తానాబాద్ మండలం కొదురుపా క గ్రామం లో వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లను,నీట మునిగిన ఇండ్లను అదనపు కలెక్టర్ అరుణశ్రీ ప రిశీలించారు.బాధిత కుటుంబాలను సురక్షిత ప్రాంతానికి తరలించారు.వరద నివారణకు ప్ర త్యేక ప్రణాళిక సిద్ధం చేయాలని అధి కారులను ఆదేశించారు.అనంతరం కొదురుపాక,దేవుని ప ల్లి బ్రిడ్జి మీదుగా నీరు ఉధృతంగా ప్రవహిస్తున్నం దున అట్టి మార్గంలో ప్రజలు ఎవరు వెళ్ళద్దని, నీటి ప్రవాహం తగ్గు ముఖం పట్టే వరకు రవాణా నిలిపి వేయాలని సంబంధిత అధికారులకు ఆదే శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దివ్య ద ర్శన్ రావుతో పాటు సిఐ సుబ్బారెడ్డి, కొదురు పాక కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు 35శాతం లాభాల వాటా చెల్లించాలి



**బెల్లంపల్లి సెప్టెంబర్ 2 (నినాదం న్యూస్) :** సింగరేణి యాజమాన్యం కార్మికులకు 35% లాభాల వాటా చెల్లించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు.తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కేంద్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం బెల్లంపల్లి ఏరియా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏరియా ఆసుపత్రి ఇంచార్జీ డిప్యూటీ సిఎంఓ సిహెచ్ స్టాలిన్ బాబు కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు సింగరేణి సంస్థకి కార్మికులు అహర్నిశలు తమ ప్రాణాలను అడ్డుపెట్టి అభివృద్ధికి పాటుపడుతున్నారని అలాంటి వారికి సంస్థ లాభాల్లో అధిక వాటాలు చెల్లించాలని అన్నారు.వినతి పత్రం అందజేసిన వారిలో ఏరియా ఆసుపత్రి అసిస్టెంట్ పిట్ కార్యదర్శి ఎండి రవూఫ్,సెంట్రల్ కమిటీ నాయకులు అనుముల సత్యనారాయణ,సిరిశెట్టి సత్యనారాయణ,ఏరియా నాయకులు బోగి శ్రీనివాస్,పి శ్రావణ్ కుమార్,శ్రవన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## బోయపల్లిలో స్పెషల్ అధికారుల పర్యటన...



**బెల్లంపల్లి సెప్టెంబర్ 2 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా తాండూరు మండలం బోయపల్లి గ్రామంలోని ఎస్సి,ఎస్టి ల కాలనీలలో డ్రైనేజీ నిర్మాణం లేక వర్షాలకు కాలనీలోని ఇళ్లల్లోకి వరద మురికి నీరు రావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గ్రామ యువకులు చిలుముల కృష్ణదేవరాయలు సంబంధిత స్పెషల్ అధికారులకు సమాచారం అందించారు.సమాచారం తెలుసుకున్న మండల స్పెషల్ అధికారులు ఎంపిడిఓ శ్రీనివాస్,డిప్యూటి తహసిల్దార్ వి వి ఆర్ కె డి ప్రసాద్,ఆర్ఐ అంజన్ కుమార్ లు సోమవారం బోయపల్లి గ్రామాన్ని సందర్శించారు.గ్రామంలో డ్రైనేజీ సమస్యను గుర్తించి సమస్యను త్వరగతిన పరిష్కరించేందుకు నేషనల్ హైవే అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.గ్రామంలో నెలకొన్న సమస్యలను తెలియజేసిన వెంటనే స్పందించి పరిష్కార మార్గానికి కృషిచేసిన గ్రామ స్పెషల్ అధికారులకు గ్రామ ప్రజలు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# ఉప్పొంగిన పెన్ గంగ...
## నీట మునిగిన పంట చేన్లు



సిర్పూర్, సెప్టెంబర్ 02(నినాదం న్యూస్) : గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు సిర్పూర్ నియోజకవర్గంలోని పెన్గంగా ఉప్పొంగింది. దీంతో పెన్ గంగా నది పరివాహ ప్రాంతంలోని పంట చేనులు నీట మునిగిపోయాయి. పక్కనే ఉన్న మహారాష్ట్ర ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేయడంతో పెన్గంగా ఉప్పొంగింది. దీని ప్రభావంతో సిర్పూర్ మండలంలోని టోంకిని, లక్ష్మీపూర్, పారిగాం గ్రామాల వద్ద వాగుల్లో నీరు మేటవేయడంతో వంట చేన్లు నీట మునిగాయి. ఈ గ్రామాలలో ఖరీఫ్ సీజన్లో వేసిన పత్తి, కందితో పాటు ఇటీవల నాటిన మిర్చి తోటలు నీట మునిగాయి. అదేవిధంగా పెన్ గంగా పరివాహ ప్రాంతంలోని లోనవెల్లి, సాండ్గాం, పార్డి,కౌటి, వీరవెల్లి, వీర్దండి, తుమ్మిడి హేటి, బూరెపల్లి గ్రామాల నదులు మేట వేయడంతో పంటలు నీట మునిగాయి. దీంతో పత్తి, కంది మిరప పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి మేట వేసి నష్టపోయిన పంటల వివరాలు సేకరించి తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు కోరుతున్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారుల చర్యలు తీసుకోవాలి

### భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్లో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పలు సమస్యలతో కూడిన 17 దరఖాస్తులు ప్రజావాణిలో వచ్చాయని తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖలు పరిష్కరించేందుకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి నుండి జిల్లాకి సంబంధించి వచ్చిన ప్రజావాణి దరఖాస్తులు అలాగే జిల్లాస్థాయిలో వచ్చిన దరఖా స్తులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తులు పరిష్కారానికి ప్రతి శాఖలో ప్రత్యేకంగా నోడల్ అధికా రులు నియమించాలని, దరఖాస్తు పరిష్కార వివరాలు వెబ్ సైట్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. మండల స్థాయిలో ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నామని, మండల పరిధిలోని సమస్య అయితే సంబంధిత తహసీ ల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో విజయలక్ష్మి, ఆర్డీవో మంగిలాల్, ఈ.డి.ఏం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్



**డోర్నకల్ /మరిపెడ సెప్టెంబర్ 02(నినాదం న్యూస్):** మహబూబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండలంలో 15 గంటలుగా ఎడతెరిపి లేని వర్షం కురవడంతో వాగులు వంకలు నిండి కొన్ని చోట్ల వాగులు తెగిపోవడంతో లోతట్టు ప్రాంత ప్రజలు జలమయం లో చిక్కు కున్నారు. అకాల వర్షానికి పంటలకు నష్టాలు వాలడంతో మాజీ మంత్రి రెడ్యానాయక్,మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి, ప్రజలకు ధైర్యం చెప్పారు. అకాల వర్షం కారణంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం కల్పించాలని, వర్షాలతో పాడైన రోడ్లను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు కష్టం కలగకుండా రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. మరో రెండు రోజులు వర్షాలు పడే అవకాశం ఉందని కావున ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి వెళ్ళ వద్దన్నారు.లోతట్టు ప్రాంత ప్రజలు సురక్షిత ప్రాంతానికి తరలి వెళ్లాలని సూచించారు.రైతులు వ్యవసాయ పనులకు వెళ్లేటప్పుడు బావులు, బోర్ మోటర్లకు కరెంటు షాక్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది కావున జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఒడిసిఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి,భారాస నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు ఎలాంటి అసౌర్యం కలుగకుండా రక్షణ చర్యలు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 02 (నినాదం న్యూస్) :** ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా రక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్లో గల మాతా శిశు ఆసుపత్రిని డి.సి.పి. భాస్కర్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్సాగర్రావు, ఎ.సి.పి. ప్రకాష్, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి హరీష్రజ్తో కలిసి ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రి పరిసరాలు, ఆసుపత్రిలోని ఇనేపేషెంట్ల వివరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో గోదావరి నదిలో వరద ఉధృతి పెరుగుతుండటంతో ముందస్తు రక్షణ చర్యలలో భాగంగా మాతా శిశు ఆసుపత్రి నుండి రోగులను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పేషెంట్తో ఒక సహాయకుడిని అందించి జాగ్రత్తగా తరలించడం జరుగుతుందని, ఎవరు భయాందోళన చెందవద్దని తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో అధికార యంత్రాంగం అహర్నిశలు పని చేస్తుందని, ప్రజల సహాయార్థం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 24 గంటలు సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం క్యాతన్ పల్లి మున్సిపల్ పరిధిలోని సింగరేణి ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ సందర్శించి ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న పడకల వివరాలు తెలుసుకున్నారు. సింగరేణి సి,ఎండితో ఫోన్లో మాట్లాడి వరద పరిస్థితుల దృష్ట్యా మాతా శిశు ఆసుపత్రి నుండి రోగులకు ప్రత్యామ్నాయంగా సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరుగుతుందని, ఒకవేళ ఆసుపత్రిలో పడకలు సరిపోని పక్షంలో సింగరేణి ఆసుపత్రిలోని పడకలు వినియోగించుకుంటామని తెలుపగా సానుకూలంగా స్పందించారు. ప్రస్తుతం సింగరేణి ఆసుపత్రిలో 70 పడకలు అందుబాటులో ఉన్నాయని, ప్రభుత్వ ఆసుపత్రిలో పడకల కొరత ఉన్నట్లయితే సింగరేణి ఆసుపత్రికి తరలించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తహశిల్దార్ రమేష్, మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్, వైద్య–ఆరోగ్యశాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలను అప్రమత్తం చేయండి

- అధికారులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశం
- ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచన
- గోదావరి వరద ప్రవాహాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్ పూర్ మండలం కాళేశ్వరం వద్ద గోదావరి ఉధృతిని అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ముంపు ప్రాంతమైన పుసుకు పల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామస్థులతో మాట్లాడారు. ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచనల మేరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్నదని, గోదావరి పరివాహక ప్రాంత ప్రజలను ముంపు గ్రామాల ప్రజల ను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. పునరా వాస కేంద్రాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఎగువ ప్రాంతాలలో వర్షం కురిస్తే గోదావరి ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉంటుందని, ముంపు ప్రాంతల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు సమాచారాన్ని తనకు తెలియా పరచాలని అన్నారు. గోదావరిలోకి స్నానాలు ఆచరించేందుకు భక్తులను అనుమతించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, గజ ఈత గాళ్లను అందుబా టులో ఉంచాలని అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వీరభద్రయ్య, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసిల్దార్ రాథోడ్ ప్రహ్లాద్, ఇరిగేషన్ డిప్యూటీ ఇంజనీర్ సూర్య ప్రకాష్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, సిడబ్ల్యుసి సైట్ ఇంజనీర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బెదిరింపులతో బలవంతపు వసూళ్లకు పాల్పడిన వ్యక్తి అరెస్టు



**కోరుట్ల (నినాదం న్యూస్): సెప్టెంబర్ 2 :** బలవంతపు వసూళ్లకు పాల్గపుతున్న వ్యక్తి ని పోలీస్ లు అరెస్టు చేసారు. సోమవారం కోరుట్ల పోలీస్ స్టేషన్ లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సి ఐ సురేష్ మాట్లాడుతూ అయిలపూర్ గ్రామానికి చెందిన సుందరగిరి లక్ష్మీనరసయ్య వయస్సు 40 సంవత్సరాలు అనునతను గత పది రోజుల నుండి కోరుట్ల పట్టణానికి చెందిన దాసరి రాజశేఖర్ కు వివిధ ఫోన్ నెంబర్ల ద్వారా ఫోన్ చేస్తూ నీవు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నావు, నీవు కోటి రూపాయలు ఇవ్వాలని ఫోన్ కాల్స్ చేస్తూ బెదిరిస్తూ చివరకు 10 లక్షలు ఇవ్వాలని లేదంటే చంపుతానని బెదిరింపులకు గురి చేస్తూ తేదీ .31. 8 .2024 రోజున సాయంత్రం రాజశేఖర్ కు చెందిన టీవీ సర్వీసింగ్ సెంటర్ కు వచ్చి అక్కడ ఉన్న రాజశేఖర్ ను కత్తితో పొడిచి చంపుతానని తాను అడిగిన 10 లక్షలు రెండు రోజుల్లో సిద్ధం చేసుకోమని హెచ్చరించి వెళ్లిన నేపథ్యంలో నిన్న సాయంత్రం రాజశేఖర్ టి వి సెంటర్ వద్ద అదుపులోకి తీసుకున్నామని, అతని వద్ద సెల్ ఫోన్, కత్తి, మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకొని రిమాండ్ కు పంపమని అన్నారు. ఇలాంటి బలవంతపు వసూళ్లకు పాల్పడే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని, గతంలో ఇదే విధంగా అక్రమ వసూళ్లకు పాల్పడిన ఇద్దరు వ్యక్తులపై పీ డి యాక్టు నమోదు చేసి జైలుకు పంపమని, ఎలా ఎవరు చేసిన పీ డి యాక్టు కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. అరెస్టు కు చురుకుగా వ్యవహరించిన ఎస్సై శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది పురుషోత్తం, ఎల్లయ్య, శ్రీనివాస్ లను డిఎస్పీ ఉమా మహేశ్వర రావు అభినందించడని అన్నారు.

# నీలాంటి నాయకుడు ప్రజలకు అవసరం



తమ్ముడికి అన్న చిరంజీవ జన్మదిన శుభాకాంక్షలు మైలురాళ్లు దాటాలని కోరుకుంటున్నట్లు బాబు విషెస్ ప్రజలకు ఈరోజుల్లో పవన్కల్యాణ్ లాంటి నాయకుడు కావాలని చిరంజీవి అన్నారు. నేడు పవన్ పుట్టిన రోజు సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఓ ప్రత్యేక ఫొటోను షేర్ చేశారు. మా పవర్ స్టార్కు శుభాకాంక్షలు.. బాబాయ్ పుట్టినరోజున అబ్బాయ్ విషెస్.. 'కల్యాణ్ బాబు.. ప్రతీ సంవత్సరం నీకు పుట్టినరోజు వస్తుంటుంది. కానీ, ఈ పుట్టినరోజు మరీ ప్రత్యేకం. ఆంధ్ర ప్రజానీకానికి కావలసిన సమయంలో కావాల్సిన నాయకుడు వాళ్ల జీవితంలో పెను మార్పులు తీసుకురావడానికి వాళ్ల ఇంటి పెద్ద బిడ్డగా వచ్చాడు. రాజకీయాల్లో నీతి, నిజాయితీ, నిలకడ, నిబద్ధత కలిగిన ఒక నాయకుడిగా నిన్ను వాళ్ల జీవితాల్లోకి ఆహ్వానించారు. గుండెల్లో స్థానం ఇచ్చారు. అది సుస్థిరం. ఈ రోజుల్లో నీలాంటి నాయకుడు కావాలి, రావాలి. అద్భుతాలు జరగాలి. అది నువ్వు మాత్రమే చేయగలవు, చేస్తావనే నమ్మకం నాతో పాటు ఆంధ్ర ప్రజలందరికీ ఉంది. పుట్టిన రోజు శుభాకాంక్షలు. దీర్ఘాయుష్మాన్ భవ!' అని చిరంజీవి తన పోస్ట్లో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా పవన్కల్యాణ్కు విషెస్ తెలుపుతూ సోషల్మీడియాలో పోస్ట్ పెట్టారు. 'ఆంధ్ర ప్రదే శ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్కు జన్మదిన శుభాకాంక్షలు. ప్రజా జీవితంలో నిబద్ధతతో ఉండే నాయకుడిగా మరెన్నో మైలురాళ్లు దాటాలని ఆకాంక్షిస్తున్నా.

నటుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు సినీ, రాజకీయ ప్రముఖులు సోషల్మీడియా వేదికగా శుభాకాంక్షలు చెప్పారు. ఇందులోభాగంగా నటుడు అల్లు అర్జున్ తాజాగా విషెస్ తెలుపుతూ ఎక్స్లో పోస్ట్ పెట్టారు. 'హ్యాపీ బర్త్డే పవర్స్టార్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గారు అని పేర్కొన్నారు. ప్రస్తుతం ఇది సినీప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రజల కోసం నిరంతరం శ్రమించే జన హృదయ నేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, మన పవర్స్టార్ పవన్ కల్యాణ్కు జన్మదిన శుభాకంక్షలని దర్శకేందరుడు రాఘవేంద్రరావు తెలిపారు. గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన వ్యవస్థాపకులు పవన్కల్యాణ్కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, ప్రజల సంక్షేమంపై మీకున్న అంకితభావం, పట్టుదల అభినందనీయం. మీరు ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రార్థిస్తున్నట్లు కేంద్రమంత్రి కిషన్రెడ్డి అన్నారు. గొప్ప స్నేహశీలిగా, మానవతావాదిగా ప్రజాసేవలో నిమగ్నమైన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. సినీ నటుడిగా కోట్లాది మంది అభిమానుల గుండెల్లో నిలిచిన మీ ప్రస్థానం ఒక అధ్యాయం. రాజకీయ ప్రయాణంలో మీ సహనం, పోరాటం ఎందరికో స్ఫూర్తిదాయకం. కూటమి ప్రభుత్వ ఏర్పాటులో మీరు వేసిన అడుగులు చరిత్రాత్మకం. ప్రజా నాయకుడిగా మీరు మరెన్నో పుట్టిన రోజులు చేసుకోవాలని, మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు కేంద్రమంత్రి చంద్రశేఖర్ పెమ్మసాని అన్నారు.

# పవన్ కళ్యాణ్కు శుభాకాంక్షల వెల్లువ

- సినీ రాజకీయ ప్రముఖుల అభినందనలు
- డిప్యూటి సిఎం అంటూ అల్లు అర్జున్ విషెస్



'సంకల్పమే బలం, జనహితమే ధ్యేయంగా.. జన సంక్షేమం కోసం తపిస్తున్న జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్కల్యాణ్కు జన్మదిన శుభాకాంక్షలు. మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆ కొండగట్టు ఆంజనేయస్వామి కృపతో ఎల్లప్పుడూ ప్రజా సేవలో తరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లురో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. వన్ అండ్ ఓన్లీ పవర్స్టార్, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్కల్యాణ్కు పుట్టినరోజు శుభాకాంక్షలు. మీరు మరెన్నో విజయాలు అందుకోవాలని.. ఆనందంగా జీవించాలని కోరుకుంటున్నా. వినయం, అంకితభావంతో మీరు భారీ విజయాన్ని అందుకున్నారు. ఇలాగే ప్రజల కోసం సేవ చేయాలని కోరుకుంటున్నానని నిర్మాత బన్నీ వాస్ అన్నారు. ఈ పుట్టినరోజు నాకు ఎంతో ప్రత్యేకం. ఎందుకంటే జెండా పట్టిన జనసైనికులకు, నమ్మి నడిచిన నాయకులకు, నువ్వు వస్తే మార్పు తెస్తావ్ అని ఎదురుచూసే నాలాంటి ఎంతోమందికి మర్చిపోలేని బహుమానం ఇచ్చిన ఏడాది కాబట్టి. ఉన్నత విలువలున్న వ్యక్తి ఉప ముఖ్యమంత్రిగా చేసుకుంటున్న మొదటి పుట్టినరోజు కాబట్టి మరీ ప్రత్యేకం. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్థిల్లు జనసేనాని అంటూ అన్న నాగబాబు తెలిపారు. ఆంధ్రప్రదేశ్.. ఎంతోమందిలో స్ఫూర్తి నింపిన నాయకుడు.. ఎన్నో లక్షల మంది ఆశాకిరణం.. గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్కు హ్యాపీ బర్త్డే కోట్లాది మంది ప్రేమ, ఆశీస్సులు మీకు ఎప్పుడూ ఉండాలని కోరుకుంటున్నట్లు మెహర్ రమేశ్ ప్రకటించారు. అన్నయ్యకు తమ్ముడిగా మొదలై లక్షలాది తమ్ముళ్ళకి అన్నయ్యగా మారిన మీరు ఇంతింతై వటుడింతై అన్నట్లు ఇంకా అత్యున్నత శిఖరాలను అధిరోహించాలి. కథానాయకుడిగా గెలిచి ప్రజల నాయకుడిగా నిలిచిన మీ జీవితం స్ఫూర్తి దాయకం.

## శ్రీను వైట్ల దర్శకత్వంలో గోపీచంద్ చిత్రం విశ్వం

టాలీవుడ్ యాక్టర్ గోపీచంద్ నటిస్తోన్న చిత్రం విశ్వం శ్రీను వైట్ల దర్శకత్వంలో వస్తోంది. కొన్ని రోజుల క్రితం జర్నీ ఆఫ్ విశ్వం వీడియోను షేర్ చేయగా.. ఫన్, సీరియస్ ఎలిమెంట్స్తో సినిమా సాగనున్నట్టు చెప్పకనే చెబుతోంది. మళ్లీ చాలా రోజుల తర్వాత ఈ మూవీకి సంబంధించిన అప్డేట్ను టీజర్ రూపంలో అందించింది శ్రీను వైట్ల టీం. విశ్వం టీజర్ను మంగళవారం సాయంత్రం 4:05 గంటలకు లాంచ్ చేస్తున్నట్టు తెలియజేస్తూ స్టైలిష్ లుక్ షేర్ చేశారు. ఇప్పుడీలుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీని చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్పై పాపులర్ డిస్ట్రిబ్యూటర్ కమ్ ఎగ్జిబిటర్ వేణు దోనెపూడి పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి తెరకెక్కిస్తున్నారు. గింజ గింజపై తినేవాడి పేరు రాసి ఉంటుంది. దీనిపై నా పేరు ఉంది.. అంటూ ఫస్ట్ స్ట్రైక్లో గోపీచంద్ చెబుతున్న డైలాగ్స్ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి.
ఈ చిత్రంలో కావ్యథాపర్ హీరోయిన్గా నటిస్తోంది. గోపీమోహన్ స్క్రీన్ ప్లే సమకూరుస్తుండగా.. చేతన్ భరద్వాజ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అంది స్తున్నాడు.




ఈ సారి గోపీచంద్ ఫుల్ లెంగ్త్ యాక్షన్ ప్యాక్డ్ రోల్లో కనిపించబోతున్నట్టు అర్థమ వుతోంది. చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్లో వస్తున్న తొలి సినిమా ఇది. ఇక ఫస్ట్ స్ట్రైక్లో తెగిపడటం.. తెగించగలడం క్రమాన ఫలితం.. విధాత విశ్వం అంటూ సాగే టైటిల్ ట్రాక్ సినిమాపై అంచనాలు పెంచుతోంది.

## పవన్ కళ్యాణ్ చిత్రాలపై అప్డేట్స్ రద్దు




### వర్షబీభత్సంతో నిర్ణయం తీసుకున్న నిర్మాతలు

పవన్కల్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకుని తాజా చిత్రాల అప్డేట్ ఇస్తామని ఆయా చిత్రాల నిర్మాణ సంస్థలు ప్రకటించిన సంగతి తెలిసిందే! తాజాగా వాటిని రద్దు చేస్తున్నట్లు తెలిపాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో వరదలు కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. దీన్ని దృష్టిలో పెట్టుకొని నేడు విడుదల కావాల్సిన అప్డేట్స్ను క్యాన్సిల్ చేస్తున్నట్లు ప్రకటించారు. పవన్ కల్యాణ్ హీరోగా సుజిత్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'ఓజీ' సినిమా నుంచి పవన్ పుట్టినరోజు నాడు అప్డేట్స్ ఇస్తామని ఇటీవల డి.వి.వి ఎంటర్టైన్మెంట్ సంస్థ ప్రకటించింది. తాజాగా దాన్ని వాయిదా వేస్తున్నట్లు తెలిపింది. 'ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఎడతెరిపి లేకుండా కురుస్తోన్న వరాలకు ప్రజలు తీవ్ర ఇబ్బందుకు పడుతున్నారు. వరదల కారణంగా బర్త్డే కంటెంట్ రిలీజ్ను రద్దు చేస్తున్నాం. 'ఓజీ' సినిమా కొన్నేళ్ల పాటు సెలబ్రేట్ చేసుకునేలా ఉంటుంది. మనందరం కలిసి ఈ విపత్కర పరిస్థితులను అధిగమించి.. త్వరలోనే భారీ సెలబ్రేషన్స్ చేసుకుందాం' అని పేర్కొంది. ఈ మేరకు పోస్టర్ కూడా రిలీజ్ చేయడం లేదని తెలిపింది.

## నా సినిమాపై సెన్సార్ బోర్డు ఎమర్జెన్సీ

### అసహనం వ్యక్తంచేసిన కంగనా రనౌత్

కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా 'ఎమర్జెన్సీ'ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన ఈ చిత్రం తాజాగా మరోసారి వారం రోజులు వెనక్కి వెళ్లింది. సెప్టెంబర్ 6న ప్రేక్షకుల ముందుకురావాల్సిన ఈ చిత్రం మరి కొన్ని రోజులు ఆలస్యం కానుంది. ఈ సినిమాపై సెన్సార్ బోర్డు కొన్ని అభ్యంతరాలు చెప్పినట్లు తెలుస్తోంది. తాజాగా దీనిపై కంగనా స్పందించారు. ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ అసహనం వ్యక్తంచేశారు. 'నా సినిమాపై కూడా ఎర్జెన్సీ విధించారు. ఇది చాలా విచారకరమైన పరిస్థితి. నేను నిరాశకు గురయ్యాను' అని ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ఇక సెన్సార్ బోర్డ్ను విమర్శిస్తూ.. ఓటీటీలపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'దేశంలోని చట్టం ఏంటం టే.. ఓటీటీలో అయితే ఎటువంటి సెన్సార్ ఉండదు. అనూహ్యమైన హింసను, అశ్లీల తను ప్రదర్శించవచ్చు. రాజకీ యంగా పలుకుబడి ఉంటే నిజజీ విత సంఘటనలను కూడా వక్రీక రించి సినిమాలు తీయొచ్చు. ఓటీటీల్లో అంత స్వేచ్ఛ ఉంటుంది. కానీ ఆ స్వేచ్ఛలో కొంచెం కూడా మాలాంటి వాళ్లకు ఉండదు. అందుకే భారతదేశ సమగ్రత, ఐక్యత చుట్టూ తిరిగే చిత్రాలను తీయడానికి మాకు అనుమతి ఉండదు. కొన్ని చిత్రాలు తీయడానికి మనలో కొంతమందికి మాత్రమే సెన్సార్షిప్ ఉంది. ఇది అన్యాయం' అని పేర్కొన్నారు. తాను ఆత్మగౌరవంతో ఈ చిత్రాన్ని నిర్మించినట్లు తెలిపారు. సెన్సార్బోర్డ్ సర్టిఫికెట్ ఇవ్వకపోతే తాను కోర్టులో పోరాడటానికైనా సిద్ధమేనన్నారు.




Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741